



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 17 జులై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 228

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, అషాఢమాసం శుద్ధ దశమి సా.5.08, విశాఖ రా.12.04, వర్జ్యం ఉ.5.58 నుంచి 4.17 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.43 వరకు

# ల్యాండ్ టైటిలింగ్ రద్దు

- ఉచిత ఇసుక విధానం
- ధాన్యం కొనుగోలుకు రూ.2000 కోట్ల రుణం
- రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం
- మీడియాకు వివరాలను వెల్లడించిన సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పార్థ సారథి




2 లో

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2022 రద్దును ఆమోదిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం తీర్మానం చేసింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రజలకు ఆందోళన కలిగించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపైనే ఎక్కువగా చర్చ జరిగింది. దీనిపై ప్రజలకు పలు సందేహాలు, అనుమానాలు, భయాలు ఉన్నాయన్న విషయం పలు పత్రికలు, ఇతర మీడియా సంస్థల ద్వారా తేటతెల్లమైందని ల్యాండ్ టైటిలింగ్ అథారిటీ తెలిపింది.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 52 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 26 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 2.70 శాతం పెరిగిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు విలువ

## లైంగిక దాడి చేసి చంపేశారు



- తమ పిల్లలు దొరక్కుండా ఉండేందుకు తల్లిదండ్రుల వ్యూహం
- బాలిక మృతదేహాన్ని బయటకు తీసి, రాళ్లు కట్టి కృష్ణా నదిలో పడేశారు
- ముచ్చుమర్రి ఘటనపై సంచలన విషయాలు చెప్పిన నంద్యాల ఎస్పీ

వివరాలు-2లో



6 లో

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- పాలనలో కలెక్టర్లది కీలక బాధ్యత
- తెలంగాణ సంస్కృతిలో కలెక్టర్లు భాగస్వామ్యం కావాలి
- క్షేత్ర స్థాయిలో కలెక్టర్లు పర్యటించాలి
- పాలనపై ప్రజల్లో విశ్వాసం కలిగించాలి
- పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలి
- ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలి
- రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధనపై సీఎం రేవంత్ క్లారిటీ

## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత



6 లో

- ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలింపు
- కవిత ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు
- కవిత దాదాపుగా 4 నెలలుగా తీహార్ జైలులోనే కవిత

## తెలంగాణ, ఏపీ తాగునీటి కోసం చెరి 9 టీఎంసీలు

- కేటాయించిన కేఆర్ఎంబీ
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నీటి విడుదల ఉత్తర్వులు జారీ
- త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఆదేశాలు



6 లో

తెలుగు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం కేఆర్ఎంబీ నీటివిడుదల ఉత్తర్వులు జారీ చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు నీటి విడుదలకు ఉత్తర్వులు వెలువరించింది. శ్రీశైలం నుంచి పవర్‌హౌసెస్ ద్వారానే నీరు విడుదల చేయాలని కేఆర్ఎంబీ పేర్కొంది. రేపటి నుంచి నీటి విడుదలకు కృాష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతి ఇవ్వనుంది. తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

## ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు

- అమిత్ షాతో భేటీ నేడు కేంద్ర పెద్దలతో ముఖ్యమంత్రి భేటీ
- ఉదయం ప్రధానమంత్రి మోడీ , కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌లని కలవనున్న బాబు
- పలువురు కేంద్ర మంత్రులతో సీఎం అపాయింట్‌మెంట్లు ఖరారు



2 లో

## సోమవారంలోపు కమిషన్‌కు కొత్త చైర్మన్



6 లో

- మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ చైర్మన్ నరసింహారెడ్డిని తప్పపడుతూ సుప్రీంకోర్టుకు
- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ విచారణ
- జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్ మీట్‌పై అభ్యంతరం
- కొత్త చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వానికి సూచన

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 62 శాతం సీట్ల భర్తీ

- సాంకతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య
- ముగిసిన పాలిసెట్ తుదిదశ ప్రవేశాల ప్రక్రియ
- జులై 20లోపు పాలిటెక్నిక్‌లలో విద్యార్థుల రిపోర్టింగ్



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




అమ్మాయి గారు ఏం తింటున్నారో ఏంటో సార్

## విద్యా దీవెన స్థానంలో రీఎంబర్స్ మెంట్ స్కీమ్ అమలు

- విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లింపులపై ఏపీ మంత్రి నారా లోకేష్ సమీక్షించారు
- అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరం
- గత వైసీపీ ప్రభుత్వం విద్యాదీవెనకు 3,480 కోట్లు బకాయిలు
- కళాశాలల్లో డ్రగ్స్‌ను నిరోధించేందుకు పటిష్ఠమైన చర్యలు



2 లో

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంపై ఫోకస్ చేసింది. విద్యార్థులకు ట్యూషన్ ఫీజు అందేలా చేయడంలో భాగంగా ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నతవిద్య శాఖపై అధికారులతో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. విద్యా దీవెన, వసతి దీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది.

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి

- ఇద్దరు శ్రీకాకుళం జవాన్లు మృతి
- వారి కుటుంబ సభ్యులకు తెలియజేసిన ఆర్మీ అధికారులు
- దీంతో ఆ గ్రామాల్లో నెలకొన్న విషాదం
- కేంద్ర మంత్రి రామ్మోహన్, మంత్రి అచ్చెన్నాయుడుల పరామర్శ



2 లో

## ప్రపంచ దేశాలకు ఏపీ ప్రకృతి వ్యవసాయం ఆదర్శం



- అన్ని రాష్ట్రాలకు ఏపీ నుంచి సూచనలు
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

వివరాలు-3లో




## లైంగిక దాడి చేసి చంపేశారు

నంద్యాల: ఏపీ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ముచ్చుమర్రి ఘటనపై(9ఏళ్ల బాలికపై హత్యాచారం) నంద్యాల ఎస్పీ అదిరాజ్ కీలక విషయాలు వెల్లడించారు. ఆడుకోవడానికి వెళ్లిన బాలికను ముగ్గురు మైనర్ బాలురు లైంగిక దాడి చేసి చంపేశారని తెలిపారు. ఆ తర్వాత భయంతో బాలిక గొంతు నులిమి చంపేశారని, మృతదేహాన్ని కేసీ కెనాల్ లో పడేశారని చెప్పారు. అనంతరం ఈ విషయాన్ని బాలురు తమ కుటుంబసభ్యులకు చెప్పారని పేర్కొన్నారు. తమ పిల్లలు దొరక్కుండా ఉండేందుకు, వారిని కాపాడుకునేందుకు మళ్లీ బాలిక మృతదేహాన్ని బయటకు తీసి, రాళ్లు కట్టి కృష్ణా నదిలో పడేశారని ఎస్పీ తెలిపారు. బాలిక మృతదేహం కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని ఎస్పీ చెప్పారు.జూలై 7న బాలిక ఆడుకోవడానికి వెళ్లింది. ముగ్గురు మైనర్ బాలురు బాలికను తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడి చేశారు. ఆ తర్వాత విషయం బయటకు వస్తుందనే భయంతో గొంతు నులిమి బాలికను చంపి కేసీ కెనాల్ ఒడ్డున పడేశారు. ఇంటికి వచ్చి కుటుంబసభ్యులకు చెప్పారు. తమ పిల్లలు దొరికిపోతారనే భయంతో కుటుంబీకులు బాలిక మృతదేహానికి రాళ్లు కట్టి వుట్టిలో తీసుకెళ్లి కృష్ణా నదిలో పడేశారు. దర్యాప్తులో మైనర్ బాలురు నేరాన్ని ఒప్పుకున్నారు. మైనర్లను జువైనల్ కోర్టుకు, మేజర్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిస్తాం.బాలిక మృతదేహం కోసం అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ కేసులో కుటుంబసభ్యుల పాత్ర ఉంది. పిల్లలు ఏం చేస్తున్నారు? ఎవరితో తిరుగుతున్నారు? మొబైల్ లో ఏం చూస్తున్నారు? ఇది చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. పిల్లలు దారి తప్పారంటే వెంటనే వారి తల్లిదండ్రులకు చెప్పాలి. మనకెందుకు అనుకుంటే తప్పు చేసిన వారు అవుతారు అని నంద్యాల ఎస్పీ అన్నారు.కర్నూలు జిల్లా ముచ్చుమర్రిలో 9ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య ఘటన సంచలనంగా మారింది. ఘటన జరిగి రోజులు గడుస్తున్నా ఇంకా బాలిక మృతదేహం లభించలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముచ్చుమర్రి ఎత్తిపోతల అప్రోచ్ కాలువలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ నెల 7న బాలిక కనిపించకుండా పోయింది. బాలికపై అత్యాచారం, హత్య చేసి కాలువలో పడేశామని నిందితులైన ముగ్గురు మైనర్ బాలురు 9వ తేదీన చెప్పారు. అప్పటి నుంచి డెడ్ బాడీ కోసం గాలిస్తూనే ఉన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ రద్దు

**● ఉచిత ఇసుక విధానం ● ధాన్యం కొనుగోలుకు రూ.2000 కోట్ల రుణం ● రాష్ట మంత్రి మండలి ఆమోదం ● మీడియాకు వివరాలను వెల్లడించిన సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పార్ధ సారధి**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ – 2022 రద్దును ఆమోదిస్తూ రాష్ట మంత్రి వర్గం తీర్మానం చేసింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రజలకు ఆందోళన కలిగించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపైనే ఎక్కువగా చర్చ జరిగింది. దీనిపై ప్రజలకు పలు సందేహాలు, అనుమానాలు, భయాలు ఉన్నాయన్న విషయం పలు పత్రికలు, ఇతర మీడియా సంస్థల ద్వారా తేటతెల్లమైందని ల్యాండ్ టైటిలింగ్ అథారిటీ తెలిపింది.




దీంతో ఈ చట్టాన్ని రద్దు పర్చాలని భూయజమానుల నుండి తీవ్రస్థాయిలో ఒత్తిడి మొదలైంది. ఈ చట్టాన్ని రద్దు పరచడానికి ఏపీ టైటిలింగ్ అథారిటీ ప్రస్తావించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని రద్దు చేసినట్టు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పార్ధసారధి తెలిపారు. సమావేశం తరువాత జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నీతి ఆయోగ్ రూపొందించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం టీఆర్ వో గా ప్రభుత్వ అధికారి ఉండాలి. కానీ ఆ స్థానంలో గత ప్రభుత్వం ఎటువంటి అర్హత లేని వ్యక్తులను కూర్చోబెట్టేందుకు అవకాశం కల్పించే విధంగా మార్పులు చేసిందని, దీని ప్రకారం కోర్టుల ప్రమేయం పూర్తిగా తుడిచివేయబడుతుందన్నారు. అందుకే దీనిని రద్దు చేశామని తెలిపారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ పొందిన భూయజమానికి జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తారు. ఒరిజినల్ డాక్యుమెంట్స్ సదరు టీఆర్ వో వద్దే ఉంటాయి. దీని వల్ల ప్రభుత్వం సదరు ఆస్తులను తనఖా పెట్టుకునే అవకాశం ఉందని భూయజమానులు భయాందోళనకు గురయ్యారని చెప్పారు. 2021 ఇసుక విధానాన్లని రద్దు చేస్తూ ఉచిత ఇసుక మెకానిజం -2024 ఏర్పాటు అయ్యేంత వరకు ప్రభుత్వానికి ఆదాయం లేకుండా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించే మధ్యంతర వ్యవస్థ ఏర్పాటు చేసేలా జారీ చేసిన ఉత్తర్వును కేబినెట్ ఆమోదించినట్లు చెప్పారు. ఇప్పటివరకు ఆయా సంస్థలతో ఉన్న ఒప్పందాలను నిలువుదల చేయడం, ఇసుక కు సంబంధించిన స్టాక్ ను సంబంధిత అధికారులకు అప్పగించాలని మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. వినియోగదారులకు సరసమైన ధరలకు ఇసుక లభించేలా చూడటం, శాండ్ ఆపరేషన్ లో పారదర్శకతను పెంపొందించడం, ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టడం, పర్యావరణ హితం కోరుతూ గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యూనల్ (ఎన్ జీటీ) ఇచ్చిన మార్గదర్శకాల మేరకు సమగ్ర ఇసుక విధానం -2024 ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం రూ.2000 కోట్ల రుణాన్ని వాణిజ్య బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల సంస్థ పొందేలా అనుమతిస్తూ కేబినెట్ ఆమోదం. తెలిపింది. గత రబీ సీజన్ లో సేకరించిన వరి ధాన్యానికి 84 రోజులు గడిచినా ఎటువంటి సొమ్ము చెల్లించకుండా తాత్సారం చేశారు. ఈ నేపథ్యంలో మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బకాయి పడ్డ సొమ్ము రూ. 1000 కోట్లు సదరు రైతులకు చెల్లించింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం ఏపీ మార్క్ ఫెడ్ కు ఎన్ సీ డీసీ (నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) నుండి వర్కింగ్ కేపిటల్ అసిస్టెన్స్ రూపేణా రూ.3,200 కోట్ల కొత్తగా రుణాన్ని పొందేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వ హామీని కోరుతూ వ్యవసాయ, సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం..తెలిపినట్లు తెలిపారు. కౌలు రైతులకు సులువుగా రుణాలు అందించే కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై అధ్యయనం చేయాల్సిందిగా కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు.

ఇతర అంశాలు : ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు వచ్చిందని, ఇది వ్యవసాయ రంగంలో నోబెల్ ప్రైజ్ తో సమానమని,ఈ అవార్డు క్రింద 9 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ ప్రకృతి సేద్యాన్ని 2018లో నాటి ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో 5 లక్షల హెక్టార్లతో ప్రారంభమై 10 లక్షల మంది రైతులను భాగస్వామ్యులను చేయడం జరిగింది. ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా చేస్తున్న ప్రకృతి సేద్యం ప్రస్తుతం 4 రెట్లు పెరిగి 2029 నాటికి 20 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రకృతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచి ఆదర్శ ప్రాయం అవుతుందని గౌరవ ముఖ్యమంత్రి కేబినెట్ కి తెలియజేశారు.

# విద్యా దీవెన స్థానంలో రీఎంబర్స్ మెంట్ స్కీమ్ అమలు

**● విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లింపులపై ఏపీ మంత్రి నారా లోకేష్ సమీక్షించారు ● అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరం ● గత వైసీపీ ప్రభుత్వం విద్యాదీవెనకు 3,480 కోట్లు బకాయిలు ● కళాశాలల్లో డ్రగ్స్‌ను నిరోధించేందుకు పటిష్ఠమైన చర్యలు**

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంపై ఫోకస్ చేసింది. విద్యార్థులకు ట్యూషన్ ఫీజు అందేలా చేయడంలో భాగంగా ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నతవిద్య శాఖపై అధికారులతో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. విద్యా దీవెన, వసతి దీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ విధానం అమలు చేసేందుకు విధివిధానాలను రూపొందించాలని ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... వసతి దీవెన, విద్యాదీవెన సంబంధించి వైసీపీ ప్రభుత్వం 3,480 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయా కాలేజీల్లో నిలిచిపోయినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఏపీలో కళాశాలల్లో డ్రగ్స్ ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లు నియామించిన సరేనన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టం, సమస్యలు, కేసులపై విద్యార్థులకు అవేర్ నెస్ తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని మంత్రి లోకేష్ చెప్పారు. లెక్చరర్ పోస్టుల భర్తీపై చర్చ ఏపీలో 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ ఈ సమావేశంలో చర్చించారు. న్యాయపరమైన చిక్కులను తొలగించి సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. పూర్తి పారదర్శకంగా, టాలెంట్ ఆధారంగా లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూలు, క్యాలండర్ తయారుచేయాలని సూచించారు. దాంతో విద్యార్థులకు నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడికి తేలికగా ఉంటుందని, ఈ మేరకు చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రవేశాలు తగ్గిపోవడంపై లోకేష్ ఆందోళనరాష్ట్రంలో గత అయిదేళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గిపోవడంపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులు సీరియస్ గా తీసుకుని, అడ్మిషన్ల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలు డ్యాష్ బోర్డులో పొందుపర్చాలని



అన్నారు.యూనివర్సిటీల ఏర్పాటుపై చర్చఇంజనీరింగ్ కాలేజీలలో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏమేరకు ఉండాలనే అంశాలపై సమావేశంలో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఏపీలోని ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కు కాలేజీల సెలక్షన్, రాష్ట్రంలో శ్రీ పొట్టిశ్రీరాములు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయడం లాంటి అంశాలపై సమీక్షించారు. మంత్రి లోకేష్ నిర్వహించిన ఈ సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్ గౌర్, ఉన్నత విద్యశాఖ ఇన్ ఛార్జి చైర్మన్ రామ్మోహన్ రావు, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ బి.నవ్య తదితరులు పాల్గొన్నారు.



# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి

**● ఇద్దరు శ్రీకాకుళం జవాన్లు మృతి ● వారి కుటుంబ సభ్యులకు తెలియజేసిన ఆర్మీ అధికారులు ● దీంతో ఆ గ్రామాల్లో నెలకొన్న విషాదం ● కేంద్ర మంత్రి రామ్మెహన్, మంత్రి అచ్చెన్నాయుడుల పరామర్శ**

శ్రీకాకుళం.... జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరు ఆర్మీ జవాన్లు అమరులయ్యారు. సోమవారం రాత్రి ఉగ్రవాదులు, ఆర్మీ బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి సహా నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ రాష్ట్రానికి చెందిన పోలీసులు సైతం గాయపడ్డారు. ఈ కాల్పుల్లో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం వల్లభరాయునిపాలెం గ్రామానికి చెందిన జవాన్ జగదీశ్వరరావు అమరుడయ్యారు. అలాగే, సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్రకు చెందిన జవాన్ దొక్కరి రాజేష్ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆయా కుటుంబాలకు ఆర్మీ అధికారులు తెలియజేశారు. దీంతో జవాన్ల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లోనూ తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.కేంద్ర మంత్రి రామ్మోహన్, మంత్రి అచ్చెన్న బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేశం కోసం అమరులైన ఇద్దరు జవాన్లకు దేశ ప్రజలంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. జవాన్ల మృతదేహాలను స్వగ్రా మాలకు తీసుకొస్తున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారు.ఏడాదిన్నరలో పదవీ విరమణనందిగాం మండలానికి చెందిన జవాన్ జగదీశ్వరరావు మరో ఏడాదిన్నరలో పదవీ విరమణ చేయాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. 2002లో ఆర్మీకి ఎంపికైన ఆయన.. ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో హవల్దార్‌గా పని చేస్తున్నారు. జగదీశ్వరరావుకి తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, నారాయణమ్మతో పాటు భార్య సమత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జగదీశ్వరరావు సోదరుడు విఘ్నేశ్వరరావు సైతం ఆర్మీలోనే పని చేస్తున్నారు.కాగా, జమ్మూకాశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు కలవరపెడుతున్నాయి.

దెస్సా ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు భద్రతా బలగాలతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభించాయి. ఉగ్ర కాల్పుల్లో నలుగురు జవాన్లు అమరులైనట్లు అధికారులు వెల్లడించారు.

# ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు

**● అమిత్ షాతో భేటీ నేడు కేంద్ర పెద్దలతో ముఖ్యమంత్రి భేటీ ● ఉదయం ప్రధానమంత్రి మోడీ , కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌లని కలవనున్న బాబు ● పలువురు కేంద్ర మంత్రులతో సీఎం అపాయింట్‌మెంట్లు ఖరారు**

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీకి చేరుకున్నారు. ఈరోజు సాయంత్రం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వచ్చారు. రాత్రికి అక్కడే బసచేయనున్నారు. సీఎంతోపాటు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు , కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు , పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి 50 అశోక్ రోడ్డు నివాసానికి చేరుకున్నారు. ఈరోజు రాత్రి 9.30 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు భేటీ కానున్నారు. బుధవారం పలువురు కేంద్ర పెద్దలతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌లని కలవనున్నారు. ఇంకా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం అపాయింట్మెంట్లు ఖరారయ్యాయి. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక సాయం కోరనున్నట్టుగా జాతీయ మీడియా ప్రచారం చేస్తుంది. బీహార్ , ఏపీకి 23 వ తేదీన నిర్మల ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ప్రత్యేక సాయం ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. విభజన సమస్యల పరిష్కారం, ఇతర రాజకీయ అంశాలపై చర్చించనున్నారు. ఏపీకి ప్రత్యేక సాయంపై మోదీ , అమిత్ షా , నిర్మలతో చంద్రబాబు ప్రస్తావించే అవకాశం ఉందంటూ జాతీయ ఛానళ్ల కథనాలు ప్రసారం చేస్తున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే




రెండోసారి హస్తిన బాట పట్టడంతోచంద్రబాబు పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## ఇసుక సరఫరాలో జోక్యం చేసుకోవద్దు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుధవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ భేటీ సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు శాసన సభ్యులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో రాష్ట్రంలో తాజాగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై కేబినెట్ లో చర్చ జరిగింది. ఉచిత ఇసుక ఎలా సరఫరా అవుతోందన్న దానిపై మంత్రులను ఆరా తీసిన సీఎం చంద్రబాబు.. అనంతరం విమర్శలు రాకుండా చూసుకోవాలని కోరారు. ఇసుక సరఫరాలో జోక్యం చేసుకోవద్దని మంత్రులను చంద్రబాబు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉచిత ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని వారికి సూచించారు. అక్టోబర్ తర్వాత రాష్ట్రంలో ఇసుక క్వారీలు అందుబాటులోకి వస్తాయని మంత్రులకు చంద్రబాబు తెలిపారు. అలాగే బోట్ సొసైటీలకు కూడా అనుమతిస్తామని తెలిపారు. ప్రస్తుతం డంప్ యార్డుల్లో ఉన్న 43 టన్నుల ఇసుకతో పాటు రాష్ట్రంలో వచ్చే మూడు నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. నదుల్లో పూడిక తీత, బోట్ సొసైటీల తవ్వకాల ద్వారా 80 లక్షల టన్నుల ఇసుక సమకూరుతుందన్నారు. మరోవైపు ప్రతీ మంత్రీ తమ శాఖలపై నెలలవారీ సమీక్షలు నిర్వహించడం ద్వారా పట్టు పెంచుకోవాలని మంత్రులకు సీఎం చంద్రబాబు మరోసారి సూచించారు.

## జేసీ దివాకర్ రెడ్డిపై కేసు కొట్టివేత



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జేసీ దివాకర్ రెడ్డి ఊపిరిపీల్చుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నమోదు చేసిన కేసుకు సంబంధించి విచారణ ఎదుర్కొంటున్న అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ఇప్పుడు అదే కేసు నుంచి విముక్తిపొందారు. న్యాయం గెలిచిందని, గత వైసీపీ ప్రభుత్వంలో తమ మీద, తమ అనుచరుల మీద తప్పుడు కేసులు పెట్టి వేధించారని జేసీ దివాకర్ రెడ్డి అనుచరులు అంటున్నారు. 2019లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. 2019 డిసెంబర్ 19వ తేదీన అప్పటి ప్రతిపక్ష నాయకుడు, టీడీపీ చీఫ్ నారా చంద్రబాబు నాయుడు అనంతపురంలో పర్యటించారు. ఆ రోజు అనంతపురం జిల్లా టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు నాయుడుతో పాటు అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మాట్లాడారు. ఆ సందర్భంలో పోలీసుల మీద మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి ఏఎస్ఐ త్రిలోక్ నాథ్ మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మీద పోలీసులకు ఫిర్యాదు చెయ్యడంతో ఆయన మీద అనేక సెక్షన కింద అనంతపురం సిటీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ సందర్భంలో తన మీద అక్రమంగా కేసులు నమోదు చేశారని, జగన్ ఒత్తిడితోనే పోలీసులు కేసు నమోదు చేశారని జేసీ దివాకర్ రెడ్డి ఆరోపించారు. తరువాత కేసు విజయవాడలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంకు బదిలి అయ్యింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జేసీ దివాకర్ రెడ్డి కేసు విచారణ జరిగింది. అయితే జేసీ దివాకర్ రెడ్డి మీద నమోదు అయిన కేసులో ఆయన నేరానికి పాల్పడ్డారని ఎలాంటి సాక్షాలు నిరూపణకాలేదని, ఆయన నిరపధిగా ప్రకటిస్తూ కేసు కొట్టి వేస్తున్నామని సోమవారం విజయవాడలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

## సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ జయలక్ష్మిని కలిసిన రెవిన్యూ సంఘాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా భాద్యతలు నిర వ్యహిస్తూ, చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి.సి.ఎల్. ఎ) గా ఇటీవల నియమితులైన జి. జయలక్ష్మి,ని మంగళవారం న ఏ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఇతర రెవెన్యూ సంఘాలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏ.పి రెవెన్యూ సర్వీసెస్ అససియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏ.పి.జి.ఏ.సి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను మరియు ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చెరవేయడంలో, రెవెన్యూ శాఖకు మంచి పేరు తేవడంలో రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ శ్రమించి పనిచేస్తారని, పరిపాలనలో రెవిన్యూ ఉద్యోగులు, అధికారులు మరియు రెవెన్యూ సంఘాలు అందరం సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి డిప్యూటీ కలెక్టర్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ విశ్వేశ్వర నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ ఏకా మురళీ, కమ్మ శ్రీనివాసరావు లు,ఏ.పి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణుల కొసం పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండనున్న టీడీపీ జాతీయ నేతలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతిధి : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం పార్టీ కేంద్ర కార్యాయలంలో మంత్రులతో పాటు టీడీపీ జాతీయ నాయకులు పార్టీ శ్రేణుల కోసం అందుబాటులో ఉండనున్నారు. కావున కార్యకర్తలు, నాయకులు గమనించగలరు.

కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండనున్న టీడీపీ జాతీయ నాయకులు:

| | |
|---|---|
| 17.07.2024 | బొల్లినేని రామారావు గారు (జాతీయ ఉపాధ్యక్షులు) |
| 18.07.2024 | ప్రభాకర్ చౌరది గారు (జాతీయ ప్రధాన కార్యదర్శి) |
| 22.07.2024 | కావలి ప్రతిభ భారతి గారు (జాతీయ ఉపాధ్యక్షురాలు) |
| 23.07.2024 | కొట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారు (జాతీయ ఉపాధ్యక్షులు) |
| 24.07.2024 | బీద రవిచంద్ర గారు (జాతీయ ప్రధాన కార్యదర్శి) |
| 25.07.2024 | కె.ఎస్ జవహార్ గారు (జాతీయ ప్రధాన కార్యదర్శి) |
| 29.07.2024 | పనబాక లక్ష్మి గారు (జాతీయ ఉపాధ్యక్షురాలు) |
| 30.07.2024 | కంభంపాటి రామ్మోహన్ రావు గారు (జాతీయ ప్రధాన కార్యదర్శి) |
| 31.07.2024 | తోటా సీతారామ లక్ష్మి గారు (పోలిట్) |

## పథకాలపై నివేదికలు ఇవ్వండి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ పురోగతిపై సమీక్ష– కొండపల్లి శ్రీనివాస్, సూక్ష్మ చిన్న మరియు మధ్యతరగతి శాఖ మంత్రి వర్యులు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా సూక్ష్మ చిన్నా మరియు మధ్యతరహా శాఖపై మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు మొదటిసారి ఆంధ్రప్రదేశ్ యం యస్ యం ఈ కార్పొరేషన్ నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిఈఓ శ్రీ ఆదర్శ రాజేంద్రన్ మరియు వివిధ విభాగాల అధిపతులు హాజరయ్యారు. చిన్న పరిశ్రమల శాఖలో అమలవుతున్నటువంటి కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలపై సమీక్ష నిర్వహించి వాటి పురోగతిపై వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు వాటికి సంబంధించి శాఖ పరంగా ప్రభుత్వం దృష్టికి ఏ ఏ అంశాలను నివేదించాలో అధికారులు మంత్రిగారికి వివరించారు ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ప్రోగ్రామ్ ప్రోగ్రాం పిఎంఈజీపి ప్రోగ్రాం , క్రెడిట్ గ్యారెంటీ పథకం, ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్స్, పీఎం విశ్వకర్మ మరియు ఎమ్మెస్ ఎం ఈ పార్కుల పురోగతి పై మంత్రివర్యులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అధికారులకు వివిధ పథకాలపై తగిన సూచనలు అందించారు ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలపై కూడా ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని వాటిపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపిస్తాను. అని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి జి సుదర్శన బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎం శ్రీనివాసులు రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎం శ్రీనివాసరావు జాయింట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



# నెలరోజుల్లో ఆటో నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తాం - ప్రత్తిపాటి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామంలో ఆటోనగర్ ను చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయంలోనే ఇక్కడ ఆటోనగర్ కు శంకుస్థాపన చేసి లబ్దిదారులను కూడా ఎంపిక చేయటం జరిగిందని అన్నారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో దీనిని చేపట్టామని పేర్కొన్నారు. మొత్తం 474లక్షల రూపాయలతో ఆటో నగర్ లో మౌళికసదుపాయాలు ఏర్పాటుచేశామని తెలిపారు. మొత్తం 42 ఎకరాలలో ఈ ఆటో నగర్ నిర్మాణం చేపట్టామని 613మంది లబ్ధిదారులకు పంపిణీ చేయవచ్చని తెలిపారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు దీనిని పట్టిచ్చుకోక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్నారు. గత పాలకులు ఆటో నగర్ వేరేచోట ఏర్పాటుచేస్తామని లబ్ధిదారులకు మాయమాటలు చెప్పి చివరకు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఎవరైనా స్వచ్ఛందంగా పొలాలు ఇస్తే దీనిని ఇంకా అభివృద్ధి చేస్తామని, గత పాలకుల లాగా బలవంతం లేదని అన్నారు. ఒక నెల రోజులలో ఈ ఆటో నగర్ పై కమిటీ ఏర్పట్టేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. లబ్ధిదారులకు ఎక్కువ సబ్సిడీ వచ్చేలా ఏర్పాటు చేస్తేనే ఇది అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అలాగే చిలకలూరిపేట ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. త్రాగునీటి కొరత తీర్చేందుకు ఇరిగేషన్ శాఖామంత్రి, చంద్రబాబు కలిసి రేపటి నుండి నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా చిలకలూరిపేట మంచినీటి చెరువులకు నీరు పెట్టే ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.


# ప్రపంచ దేశాలకు ఏపీ ప్రకృతి వ్యవసాయం ఆదర్శం

● అన్ని రాష్ట్రాలకు ఏపీ నుంచి సూచనలు ● రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విదేశాలకు మన రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న ఇండోనేషియా, శ్రీలంక ,జాంబియా,రువాండ దేశాలకు ఛాంపియన్ రైతులను పంపించి తద్వారా సాంకేతిక మద్దతును సమకూర్చేందుకు సంసిద్ధం అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 45 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణం అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నిగూఢమై ఉన్న సైన్స్ ను అర్థం చేసుకొనేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా కార్యక్రమానికి వచ్చిన ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటి అవార్డు అందుకొని పోర్చుగల్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ప్రభుత్వ సలహాదారులు శ . విజయ్ కుమార్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మంత్రి అచ్చెన్నాయుడుని మంగళవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. 15 రాష్ట్రాలకు ఛాంపియన్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లను పంపించి అక్కడ ప్రకృతి వ్యవసాయానికి నాంది పలికిన ఏపీ రైతు సాధికార సంస్థ జాతీయ వనరుల సంస్థగా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో మంత్రి గారు రైతు సాధికార సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.



## మరోసారి హస్తినకు సీఎం చంద్రబాబు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీలో పర్యటనకి వెళ్లారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లాకె. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులను మరోసారి కలవనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రెండవసారి ఢిల్లీ పర్యటన కావటం విశేషం. రాష్ట్రానికి రావల్సిన నిధుల విషయంలో ఢిల్లీ పెద్దలతో మరోసారి చర్చించనున్నారు. జూలై 3న ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు దాదావు మూడు రోజుల పాటూ అక్కడే ఉన్నారు. వివిధ శాఖల కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. ఇదాలా ఉంటే గతంలో అనేక అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు దీనిపై ఒక నివేదికను కూడా కేంద్రం పెద్దలకు సమర్పించినట్లు సమాచారం. తాజాగా కేబినెట్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఉచిత ఇసుక పాలసీతోపాటూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా దృఎష్టి సారించినట్లు తెలుస్తోంది. దీంతో పాటూ ఆగస్ట్ 15 నుంచి 180కి పైగా అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చి పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో పాటూ మరీ ముఖ్యంగా జూలై 23 నుంచి మూడు రోజులపాటూ అసెంబ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక నిర్ణయం వెలువడనప్పటికీ పరిస్థితులు అన్నీ చక్కబెట్టుకునేందుకు కేంద్రం నుంచి తగిన సాయం పొందేందుకు ప్రణాళికల్లో భాగంగా ఈ ఢిల్లీ పర్యటన ఉండనున్నట్లు సమాచారం.

# సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి


## మంత్రికి వినతిపత్రం అందచేసిన ఉద్యోగ సంఘాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార శాఖా మంత్రి శ్రీ కింజరవు అచ్చెన్నాయుడు గారిని వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్ గారు వివిధ జిల్లాలలో నాయకులు ఎస్. కొండల శర్మ, మొవ్వ వెంకటేశ్వరావు, నారాయణ, . శ్రీనివాసరావు, రెడ్డి బాబు, .రామాంజనేయులు, మోహనరావు, కృఎష్ణారావు, . నరసింహారావు, వి. రాజేశ్వరరావు ల తో కలిసి మంత్రి గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2051 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 7,000 లకు పైగా ఉద్యోగులు వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్నానీ,సహకార సంఘాల ద్వారా గ్రామీణ రైతాంగానికి ప్రభుత్వం అందించే అనేక ఋణ సదుపాయాలను త్వరితగతిన వారికి అందిస్తూ గ్రామీణ రైతాంగానికి సేవను అందించడం జరుగుతుంది. కానీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రతనిస్తూ దేశంలోనే మొట్టమొదటిసారిగా గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 28.01.2016 న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మానవ వనరుల విధానం అమలుపై ఒక కమిటీని నియమించి 04.02.2019 న జీవో నెంబర్ 36 రూపంలో పూర్తిస్థాయిలో మానవ వనరుల విధానం ను విడుదల చేస్తూ దానిలో జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, కారుణ్య నియామకాలు పదవి విరమణ ప్రయోజనాలు చెల్లింపు తదితర అంశాలను తెలియజేయడం జరిగిందని. కానీ దురదృఎష్టవశాత్తు 2019లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం విడుదల చేసిన . నెం.36 ని సవరణ చేస్తూ దానిలోని కొన్ని అంశాలను రద్దు చేస్తూ జీవో నెం. 90 రూపంలో 2020 సంవత్సరంలో కొత్త జీవో విడుదల చేయడం జరిగింది. జీవో విడుదలై 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు జీ.వోలోని అనేక అంశాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదనీ. 2014 నుంచి జరగాల్సిన వేతన సవరణ 2024 కూడా అమలకు నోచుకోకపోవడం, 2019 నుండి అమలులోకి రావలసిన కొత్త హెచ్.ఆర్ పాలసీ పై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం జరిగిందనీ , తెలియజేస్తూ.. దయవుంచి గ్రామీణ రైతాంగానికి సేవలు అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది జీతభత్యాలపై విడుదల చేసిన జి.ఓ నె.36 పూర్తిస్థాయిలో అమలయ్యేలా మరియు నూతన హెచ్.ఆర్ పాలసీ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగులకు అమలు చేస్తున్న వలె స్వతంత్ర ప్రతిపత్తి సంస్థతో మానవ వనరుల విధానాన్ని అమలు చేయించవలసినదిగా, 2019లో గత ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు సహకార సంఘాల్లో నియామకాల ప్రక్రియను రద్దు చేయడం జరిగింది. చాలామంది ఉద్యోగులు పదవి విరమణ కారణంగా సహకార సంఘాల లో ఉద్యోగుల కొరత కారణంగా అనేకమంది ఉద్యోగులను నియమించుకొని రోజువారి వేతనాలపై మాత్రమే వారికి జీతభత్యాలు చెల్లించడం జరుగుతుంది. 2019 తర్వాత నియామకాలపై పెట్టిన ఆంక్షలు రద్దు చేస్తూ 2019 తర్వాత నియామకం పొందిన ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయవలసినదిగా, గత ప్రభుత్వం 01.01.2022 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంపుదల చేయడం జరిగింది. 2 సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు 62 సంవత్సరాల పదవి విరమణ వయసు పెంవుదలను సహకార సంఘాల ఉద్యోగులకు వర్తింప చేయలేదనీ చట్టంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు కు లోబడి సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పదవీ విరమణ వయసు ఉండాలనే నిబంధన ఆధారంగా మాకు కూడా 62 సంవత్సరాలు వరకు పదవి విరమణ వయసు వర్తించేలా తగు నిర్ణయం తీసుకోవాల్సినదిగా కోరినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి అచ్చె నాయుడు గారు స్పందిస్తూ కచ్చితంగా 36 జీవో అమల చర్యలు చూస్తామని తెలియజేసిన అంశాల సానుకూల నిర్ణయం వచ్చేలా ప్రయత్నం చేస్తానని ఆ ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది.

# టార్గెట్ పెద్దిరెడ్డి

● పుంగనూరు మండలంలో 982 ఎకరాలపై ఆరా
● ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సీఎం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారని తెలిసింది. అమరావతిలోని సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో ఆయన పరోక్షంగా మాజీ మంత్రి, వుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చెయ్యడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. వుంగనూరు మండలంలోనే ఏకంగా 982 ఎకరాల అనాధీనం భూమిని రాచమార్గంలో వైసీపీ నాయకులకు రాసిచ్చేశారని, ఆ విషయంలో పూర్తి సమాచారం సేకరిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం కలకలం రేవుతోంది. వుంగనూరు మండలంలోని రాగానిపల్లెలోనే ఈ మొత్తం ఈ 982 ఎకరాల ఆక్రమణ తతంగం జరిగిందని వెలుగు చూసింది, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ పెద్దాయన ఈ తతంగం నడిపించారని చంద్రబాబు నాయుడు పరోక్షంగా పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మీద విరుచుకుపడ్డారు

మ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమ మైనింగ్ పై విచారణ జరుగుతున్న సమయంలోనే సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రధాన్యత సంచరించుకుంది. వుంగనూరు మండలంలో స్వాహ చేసిన భూముల విలువ సుమారు రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇదే సమయంలో అక్రమ మైనింగ్ కు సంబంధించి పూర్తి సమాచారం బయటకు లాగుగుతున్నారని వెలుగు చూసింది. వుంగనూరు నియోజక వర్గంలో ప్రభుత్వం, ప్రైవేటు భూముల ఆక్రమణలపై విచారణ జరిపించాలని ప్రజలు మనవి చేస్తున్నారని, ఆ దిశగా అధికారులు సమాచారం సేకరించి పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారని సీఎం చంద్రబాబు పరోక్షంగా చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నాయకులు చెప్పినట్టు విననని మైనింగ్ యజమానులను బెదిరించారని, అప్పటికీ వాళ్లు లొంగకపోవడంతో సుమారు రూ. 250 కోట్లు జరిమానా విధించారని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం జరిమానా విధించిన వారిలో ఒక్కరైనా వైసీపీ నాయకుడు ఉన్నారా అని చెప్పాని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మదనపల్లె నియోజక వర్గంతో పాటు తన సొంత నియోజక వర్గంలోని శాంతివురం మండలంలోని అక్రమ క్వారీలను పరిశీలించడానికి తనకు కూడా అప్పట్లో అవకాశం ఇవ్వలేదని, గత వైసీపీ పాలన మొత్తం అవినీతి మయం అయ్యిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి అడ్డా అయిన సోమల మండలంలో సుమారు 70 ఎకరాల అటవి భూములను వైసీపీ నాయకులు అక్రమించుకున్నారని, అందులోని కొన్ని ఎకరాల్లో మామిడి చెట్లు నాటుకున్నారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. మేము నీతికి, నిజాయితీకి మారు పేరు అని చెప్పుకునే జగన్ కాని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి ఈ విషయాలు తెలీవా అని చంద్రబాబు ప్రశ్నించారు. వుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గంలో గత ఐదు సంవత్సరాల్లో జరిగిన అక్రమ మైనింగ్, ఇసుక దందా, భూ ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని, పూర్తి సమాచారం చేతికి వచ్చే వరకు సైలెంట్ టా ఉండాలని సీఎం బావించారని తెలిసింది.

## రాజంపేటలో నిమ్మచెట్ల నరికివేతను ఖండించిన సీఎం చంద్రబాబు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, పోలిగ్రామంలో నిమ్మచెట్ల నరికివేత ఘనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి విష సంస్కృఎతిని సహించేది లేదని హెచ్చరించారు. పంట పొలాలు ధ్వంసం చేయడం, తోటలను నరికివేయడం లాంటి చర్యలను ఉపేక్షించేది లేదని అన్నారు. మంజుల అనే మహిళా రైతుకు చెందిన నిమ్మచెట్ల నరికివేతపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
హైదరాబాద్ బ్రాంచ్ : 102, యంహెచ్ఆర్ హౌస్, నెం. 7-1-621/274, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500 038

**డిమాండ్ నోటీస్**

**ఋణగ్రహీత:** శ్రీ పూజారి శ్రీనివాస్, S/o.శ్రీ నరసింహారావు పూజారి, ఇం.నం.12-26/A, కోదండరామ్ నగర్, సరూర్ నగర్, LB నగర్, రంగ రెడ్డి జిల్లా, పిన్‌కోడ్ - 500079. (శారద థియేటర్ దగ్గర), **అలాగే ఇక్కడ:** ఫ్లాట్ నం.301, మూడవ అంతస్తు, S. No.134/B, బ్లాక్ నెం.9, శ్రీ సత్య సాయి నగర్‌కి ఆనుకొని, జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్, (సిండికేట్ బ్యాంక్ దగ్గర), **సహ-ఋణగ్రహీత: శ్రీమతి బుడగం స్వాతి,** W/o. శ్రీ పూజారి శ్రీనివాస్, H.No.12-26/A, కోదండరామ్ నగర్, సరూర్ నగర్, LB నగర్, రంగ రెడ్డి జిల్లా, పిన్‌కోడ్ - 500079. (శారద థియేటర్ దగ్గర), **అలాగే ఇక్కడ:** ఫ్లాట్ నం.301, మూడవ అంతస్తు, S.నెం.134/B, బ్లాక్ నెం.9, శ్రీ సత్య సాయి నగర్ ప్రక్కనే, జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్, (సిండికేట్ బ్యాంక్ దగ్గర), **హామీదారు: శ్రీ స్వర్ణం రాజ్‌కుమార్,** 3-347/A-1, పాత బాలాజీ నగర్, బాలాపూర్ రోడ్, సరూర్ నగర్, హైదరాబాద్ - 500097. **ఇంకా ఇక్కడ:** TVS క్రెడిట్ సర్వీస్ లిమిటెడ్, షాప్ నెం.29, జయలక్ష్మి ఎస్టేట్స్, చెన్నై - 600006.

**డిమాండ్ నోటీసు తేదీ: 14-05-2024, లోన్ A/C నం.1381871002808, మంజూరు తేదీ: 11-01-2018, లోన్ రకం: ఇల్లు/ఫ్లాట్ కొనుగోలు, మొత్తం: రూ.30,00,000/- NPA తేదీ: 30-04-2024, లోన్ బకాయి మొత్తం రూ. 34,69,732/- 14-05-2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో. ఉత్తరం: ప్లాట్ నెం.53 భాగం, దక్షిణం: సర్వే నెం.414 భాగం, తూర్పు: ప్లాట్ నెం.41 మరియు 42, పశ్చిమం: 30 వెడల్పు రోడ్డు.

**ఆస్తి వివరణ** : 1305 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా)తో పాటుగా 31 చ.గజాలు లేదా 25 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నెం. 301తో కూడిన అవరణ మొత్తం 913 చదరపు గజాల రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మీటర్లు సత్య ఎత్తులుగా పేరు పెట్టారు. ప్లాట్ నెం.1 (భాగం)లో సర్వే నెం.112, 113, 130 మరియు 133 (366 చ.గజాలు) మరియు ప్లాట్ నెం.134/B (547 చ.గజాలు)లోని ప్లాట్ నెం.1 మరియు 2 బ్లాక్ నెం. 9, శ్రీ సత్య సాయి నగర్ ప్రక్కనే, జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు సరిహద్దులు: ఫ్లాట్ నం.301 కోసం సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియుఓపెన్ టు స్కై, పశ్చిమం : ఓపెన్ టు స్కై, మొత్తం భూమికి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పాటి రోడ్డు, దక్షిణం: సర్వే నెం.112, 113, 130, 133లో ప్లాట్ నెం.1లో భాగం మరియు సర్వే నెం.134/Bలోని ప్లాట్ నెం.3 మరియు 4 , తూర్పు :25' వెడల్పాటి రోడ్డు, పడమర :30' వెడల్పు రోడ్డు.

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పబడిన ఋణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు లోన్ అగ్రిమెంట్‌ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు ఋణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. **పైన పేర్కొన్న ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని** కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. **రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అక్నాలెడ్జ్ డ్యూతో మీ అందరికీ నోటీసు పంపబడింది.** ఈ నోటీసు **తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు** బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్,** సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన ఋణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13 (8) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు, సెక్యూర్డ్ క్రెడిటర్ చేసే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు టెండర్ చేసినట్లయితే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి

**తేది: 14-05-2024** అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 62 శాతం సీట్ల భర్తీ

● సాంకతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య
● ముగిసిన పాలిసెట్ తుదిదశ ప్రవేశాల ప్రక్రియ ● జులై 20లోపు పాలిటెక్నిక్‌లలో విద్యార్థుల రిపోర్టింగ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన తరువాత రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు కళాశాలల్లో 46 శాతం కన్వీనర్ కోటా సీట్లు భర్తీ అయ్యాయని సాంకతిక విద్యా శాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. మొత్తం 262 విద్యా సంస్థలలో 81,420 సీట్లు ఉండగా, 37,036 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో 17,943 సీట్లు ఉండగా, 62 శాతం మేర 11,042 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. ప్రవేటు సంస్థల పరంగా 174 పాలిటెక్నిక్ లలో 63,477 సీట్లు ఉండగా, 41 శాతం మేర 37,483 సీట్లు భర్తీ చేసామని కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ 2024లో అర్హత పొందిన అభ్యర్థుల సంఖ్య 1,24,430 కాగా, చివరి దశలో 2,307 మంది అభ్యర్థుల నమోదు చేసుకున్నారు. చివరి దశ వరకు నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థులు 43,618 మంది కాగా, వారిలో 41,390 అభ్యర్థులు అర్హత సాధించారు. చివరి దశలో ఎంపికలను 13,080 అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు. తుదిదశలో తాజా అడ్మిషన్ల సంఖ్య 6,780గా నమోదైందన్నారు. ఇప్పటికే తరగతులు ప్రారంభం అయినందున చివరి దశలో సీట్లు పొందిన విద్యార్థులు గురువారం నుండి జులై 20వ తేదీ లోపు అయా కళాశాలల్లో ఆన్ లైన్ లో వ్యక్తిగత రిపోర్టింగ్, కళాశాలలో రిపోర్టింగ్ రెండింటినీ పూర్తి చేయవలసి ఉందని డాక్టర్ బి నవ్య వివరించారు.

# గల్ఫ్ వర్కర్స్ సంరక్షణపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

● రిజిస్టర్ ఏజెన్సీల ద్వారా మాత్రమే గల్ఫ్‌కి వెళ్ళేలా చర్యలు ● ఉపాధి పొందేందుకు వెళ్లే మహిళలకు ప్రత్యేక శిక్షణకు కార్యాచరణ ● మహిళలు మోసపోకూడదన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ముందడుగు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : గల్ఫ్ వలస కారణంగా ఏ మహిళ మోసపోకూడదనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక కార్యచరణతో రంగంలోకి దిగారు. గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్లి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా వర్కర్ల ఆవేదనను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా తెలుసుకున్న కలెక్టర్ నివారణ చర్యలపై దృఎష్టి సారించారు. ఆక్రమంలో మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ చాంబర్లో ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో గల్ఫ్ సురక్షిత వలసలపై సమీక్షించారు. మహిళలు ఏజెన్సీల ద్వారా మోసపోకుండా, నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణతో పాటు సురక్షితమైన మార్గం ద్వారా గల్ఫ్ కు పంపేందుకు తగిన కార్యాచరణ అమలకు చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా నాగరాణి వివరించారు. ఉపాధి కోసం విదేశాలకు ఎలా వెళ్లాలి, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు ఏం కావాలి, ఏజెన్సీ సురక్షితమైనదా కాదా, తొలుత ఎవరిని సంప్రదించాలి, శిక్షణ ఎలా పొందాలి తదితర విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా స్థాయిలో తొలుత గల్ఫ్ వర్కర్స్ సహాయ కేంద్రం ప్రారంభించనున్నట్లు వివరించారు. కేంద్ర నిర్వహణ విధి విధానాలపై డి ఆర్ డి ఏ, పోలీస్, ఐ సి డి ఎస్, కార్మిక శాఖల సిబ్బందితో టీమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆరవ తేదీన గుర్తింపు పొందిన, పొందని ఏజెన్సీలతో వర్క్ షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తొలుత గల్ఫ్ కు వెళ్లే మహిళలను గుర్తించి, వర్క్ షాప్ నందు వారికి పూర్తి అవగాహన కలిగిస్తామన్నారు. అనంతరం వారికి వంటలో నిపుణత, భాష, బేబీ కేరింగ్, హౌస్ కీపింగ్ తదితర అంశాలపై పూర్తి శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అయితే జిల్లాలో ఉపాధి మార్గాలు మెండుగా ఉన్నాయని మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని నాగరాణి కోరారు. కుటుంబ సభ్యులకు దూరమై సుధూర ప్రాంతాలకు వెళ్లేవారు జిల్లాలో ఉపాధి మార్గాలను తెలుసుకోవాలన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్, కూకట్‌పల్లి జోన్,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.02/GHMC/KPZ/CTO/2024-25, తేదీ: 16-07-2024
**పని పేరు:** జీహెచ్‌ఎంసీలోని కూకట్‌పల్లి మండలంలో అనధికారిక నిర్మాణాల కూల్చివేత కోసం STF బృందానికి మెన్ మరియు మెషినరీ అందించడం. **అంచనా వ్యయం : రూ. 50,00,000-00.** తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, కూకట్‌పల్లి జోన్, GHMC
DIPR.RO.No.1847-PP/CL/Advt/1/2024-25 , Dt: 16-07-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
మల్కాజిగిరి సర్కిల్-28,
కొటేషను నోటీస్
నిట్ నెం3/EE-28/SBZ/GHMC/2024-25, తేదీ: 12-07-2024
**పని పేరు:** మల్కాజిగిరి సర్కిల్‌లోని వివిధ సెక్షన్లలో 20 లీటర్ల పోర్టబుల్ తాగునీటి క్యాన్ల సరఫరా. **క్వాంటిటీ: ఈచ్. సమర్పించుటకు ప్రారంభ/ముగింపు తేది మరియు సమయం :** 12-07-2024 మ॥ 12.30 గం॥ల నుండి 16-07-2024 మ॥ 12.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
DIPR.RO.No.1852-PP/CL/Advt/1/2024-25 , Dt: 16-07-2024

KFINTECH
EXPERIENCE TRANSFORMATION
**కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్**
CIN: L72400TG2017PLC117649
రిజిస్టర్డ్ కార్యాలయం: సెలీనియం, టవర్ బీ, ప్లాట్ నంబర్-31 ౹ 32, ఫైనాన్షియల్ జిల్లా, నానక్‌రామ్‌గూడ, సెరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణా - 500032, టెలి. నంబర్ : + 91 40 7961 5565, వెబ్‌సైట్ : www.kfintech.com, ఈమెయిల్ : investorrelations@kfintech.com

**వీడియో సమావేశం/ఇతర ఆడియో-వీడియో మార్గాలు ద్వారా జరగబోయే 7వ వార్షిక జనరల్ మీటింగ్‌కు సంబంధించిన సమాచారం**

ఏజీఎం సమావేశపరచడానికి పంపిణీ చేయబోయే ఏజీఎం నోటీసులో ఏర్పాటు చేయబడిన విధంగా వ్యాపారం నిర్వహించడానికి కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("ద కంపెనీ") సభ్యులు యొక్క 7వ వార్షిక జనరల్ మీటింగ్ ("ఏజీఎం") గురువారం, ఆగస్ట్ 29, 2024 సాయంత్రం 04:00 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీడియో కాన్ఫరెన్సింగ్("వీసీ")/అదర్‌ఆడియో-విజువల్ మీన్స్ ("ఓఏవీఎం") ద్వారా జరగనుందని సభ్యులు దయచేసి గమనించగలరు.

కార్పొరేట్ వ్యవహారాల శాఖ ("ఎంసీఏ") తమ సాధారణ సర్క్యులర్ నంబర్స్ 14/2020 తేదీ ఏప్రిల్ 8, 2020కి మరియు 17/2020 తేదీ ఏప్రిల్ 13,2020వ తేదీల ప్రకారం కంపెనీస్ చట్టం, 2013 క్రింద కంపెనీలు ద్వారా సాధారణ మరియు ప్రత్యేక తీర్మానాలు జారీ చేయడం పై వివరణకు సంబంధించి మరియు కోవిడ్-19 వలన కలిగే ప్రమాదం కారణంగా రూపొందించిన నియమాలు మరియు తత్సంబంధంలో జారీ చేసిన జనరల్ సర్క్యులర్ నంబర్ 20/2020 మే 5, 2020, మరియు తదుపరి సర్క్యులర్స్ 25 సెప్టెంబర్, 2023నాటి సాధారణ సర్క్యులర్‌నంబర్ 09/2023కి సంబంధించి "వీడియో కాన్ఫరెన్స్ (వీసీ)లేదా అదర్ ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవీఎం)" (ఉమ్మడిగా "ఎంసీఏ సర్క్యులర్స్" గా సూచించబడిన)ద్వారా ఏజీఎం మరియు ఏజీఎం నిర్వహించడం వలన ఒక వేదిక వద్ద సభ్యులు భౌతికంగా హాజరవకుండా వీసీ/ఓఏవీఎం ద్వారా ఏజీఎంని నిర్వహించడానికి అనుమతించారు. ఈ ఎంసీఏ సర్క్యులర్స్ మరియు కంపెనీస్ చట్టం, 2013 ("చట్టం") యొక్క సంబంధిత ఏర్పాట్లకు అనుగుణంగా, వీసీ/ఓఏవీఎం ద్వారా కంపెనీ యొక్క ఏజీఎం నిర్వహించబడుతుంది.

రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("ఆర్ టీఏ")/డిపాజిటరి పార్టిసిపెంట్స్ ("డీపీలు")తో ఈమెయిల్ ఐడీలు నమోదు చేయబడిన సభ్యులు అందరికీ ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం 7వ ఏజీఎం మరియు వార్షిక నివేదిక యొక్క నోటీసు ఎలక్ట్రానిక్ కాపీలు పంపించబడతాయి. ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం ఈ నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వారి వెబ్‌సైట్ www.kfintech.com పై, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ www.evoting.nsdl.com పై మరియు కంపెనీ లేదా ఈక్విటీ షేర్స్ జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజెస్ వెబ్ సైట్ అనగా బీఎస్ఈ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ www.nseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది. .

సభ్యులు వీసీ/ఓఏవీఎం సదుపాయం ద్వారా మాత్రమే ఏజీఎంలో హాజరై, పాల్గొనవచ్చు మరియు వారి హాజరు చట్టంలోని సెక్షన్ 103 క్రింద కోరంను నిర్ణయించే లక్ష్యానికి గాను లెక్కించబడుతుంది. ఏజీఎంలో చేరడానికి ఏజీఎం నోటీసులో సూచనలు కేటాయించబడతాయి. ఏజీఎంలో చేరడానికి ఆదేశాలు ఏజీఎం యొక్క నోటీసులో కేటాయించబడతాయి.

**ఈ-వోటింగ్ ద్వారా వోటు వేసే విధానం**

ఈ-వోటింగ్ వ్యవస్థ ద్వారా ఏజీఎం యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన వ్యాపారం పై సభ్యులు వోటు వేసే అవకాశం కలిగి ఉంటారు.

డీమెటీరియలైజ్డ్ (డీమ్యాట్) విధానంలో షేర్స్‌ను కలిగిన సభ్యులు భౌతిక విధానంలో ఈ-వోటింగ్ చెయవచ్చు మరియు తమ ఈమెయిల్ రిజిస్టర్ చేయని సభ్యులు కోసం, ఏజీఎం యొక్క నోటీసులో వివరంగా కేటాయించబడుతుంది. కంపెనీ వారి వెబ్‌సైట్ www.kfintech.com పై కూడా వివరాలు అందుబాటులో ఉంటాయి.

**ఈ-మెయిల్ ఐడీలు మరియు / లేదా ఇతర కేవైసీ వివరాలు నమోదు చేయడం/నవీకరించడం**

భౌతిక రూపంలో షేర్స్ కలిగి ఉన్న సభ్యులు మరియు తమ ఈమెయిల్ ఐడీలను మరియు/లేదా ఇతర కేవైసీ అప్ డేషన్ అపరిష్కృతంగా ఉన్న వారు నమోదు చేయని వారు ఫారం ఐఎస్ఆర్-1లో తగిన విధంగా భర్తీ చేసి సంతకం చేసిన భౌతిక కాపీని ఆర్ టీఏ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నంబర్ ఎస్ 6-2, 6వ అంతస్తు, పిన్నకల్ బిజినెస్ పార్క్, అచూరా సెంటర్‌ప్రక్కన, మహాకాళి కేవ్స్ రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి 400093కి లేదా investor@bigshareonline.com ఈమెయిల్‌కి పంపించడం ద్వారా తమ ఈమెయిల్ ఐడీలను మరియు / లేదా ఇతర కేవైసీ వివరాలు సమర్పించడం ద్వారా నవీకరించవచ్చు/రిజిస్టర్‌చేయవచ్చని అభ్యర్థిస్తున్నాము. ఈ పేర్కొనబడిన ఫారం కంపెనీ వారి వెబ్‌సైట్ https://investor.kfintech.com/investor-information-resources/ పై లభిస్తుంది.

డీమెటీరియలైజ్డ్ (డిమ్యాట్) విధానంలో షేర్స్ కలిగి ఉన్న సభ్యులను సంబంధిత డీపీలతో ఏవైనా ఇతర అపరిష్కృత కేవైసీ అప్‌డేషన్‌తో పాటు తమ ఈ-మెయిల్ ఐడీలు రిజిస్టర్ చేయవలసిందిగా/నవీకరించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. కంపెనీ జారీ చేసిన షేర్‌హోల్డర్-సంబంధిత సమాచారాలను వెంటనే స్వీకరించడానికి సభ్యులు ఈ-మెయిల్ ఐడీలను రిజిస్టర్/అప్‌డేట్ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాం.

ఈమెయిల్ ఐడీలను విజయవంతంగా నమోదు చేసిన తరువాత, సభ్యులు తమ రిజిస్టర్డ్ ఈమెయిల్ ఐడీ పై ఏజీఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం వార్షిక నివేదికను అందుకుంటారు మరియు ఈ-వోటింగ్ వ్యవస్థ ద్వారా తమ వోటు వేస్తారు.

**డివిడెండ్**

మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరం కోసం ప్రతి ఈక్విటీ షేర్ ముఖ విలువల 10/-కి రూ.5.75 అంతిమ డివిడెండ్ రూ.5.75ను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సిఫారసు చేసారు. ఏజీఎం తేదీ తరువాత 30 రోజుల లోగా సాధ్యమైనంత త్వరగా సభ్యులు ఆమోదించితే, డివిడెండ్‌ను చెల్లించడానికి కంపెనీ ప్రయత్నిస్తుంది. ఇది వర్తించే విధంగా మూలాధారం వద్ద పన్ను మినహాయింపుకు లోబడి ఉంది.

**డివిడెండ్ పై మూలాధారం వద్ద పన్ను మినహాయింపు గురించి ముఖ్యమైన సమాచారం**

ఏప్రిల్ 01, 2020 తరువాత కంపెనీ ద్వారా చెల్లించబడిన లేదా పంపిణీ చేయబడిన డివిడెండ్స్ సభ్యుల చేతుల్లో పన్ను చెల్లించదగినవి అని ఆదాయం పన్ను చట్టం, 1961, ("ఐటీ చట్టం") ఆదేశిస్తోందని సభ్యులు గమనించవచ్చు. కాబట్టి కంపెనీ ఐటీ చట్టంలో సూచించిన రేట్లకు డివిడెండ్ చెల్లించే సమయంలో టాక్స్ అట్ సోర్స్ ("టీడీఎస్") లో, ఐటీ చట్టం సూచించిన రేట్లకు మినహాయించవలసి ఉంది.

మినహాయించవలసిన పన్ను రేటు యొక్క వివరాలు, సమర్పించవలసిన డాక్యుమెంట్స్ మరియు వివిధ తరగతులకు చెందిన షేర్‌హోల్డర్స్ ద్వారా అనుసరించవలసిన ప్రక్రియ ఏజీఎం నోటీసులో కేటాయించబడుతుంది.

పైన చెప్పిన సమాచారం కంపెనీ సభ్యుల యొక్క ప్రయోజనం మరియు సమాచారం కోసం జారీ చేయబడింది మరియు చట్టం మరియు ఎంసీఏ సర్క్యులర్స్‌కు అనుగుణంగా ఉంది.

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ కోసం
సంతకం/-
అల్పన కుందు
కంపెనీ కార్యదర్శి మరియు కాంప్లియెన్స్ అధికారి
తేదీ: జూలై 16, 2024
ప్రదేశం: ముంబయి

సూర్య
హైదరాబాద్
బుధవారం
17 జూలై 2024

సంపాదకీయం
editpage@suryaa.com

స్థానిక కాలమానం ప్రకారం అమెరికాలోని షికాగో - వాషింగ్టన్ ప్రాంత పరిధి లోని పెన్సిల్వేనియా లోని బట్లర్ టౌన్ లో ఔట్ డోర్ ఎన్నికల ర్యాలీలో ఉండగా ఆ దేశ మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పై అక్కడి సమీప గోడౌన్ పై నక్కిన ఓ దుండగుడు ఏఆర్ శ్రేణి ఆటోమేటిక్ ఆసాల్ట్ రైఫిల్ తో కనీసం ఐదు రౌండ్లకు పైగా కాల్పులు జరుపడం అనేది నిజంగా అత్యంత దిగ్భ్రాంతికరం,తీవ్ర శోచనీయమైన విషయం కూడా. అయితే అదృష్టవశాత్తు ఆ దేవ దేవుని అనంత చల్లని కరుణ, కృప,కటాక్షలతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ట్రంప్ ను ఒక తూటా మాత్రం కుడి చెవి పై భాగాన్ని గాయపరచడం కాస్తంతా బాధాకరమైన విషయమే. అయితే ట్రంప్ అత్యంత ధైర్య

## అమెరికా రాజకీయ చరిత్రపై మరో రక్తపు మరక

సాహసాలతో,చాకచక్యం తో వనకక, బెనకక ఆ గాయపడిన చెవిని చేత్తో పట్టుకుంటూనే తూటాల నుంచి తప్పించుకునేందుకు వెంటనే అగ,మేఘాల మధ్య డయాస్ క్రిందకు వంగి మరీ తన విలువైన ప్రాణాలను రక్షించుకున్న వైనం ఎంతైనా ఓ వీరోచితం,అత్యంత సాహసోపేతం. అయితే తక్షణమే అప్రమత్తమైన ఆయన సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ట్రంప్ ను చుట్టుముట్టి ఓ రక్షణ కవచంలా నిలిచారు. ఇక ఆ తర్వాత చెవి నుంచి కుడి చెంప మీదుగా రక్తమోరుతున్న ట్రంప్ ను హుటాహుటిన వేదిక నుంచి తీసుకెళ్లి కార్లో కూర్చోబెట్టి మరీ అక్కడి నుంచి పిట్స్ బర్గ్ ఏరియా ఆసుపత్రికి సురక్షితంగా తరలించడంతో సభకు భారీగా హాజరైన ఆయన యొక్క అశేష మద్దతు దారులు,అభిమానులు ఊపిరి పీల్చుకున్నట్లయింది. అదేమాదిరి అంతటి ఉద్రిక్తమైన,తీవ్ర ఆందోళన కరమైన, గందరగోళమైన పరిస్థితుల్లో సైతం ట్రంప్ తన చెవికి తగిలిన గాయం తోనే వేదికను వీడుతూ పిడికిలి బిగించి పైకెత్తి సభికులనుద్దేశించి ' ఫైట్ ' అని పదే పదే భావోద్వేగంతో బిగ్గరగా నినాదాలు చేయడం ఆయన యొక్క గొప్ప పోరాటపటిమకు,అంచెలంచెల దృఢ చిత్తానికి, ఉక్కు సంకల్పానికి ఓ మచ్చు తునక వంటిది. ఇక సభకు భారీ స్థాయిలో హాజరైన అశేష సభికులు సైతం తాము ఏమి తక్కువ తినలేదు అన్నట్లుగా తమ అభిమాన నేతకు మద్దతుగా ' ఫైట్ ' అంటూ ప్రతి నినాదాలు చేయడం ట్రంప్ యొక్క ప్రజా ఆకర్షణ శక్తికి, ప్రస్తుత తరుణంలో ఆయన పట్ల అక్కడి ప్రజలు కనీవిని ఎరుగని రీతిలో చూపుతున్న ప్రేమభిమానాలకు ఓ ప్రబల నిదర్శనం అనడంలో ఎలాంటి సందేహం లేదు.అయితే దుండగుని కాల్పుల్లో సభికుల్లో ఒకరు దుర్మరణం పాలు కావడం,ఇద్దరు తీవ్రంగా గాయపడటం ఎంతైనా కడు విషాధకరం. అయితే సమీప భవనాలపై మోహరించి వున్న సీక్రెట్ సర్వీస్ స్నైపర్లు తక్షణమే స్పందించి హంతకుడు అయిన ఆ 20 ఏళ్ల థామస్ మ్యాత్యూస్ క్రూక్స్ ను మట్టు బెట్టడంతో ఎట్టకేలకు ఆ విషాద గాథ కాస్త సుఖాంతమైంది.ఏదిఏమైన అమెరికా వంటి అగ్రరాజ్యంలో మాజీ అధ్యక్షుని స్థాయి నేతపై ఇంతటి సమీపం నుంచి కాల్పులు జరగడం అనేది ఖచ్చితంగా ఘోర భద్రత వైఫల్యం క్రిందకే వస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఎవ్వరూ కూడా కలలో కూడా ఊహించని విధంగా ట్రంప్ పై జరిగిన ఈ హఠాత్పరిణామంతో, అన్యూహ కాల్పులతో యావత్ ప్రపంచం ఒక్కసారిగా నివ్వెరపోయింది. అయితే ఈ దురదృష్ట సంఘటనను ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షులు కమలా హారిస్, మన దేశ ప్రదాని మోదీజీ తో సహ దేశదినేతలంతా ముక్తకంఠంతో ఖండించడం అనేది ఎంతైనా సహేతుకమైనదే, అంతే కాదు ప్రపంచ వ్యాప్తంగా వున్న గొప్ప గొప్ప మానవతావాదులంతా కూడా అమోదించదగినది అనే మాట అక్షర సత్యం.ఏమైనా ఈ అత్యంత దారుణ ఘటనపై,మారణ హోమం పై ఎఫ్ బీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో ఇలాంటి అరవీర భీతిగోలిపే, హింసాత్మక ఘటనలు రక్త మోడ్డే చర్యలు మరోసారి ఎటువంటి పరిస్థితుల్లో పునరావృతం కాకుండా ఆ దేశ సెక్యూరిటీ విభాగం వారు,భద్రత సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.అంతేకాదు ఆ దేశ ప్రదాన నేతలకు సమకూర్చే భద్రత వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాల్సిన గురుతర బాధ్యత అక్కడ ప్రస్తుతం అధికారంలో వున్న వారి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.జయ జయహో డోనాల్డ్ ట్రంప్ నాయకత్వం! హ్యాట్సాఫ్ టూ వెరీ బ్రేవ్ హార్టెడ్ పర్సన్ డోనాల్డ్ ట్రంప్ గారు.

## వృద్దులకు, జర్నలిస్టులకు
# రైల్వే రాయితీలు కల్పించాలి

మార్చి 2020లో కోవిడ్-19 లాక్డౌన్కు ముందు, భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్లు మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ఛార్జీలపై 50% రాయితీని అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అన్ని రకాల రాయితీలను రైల్వే శాఖ తొలగించేసింది. కరోనా నుంచి కోలుకుని సాధారణ పరిస్థితులు నెలకొన్న ఆ రాయితీని మాత్రం కేంద్రప్రభుత్వం ఇంకా కొనసాగించలేదు.ఈ రాయితీ అనేది దురంతో, శతాబ్ది, జన శతాబ్ది, రాజధాని, మెయిల్, ఎక్స్ప్రెస్ రైళ్లకు వర్తించేది. టికెట్ చార్జీలో పురుషులకు 60 ఏళ్లు దాటితే 40 శాతం డిస్కౌంట్, మహిళలకు 58 ఏళ్లు దాటితే 50 శాతం డిస్కౌంట్ లభించేది. కరోనా మహమ్మారి సమయంలో ఈ డిస్కౌంట్ తొలగించినప్పటి నుంచి తిరిగి రాయితీ ఇవ్వాలనే వినతులు పెరుగ్నుతూ వస్తున్నాయి. ఇప్పుడు 2024 -25 బడ్జెట్ సమీపిస్తుండటంతో గతంలో ఇచ్చిన టికెట్ రాయితీని మరోసారి ఇవ్వాలని సీనియర్ సిటిజన్లు కోరుకుంటున్నారు. సీనియర్ సిటిజన్ల అవసరాలు, ఆర్థిక పరిమాణాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై నిర్ణయం తీసుకుని వృద్ధులకు మరియు జర్నలిస్టులకు టికెట్ చార్జీలలో రాయితీని అమలు చేయాలి .

అప్పన్న గొనప
9440733620

# కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రా ప్రజల కోటి ఆశలు!

- రాష్ట్ర వాటాలపై నిలదీయలేని పరిస్థితి గత సర్కారుది
- ప్రకృతి వైపరీత్యాల నిధుల్ని కూడా తెచ్చుకోలేకపోయిన దుస్థితి
- కొంతమేర తాజా బడ్జెట్లో పరిష్కార మార్గాలు లభించే అవకాశం
- ఇప్పటికే రాష్ట్ర సమస్యల తీవ్రతను కేంద్రంతో సుదీర్ఘంగా చర్చించిన సిఎం
- ఇక ఆనాటి ఉత్సాహం, పట్టుదల, కార్యాచరణ, దృఢ సంకల్పం ప్రదర్శించాల్సిందే

- డా. సి. రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

దాదాపు 6 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో సముచిత వాటా లభించే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర విభజనానంతరం 2014-18 మధ్య కాలంలో సైతం ఏపీకి ఆశించిన స్థాయిలో ఎన్డీఏ-1 ప్రభుత్వం సాయం చేయలేదు. 2019-2024 మధ్య ఐదేళ్ల కాలంలోనైతే చెప్పనే అక్కర్లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నాటి వైసీపీ ప్రభుత్వం గట్టిగా నిలదీసిన సందర్భం ఒక్కటీలేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన పన్నుల వాటాలో కోతపడిన ఏ ఒక్క పాలక పార్టీ ఎంపీ కూడా పార్లమెంట్లో ప్రభుత్వాన్ని నిలదీయలేదు. కేంద్ర బడ్జెట్, రైల్వే బడ్జెట్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగినా ఎవరూ పెదవి విప్పలేదు. చివరకు కేంద్రం ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ఇవ్వజూపిన నిధుల్ని కూడా తెచ్చుకోలేకపోయిన దుస్థితి నాటి ప్రభుత్వానిది. కేంద్రంలో గత రెండు ప్రభుత్వాలూ సంకీర్ణ ప్రభుత్వాలే అయినప్పటికీ బడ్జెట్లు మాత్రం సంకీర్ణ బడ్జెట్లు కావు. కానీ, ఈసారి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టబోయేది మాత్రం కచ్చితంగా సంకీర్ణ బడ్జెట్ అని చెప్పొచ్చు. మరో విధంగా చెప్పాలంటే.. ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలకు చెందిన రాష్ట్రాల సమస్యలకు కొంతమేర ఈ బడ్జెట్లో పరిష్కార మార్గాలు లభించే అవకాశం ఉంది. అందువల్లనే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం, సామాన్య ప్రజానీకం కేంద్ర బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు. పరిపాలనారంగంలో ఎంతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టి నెలరోజులు గడవకముందే జూన్ 5, 6 తేదీలలో చేసిన ఢిల్లీ పర్యటన ఆసాంతం బిజీబిజీగా ఎక్కేగడప, దిగేగడప మాదిరిగా ప్రధాని నరేంద్రమోదీతో సహా హోంం, ఆర్థిక, రక్షణ, వాణిజ్యం, రహదారులు రవాణా, వ్యవసాయం గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, ఇంధన, పెట్రోలియం శాఖల మంత్రులను స్వయంగా కలిసి రాష్ట్ర స్థితిగతులను వివరించడంతోపాటు ఆయా రంగాలలో అందించవలసిన సాయంపై వారందరికీ వినతి పత్రాలు అందించారు. వీరందరితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర సమస్యల తీవ్రతను వారి దృష్టికి తీసుకెళ్లి సుదీర్ఘంగా చర్చించారు. వీరితోపాటు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియాతో సైతం సమావేశం అయ్యారు. అ పర్యటనలోనే ఆయన పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసి ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. అంతేకాదు.. కేంద్రస్థాయిలో ఉన్న సీనియర్ అధికారులకు విందు ఏర్పాటు చేసి తన రాష్ట్రానికి సహాయం చేయడంలో త్వరితగతిన స్పందించాలని కోరారు. కేవలం 2 రోజుల వ్యవధిలో చంద్రబాబునాయుడు జరిపిన సుడిగాలి ఢిల్లీ పర్యటనకు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎనలేని ప్రాధాన్యం లభించింది. ఆయనతో సమావేశమైన అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్షా తన ట్విట్టర్ హ్యాండిల్లో "డైనమిక్ లీడర్ చంద్రబాబుతో జరిపిన సమావేశం ఉత్సాహంగా సాగింది. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి బాటన సాగనుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ పురోగతి, వృద్ధి కోసం ఎలా సాయం చేయాలన్న అంశంపై చర్చించాం" అని పేర్కొన్నారు. విశేషం ఏమంటే, సిఎం చంద్రబాబుతో భేటీ జరిపిన కేంద్రమంత్రులు పియూష్ గోయెల్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్లాల్ ఖట్టర్లు కూడా తమ ట్విట్టర్ ఖాతాల ద్వారా సానుకూల సందేశాలు పంపించారు. ప్రస్తుత ఎన్డీఏ-3 ప్రభుత్వం మనుగడ ఆంధ్రప్రదేశ్లోని తెలుగుదేశం, బీహార్ లోని జనతాదళ్ (యు)ల మద్దతుపై ఆధారపడి ఉన్నదన్నది బహిరంగ రహస్యమే. కానీ, ఎంతో వివేచన గలిగిన చంద్రబాబునాయుడు.. బీజేపీకున్న ఈ బలహీనతను ఆసరా చేసుకొని రాష్ట్రానికి సాయం చేసే విషయంలో కండిషన్లు పెట్టాలని అనుకోవడం లేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇప్పటికే తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు 1999లో నాటి వాజ్పేయి ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ఇచ్చినపుడు కూడా బేషరతుగానే సపోర్టు చేశారు. కాకుంటే, నాటి ప్రధాని వాజ్పేయి చంద్రబాబునాయుడి పట్ల ఎనలేని అభిమానం చూపేవారు. ఏది అడిగినా కాదనలేదు. అలాగని చంద్రబాబునాయుడు కోరినవేవీ గొంతెమ్మ కోర్కెలు కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సంబంధించినంతవరకూ అందంతా గడచిపోయిన ఓ అమృత కాలమేనని చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్రను పునరావృతం చేస్తానని గట్టిగా చెబుతున్నారు. 1995 నాటి సిబిఎన్ను చూస్తారని ఆయనే స్వయంగా వెల్లడించారు. రాష్ట్ర పరిస్థితుల్ని గాడిలో పెట్టాలంటే.. ఆనాటి ఉత్సాహం, పట్టుదల, కార్యాచరణ, దృఢ సంకల్పం ప్రదర్శించాల్సిందే. అదే సమయంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో కూడా ఆనాటి చొరవ, పని జరిగే వరకు పట్టువీడని వైఖరి నేడు అవసరం. అగాధంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒడ్డున చేర్చే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అనివార్యం. ఈ పూర్వరంగంలోనే.. కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన బలాన్ని అందిస్తున్న తెలుగుదేశం అధినేతకు ఇది కలిసొచ్చే అవకాశం. మొహమాటాలకు పోకుండా.. ప్రధాని నరేంద్రమోదీపై ఒత్తిడి తేవాల్సిందే! రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులు, ప్రాజెక్టులతోపాటు అవరావతి, పోలవరంల నిర్మాణానికి నిధులు, రాష్ట్రంలో ప్రధాన నగరాలను హైదరాబాద్, చెన్నైలతో అనుసంధానం చేసే గ్రీన్ఫీల్డ్ హైవేలు, ఔటర్ రింగ్ రోడ్డులు, బీపీసీఎల్ రిఫైనరీ, ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్క్ మొదలైన వాటితోపాటు విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లలో ఆస్తుల పంపకానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాల సాధనలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. 2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగింది ఓ దుర్మార్గపు పరిపాలన. ఆ ఐదేళ్లలో ఆస్తుల కల్పన కోసం రాష్ట్ర బడ్జెట్లో మూలధన వ్యయం జరగలేదు. సహజ వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టడం వల్ల రావాల్సినంత ఆదాయం సమకూరలేదు. ప్రజాధనం కొందరి నేతల జేబుల్లోకి పోయింది. అప్పులు కొండలా పెరిగిపోయాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులు దాటిపోయినా.. అప్పుల లెక్కలు తీయడానికి ఆపసోపాలు పడుతున్నదంటే గత ప్రభుత్వ విచ్చలవిడితనం, బాధ్యతారాహిత్యం బయటపడుతున్నాయి. అప్పులతోపాటు బకాయిలూ భయపెడుతున్నాయి. ఇటువంటి



దుర్భర పరిస్థితుల నుంచి రాష్ట్రం బయటపడేందుకు కేంద్రం ఏ మేరకు సాయం అదించగలదన్నదే ప్రశ్న. వాస్తవానికి, దేశ ఆర్థిక ముఖ చిత్రం కూడా ఏమంత ఆశాజనకంగా లేదు. సుమారు రూ. 47 లక్షల కోట్ల నుంచి 50 లక్షల కోట్ల రూపాయాల అంచనాతో ఈసారి కేంద్ర బడ్జెట్ ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రకారం మొత్తం రెవెన్యూలో 25% మేర వడ్డీలకు, అప్పు చెల్లింపులకు పోతోంది. రెవెన్యూ లోటు 2% గా ఉంటే, కోశ లోటు 5.1%గా ఉంది. అయితే రెవెన్యూ ఆదాయంలో 12% వార్షిక పెరుగుదల, జీడీపీ వృద్ధిరేటు 10.1% పెరుగుదలను అంచనా వేస్తున్నందున.. ఈ యేడాది దేశ ఆర్థికరంగం పుంజుకొనే అవకాశాలు కల్పిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల విస్తరణ కోసం దాదాపు 1 లక్ష కోట్లు కేటాయిస్తున్నారు. ఈసారి ఈ మొత్తాన్ని పెంచి.. ఆంధ్రప్రదేశ్, బీహార్ల కు ఎక్కువ నిధులు కేటాయిస్తారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే షరతులులేని దీర్ఘకాలిక రుణాల స్వీకరణలో రాష్ట్రాలకు తగిన స్వేచ్ఛ కల్పించే అవకాశం ఉంది. ఇక, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్మెంట్ (ఎస్ఆర్బిఎం) చట్టం ప్రకారం రుణపరపతిని జీఎస్టిపిలో 3% మేర రుణాలు పొందే సౌలభ్యాన్ని సవరించి రాబోయే ఐదేళ్లూ 3.5% మేర రుణాలు పొందే వెసులుబాటు కల్పించవచ్చు. ఈ అంశాలన్నీ రాష్ట్ర ఆర్థికస్థితిని కొంతమేర మెరుగుపర్చే అవకాశం ఉంది. లి కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందినవారు ముగ్గురు ఎంపీలు మంత్రులుగా ఉండటంబీ పొరుగున ఉన్న మరో తెలుగు రాష్ట్రం - తెలంగాణతో సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవడంబీ రాష్ట్రంలో ఆదాయాన్నిచ్చే వనరులను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టడం, దుబారా అరికట్టడం మొదలైన అంశాలతోపాటు దార్శనికత కలిగిన నాయకుడు పరిపాలకుడిగా ఉండటం ఆంధ్రప్రదేశ్కు కలిసొచ్చే అంశం. ముఖ్యంగా రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కావాలి. ఇసుకను ఉచితంగా పంపిణీ చేసే విధానం తేవడం వల్ల నిర్మాణరంగ కార్యకలాపాలు ముమ్మరం అవుతాయి. భవన నిర్మాణ కార్మికులకు, నిర్మాణ రంగంకు అనుబంధంగా ఉన్న 29 అనుబంధ రంగాలపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అదేవిధంగా అమరావతి నిర్మాణం మొదలైతే పలు సంస్థలు కూడా ముందుకొచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద కొత్త ప్రభుత్వం తొలి అడుగులు ఆశాజనకంగా పడుతున్నాయి. కేంద్ర సహకారం తోడైతే ఇక రాష్ట్రం వడివడిగా ముందుకు సాగడమే తరువాయి.

# ఆలిండియా అబద్దాల కోరుల సంఘం అధ్యక్షుడు ఆయనే !

- అమ్మ ఒడి 84 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా 43 లక్షల మందికే పరిమితం
- అమ్మకు వందనం అమలు మొదలు పెట్టక ముందే అబద్దాలు మొదలు
- విశాఖ స్టీల్ ప్రైవేటుకు చంద్రబాబు, పవన్ సహకారంమంటూ అవాకులు
- అదేం లేదని కేంద్ర మంత్రే చెప్పినా ఆగని కూలీల మాటల మంటలు
- విద్వేషం నుంచి విప్లవాత్మక మార్పుల దిశగా అడుగులు వేస్తుంటే అసహనం
- అబద్ధాలతో తిరిగి ఓట్లు పొందాలని చూస్తున్న రోత పార్టీ నేతలు

నీరుకొండ ప్రసాద్
9849625610

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సహా,ఆ పార్టీ నాయకుల నోటా అబద్ధాలే, జగన్ రెడ్డి రోత పత్రికలో అబద్ధాలే. అసలు విధి విధానాలు రూపొందించక ముందే అమ్మకు వందనం పథకానికి మంగళం అంటూ వైసీపీ గుంపు దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. అందరికి అమ్మఒడి అని చెప్పిన వైసీపీ అమ్మలను పిల్లలను మోసం చేసిన చరిత్ర జగన్ రెడ్డిదే. 2019 మేలో వైసీపీ అధికారం చేపట్టాక 2020 వరకు కూడా అమ్మఒడిని అమలు చేయని వైసీపీ గుంపు కూటమి అధికారంలోకి వచ్చి నెలరోజులు కాకముందే కూటమి ప్రభుత్వం కాలకూట విషం చిమ్ముతుంది.రాష్ట్ర వ్యాప్తంగా 84 లక్షల మందికి అమ్మ ఒడి పథకం అమలు చేయాల్సి ఉండగా43 లక్షల మందికే అమ్మ ఒడి అమలు చేసిన వైసిపి నాయకులు అమ్మకు వందనం అమలు మొదలు పెట్టక ముందే అబద్దాలు మొదలు పెట్టారు. వైసీపీ మాదిరిగా అరచేతిలో బెల్లం రాసి మాయచేయడం, పథకాలు ఎగ్గొట్టడాలు ఉండవని వైసిపి గుంపు గ్రహించాలి, ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మకి వందనం పథకం అమలు చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నది కూటమి ప్రభుత్వం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెచ్చుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం అవుతుందని, సియం చంద్రబాబు, పవన్ కల్యాణ్ దానికి అంగీకరించారని వక్రభాష్యాలు చెబుతూ రోత పత్రికలో రోత రాతలు రాశారు. కానీ కేంద్ర మంత్రి విశాఖ ఉక్కు ప్రవేటు పరం కాదని చేసిన ప్రకటనతో వైసీపీ గుంపు చేస్తున్నది అబద్దాల ప్రచారం అని రుజువైంది. అట్లాగే ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పింఛన్ రూ.వెయ్యి అధికారంలోకి వచ్చిన నెలరోజుల లోపే ఎరియల్స్ తో సహా ఇంటికి పంపించిన ఘనత చంద్రబాబుదే అని వైసిపి గుంపు గుర్తించాలి.

అదే జగన్ రెడ్డికి పెంచిన పింఛను రూ.వెయ్యి ఇవ్వడానికి ఐదేళ్లు పట్టిన విషయం తెలుసుకోవాలి.పోతూ,పోతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దాదాపు రూ.14 లక్షల కోట్లు అప్పు చేసి ఖాజానా ఖాళీ చేసినప్పటికీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తున్నది కూటమి ప్రభుత్వం. ఘోర ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా ఇంకా అబద్దాలనే నమ్ముకొని బ్రతకాలి అనుకొంటే జనం జగన్ రెడ్డిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని వైసిపి గుంపు గుర్తించాలి . అబద్దం చెబితే అన్నం పుట్టదేమోకానీ ఓట్లు మాత్రం పడతాయనే సూత్రాన్ని జగన్ రెడ్డి గుర్తించాడు. జగన్ లో కానీ,ఆయన రోత పత్రిక రాసే రాతల్లో కానీ నిజం అనేది అంజనం వేసి వెతికినా కమీపించదు. నోరు తెరిచి నిజం చెప్పడం,నిజాలు రాయడం ఒక మహా పాపం అన్నట్లుగా జగన్ రెడ్డి,ఆయన రోత పత్రిక దొంగ సాక్షి వ్యవహరిస్తున్నారు. ఆ రోత పేపర్ లో రాసే రాతల్లో నిజం నేతి బీర చందమే అని ఇప్పటికే అనేక తప్పుడు రాతల్లో రుజువైంది. ప్రజలు బండకేసి బాదినా అనర్గళంగా అబద్దాలు చెబుతూ,రాస్తూ ప్రజలను వంచిస్తున్నారు జగన్ రెడ్డి.రాజకీయాల్లో కొన్ని అబద్దాలు సహజమే,కానీ జగన్ రెడ్డి జీవితం అంతా అబద్దాలే,అందుకే ఆలిండియా అబద్దాల కోరుల సంఘం అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేతనంతటి ప్రతిభాపాటవాలు సొంతం చేసుకొన్నారు జగన్ రెడ్డి. తానూ బడుగు ,బలహీన వర్గాల ప్రజలను జగన్ ఉద్ధరించాడట, వ్యవసాయం ,విద్య,వైద్యం,పారిశ్రామిక రంగాలలో పురోగతి సాధించానని,ప్రజలకు అంత చేసాను,ఇంత చేసాను అంటూ ఇంకా అబద్దాలు చెబుతున్నారు. మంచి చేస్తే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఎందుకు దక్కలేదు?బూటకపు హామీలతో బురిడీ కొట్టించి అధికారం లోకి వచ్చిన జగన్ ఇచ్చిన హామీలన్నిటికి పంగనామాలు పెట్టిన విషయం ప్రజలు గుర్తించారు. నవరత్నాలు అంటు కొండత రాగం తీసి అధికారంలోకి వచ్చి నవ మోసాలతో నైవేద్యం పెట్టి చేతులు దులుపు కొన్నారు. తమ మేనిఫెస్టో బైబిల్, భగవద్గీత,ఖురాన్ తో సమానమని మేని పెస్టో ను పవిత్రంగా భావిస్తామని,అందుకే ఇచ్చిన హామీలన్నింటిని తూ.చ తప్పకుండా అమలు చేసామని చెప్పడం పచ్చి అబద్ధం.గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రతి హామీని ఉల్లంఘించి తాము చెప్పిన పవిత్ర గ్రంథాలను తుంగలో తొక్కిన నయ వంచకుడు జగన్ రెడ్డి.ఆయనకీ అబద్దాలు లేకపోతె ఆయనని శ్వాస ఆడదు. మద్యపాన నిషేధం అన్నారు చేశారా?సంపూర్ణ మద్యపాన నిషేధం హామీని మధ్యంలో ముంచాడు.గత ఎన్నికలకు ముందు మద్యపానం వలన ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయని,అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యాన్ని ఏరులై పారించి, రేట్లను భారీగా పెంచి, సంవత్సరానికి ప్రజల నుండి రూ.25 వేల కోట్లను పిండుకుంటూ,ఈ ఐదేళ్లలో రూ.1.25 లక్షల కోట్ల మేరకు జగన్ ప్రభుత్వం ప్రజల నుండి పిండుకొన్నది నిజం కాదా ?ఇచ్చిన హామీల్లో 99.05 శాతం అమలు చేసి రికార్డు నెలకొల్పామని పచ్చి.99.05 అబద్దాలు చెబుతున్నారు.అబద్దాలకు హద్దు వుంటుంది .సీపీ ఎస్ రద్దు అన్నారు చేశారా?పోలవరం పూర్తీ అన్నారు చేశారా?రోడ్లు వేసారా?కనీసం రోడ్ల పై గుంతలైనా పూడ్చారా? ఎన్నో ముఖ్యమైన హామీలను,పనులను పక్కన పెట్టి వంద శాతం హామీలు అమలు చేశాము అని చెప్పుకోవడానికి నోరెలా వస్తుంది.రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేశారు.శాంతి భద్రతలను గాలికి వదిలేశారు. ప్రశ్ని%శీ%చిన వారిని లాఠీలతో కుళ్లబొడిచారు.అయినా నేను మంచి చేసాను అని చెప్పుకొంటున్నారు.అబద్దాలు చెప్పి చెప్పి జగన్ రెడ్డి నాలుక మరింత పదును తేలింది. మొన్నటి ఎన్నికల ఫలితాలు చూసి అన్ని వదిలేసి హిమాలయాలకు వెళ్లిపోదామనుకున్నానని జగన్ రెడ్డి వైరాగ్యం ప్రదర్శించారు.ఎందుకు అక్కడ పర్వతాలు తవ్వేసుకుందామనా?లేక మంచు కరిగించి నీళ్లు ఎడారి దేశాలకు అమ్ముకుందామనా?మూలికలు ఏరి విదేశాలకు ఎగుమతి చేసుకొందామనా? ఆంధ్రప్రదేశ్ ను ఐదేళ్లు అడ్డు అదుపులేకుండా తవ్వేసుకొన్నది చాల్లేదా?తర,తరాలు కూర్చొని తిన్నాతరగని ఆస్తులు పోగేసుకొన్నది చాల్లేదా? చేయాల్సింది అంతా చేసి నేను ఏం తప్పుచేసానో తెలియడం లేదు అంటూ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు. ఇన్ని చేసి మళ్ళి నేను ఏం చేసాను అంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని చెప్పుకోవడం ఆయన మానసిక స్థితికి అద్దంపడుతోంది. ప్రజల్లో వ్యతిరేకత లేకపోతే ఎవరైనా ఎందుకు ఓడిపోతారు? అలాగే అధికారంలో ఉన్నప్పుడు బటన్లు నొక్కడమే ప్రజలకు చేసిన, చేయాల్సిన మంచి అని జగన్ నమ్మినట్టున్నారు. అందుకే మంచి చేసి మరీ ఓడిపోయామని ఆయన చెప్పుకొంటున్నారు. తన పాలన ఎలా సాగిందో, 60 శాతం ప్రజలు తనను వద్దని ఎందుకు అనుకున్నారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయక పోవడం ఆయన అహంకారానికి,అజ్ఞానానికి నిదర్శనం. రాష్ట్రంలో తమ పార్టీ కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని, తనకూ టైం వస్తుందని హెచ్చరిస్తున్నానని చెప్పడం చూస్తే గురివింద సామెత గుర్తుకు వస్తుంది.ఆయన పాలనలో రూల్ ఆఫ్ లా ను పాతరేసి ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా? చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాటింది. అప్పుడే జగన్ రోత పత్రికలో మాత్రం రోజూ ఏడుపులూ పెడబొబ్బలతో రోత రాతలు రాస్తున్నారు. తల్లికి వందనం, ఆడపడుచులకు ఆర్థిక చేయూత వంటి పథకాల జాడ ఏదని ఆక్రోశిస్తున్నారు. మరో అడుగు ముందుకెళ్లి మీ రాష్ట్రానికి రాలేం



బాబోయ్' అని సాఫ్ట్వేర్ కంపెనీలు పారిపోతున్నాయంటూ దిక్కుమాలిన రాతలు రాస్తున్నారు. రాష్ట్రానికి మంచి రోజులు ఇప్పుడు వచ్చాయి. రాష్ట్రం విధ్వంసం నుంచి విముక్తి దిశగా,విద్వేషం నుంచి విప్లవాత్మక మార్పులు దిశగా అడుగులు వేస్తుంది.జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కి,అప్పుల కుప్పగా మారి అధోగతి పాలైంది. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్ని%శీ%చాల్సిన బాధ్యత చంద్రబాబుపై పడింది. చంద్రబాబు విజయ గర్వంతో విర్రవీగే నాయకుడు కాదు. కేంద్రంలో చంద్రబాబుకు పెరిగిన పలుకుబడి రాష్ట్రానికి మంచి చేస్తుంది అనడంలో సందేహం లేదు.. జగన్ నాశనం చేసిన రాష్ట్రాన్ని ఎలా గాడిలో పెట్టాలో తెలియక కొత్త ప్రభుత్వం నానా అగచాట్లు పడుతుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించి,వ్యవస్థలు పునర్ని%శీ%చడానికి సియం చంద్రబాబు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అధికారంలోకి వచ్చామన్న అలసత్వాన్ని విడనాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచిస్తున్నారు. అధికారాన్ని ఎమ్మెల్యేలు,మంత్రులు బాధ్యతగా తీసుకోవాలని, పార్టీ నేతలెవరూ వ్యక్తిగత దాడులు, కక్ష సాధింపులకు దిగొద్దు అని హెచ్చరిస్తున్నారు. వైసీపీ చేసిన తప్పులే మనం చేస్తే, వారికీ మనకు తేడా ఉండదని, తప్పు చేసిన వారిని చట్టపరంగానే శిక్షిద్దామని చంద్రబాబు స్పష్టం చేయ్యడం ఆదర్శ ప్రాయం. భీకర బాంబు దాడులకు సర్వనాశన మైన జపాన్- అదే బూడిద రాశుల్లో%శీ%చి భూతల స్వర్గాన్ని తిరిగి నిర్మించుకున్న తీరు ఆంధ్రప్రదేశ్ కి ఆదర్శప్రాయం.అట్లాగే ఐదేళ్లుగా విభజన హామీలు, 31 మంది ఎంపీలు ఉండి ప్రత్యేక హోదా గురించి మాట మాత్రంగానైనా కేంద్రం వద్ద ప్రస్తావించని జగన్రెడ్డి ని ఒక్క మాట అనని,నిలదీయని కొన్ని రాజకీయ పక్షాలు ఇప్పుడు చంద్రబాబు ప్రత్యేక హోదా పై పోరాడాలని,నిలదీయాలని మొదలు పెట్టడం విడ్డురంగా వుంది. రాష్ట్రం విడిపోయి పదేళ్లు దాటాక ఇప్పుడు ప్రత్యేక హోదా, విభజన హామీలకు ప్రాధాన్యత ఉంటుందా? ప్రతి పక్షాలు వారి రాజకీయ బతుకు కోసం చేసే విమర్శలను,డిమాండ్లను సియం చంద్రబాబు పట్టించుకోకుండా ముందుకు సాగాల్సిన అవసరం వుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## సూచీల రికార్డుల పరుగు.. మూడో రోజూ లాభాల్లో

### సెన్సెక్స్ 51, నిఫ్టీ 26 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ రాణించాయి. కంపెనీల ఫలితాలు వెలువడుతున్న వేళ ఇంట్రాడేలో మరోసారి సరికొత్త గరిష్ఠాలను అందుకున్నాయి. గరిష్ఠ స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్ఠాల వద్ద సూచీలు ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 80,731.49 (క్రితం ముగింపు 80,664.86) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06 - 80,898.30 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 51.69 పాయింట్ల లాభంతో 80,716.55 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 26.30 పాయింట్ల లాభంతో 24,613 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.58గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



## సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన సాయి లైఫ్ సైన్సెస్



మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. దీని ప్రకారం రూ. 1 ముఖవిలువ చేసే షేర్ల విక్రయం ద్వారా కంపెనీ నిధులు సమీకరించనుంది. ఆఫర్లో భాగంగా రూ. 800 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 6,15,73,120 షేర్లను విక్రయించనున్నారు. తాజాగా జారీ చేసే షేర్ల ద్వారా సమీకరించే నిధుల్లో కొంత మొత్తాన్ని రూ. 600 కోట్ల రుణాల చెల్లింపునకు (పూర్తిగా లేదా పాక్షికంగా), మిగతా మొత్తాన్ని కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. అంతర్జాతీయ ఫార్మా ఇన్నోవేటర్ కంపెనీలు, బయోటెక్నాలజీ సంస్థలకు స్మాల్ మాలిక్యూల్ న్యూ కెమికల్ ఎంటిటీస్ (ఎన్సీఈ)కి సంబంధించిన డ్రగ్ డిస్కవరీ, డెవలప్‌మెంట్, తయారీ తదితర సేవలను సాయి లైఫ్ సైన్సెస్ అందిస్తోంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## హైదరాబాద్ విమానాశ్రయంలో ఎన్కామ్ హాస్పిటాలిటీ




హైదరాబాద్ : విమానాశ్రయ ఆతిథ్యం ను పునర్నిర్వచించడంలో ప్రసిద్ధి చెందిన ఎన్కామ్ హాస్పిటాలిటీ, శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో తమ మొదటి ట్రాన్సిట్ లాంజ్ను వైభవంగా ప్రారంభించింది. సముచితంగా 'ట్రాన్సిట్ బై ఎన్కామ్ ' అని పేరు పెట్టబడిన ఈ అధునాతన లాంజ్ ప్రయాణ అనుభవాన్ని సమూలంగా మార్చనుంది, ప్రయాణ సమయంలో అత్యుత్తమ సౌకర్యం మరియు సౌలభ్యం కోసం 57 నిశితంగా రూపొందించబడిన గదులను అందిస్తుంది. లెవల్ డి అరైవల్స్ వద్ద ఉన్న ఈ ట్రాన్సిట్ లాంజ్, ఐకానిక్ చార్మినార్ నుండి కేవలం 40 నిమిషాలు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఒక గంట మరియు మహాత్మా గాంధీ బస్టాండ్ నుండి 45 నిమిషాల దూరంలో, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాలను అందించటానికి వ్యూహాత్మకంగా ఉంచబడింది. 'ట్రాన్సిట్ బై ఎన్కామ్ ' అనేది కేవలం స్టాప్ ఓవర్ కంటే ఎక్కువబీ ఇది ప్రతి ప్రయాణికుడి విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన అద్భుతం . ఈ లాంజ్ 57 గదులు మరియు సూట్లను కలిగి ఉంది. సౌకర్యవంతంగా గడిపేందుకు 17 చదరపు మీటర్ల నుండి విశాలమైన 51 చదరపు మీటర్ల వరకు పరిమాణంలో ఇవి ఉంటాయి. ప్రతి ఒక్క గదిని ఆలోచనాత్మకంగా కార్యాచరణతో చక్కదనం మిళితం చేసి తీర్చిదిద్దారు. ఇక్కడ లభించే స్పా సౌకర్యాలు ఒక ప్రత్యేక ఆకర్షణ , పూర్తి శరీర మసాజ్లు, వీపు, మెడ మరియు భుజం మసాజ్ల కోసం ప్రత్యేక గదులను అందిస్తోంది. ఈ గదులు ప్రశాంతమైన తిరోగమనాన్ని అందిస్తాయి, ఇక్కడ అతిథులు చైతన్యం నింపుకోవచ్చు మరియు విశ్రాంతి తీసుకోవచ్చు. ఎన్రూట్ కేఫ్, 72 మంది ఒకేసారి కూర్చుని విభిన్న రుచులు ఆస్వాదించే అవకాశం అందిస్తుంది. ఇది 24/7 తెరిచి ఉంటుంది, ఇది ప్రయాణికులకు కలినరీ స్వర్గధామంగా సేవలను అందిస్తుంది. ఇది ఆహ్లాదకరమైన అల్పాహారం, చవులూరించే మధ్యాహ్న భోజనం, ఉల్లాసకరమైన అనుభూతులు పంచే పానీయాలు లేదా విలాసవంతమైన డిన్నర్ అయినా, కేఫ్ యొక్క విభిన్నమైన మెనూ పాశ్చాత్య, భారతీయ మరియు ఓరియంటల్ వంటకాలను ప్రదర్శిస్తుంది. అతిథులు బఫే, టేబుల్ డి'హొట్ , అ లా కార్టే, పూర్తిగా నిల్వ చేయబడిన బార్ మరియు లైవ్ స్టేషన్లతో సహా వివిధ సేవా శైలులను, ఆహ్లాదకరమైన భోజన అనుభవాన్ని పొందవచ్చు.

## 'కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్'విడుదల




ముంబై : దేశపు రెండవ పురాతన అసెట్ మేనేజర్ కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేసినప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడానికి మరియు ప్రతికూల పరిస్థితులలో నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఓపెన్-ఎండెడ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ అయిన కెనరా రోబెకో బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ ఎన్ఎఫ్ఓ జూలై 12, 2024న తెరవబడింది. జూలై 26, 2024న మూసివేయబడుతుంది. ఈక్విటీలలో 65% లేదా అంతకంటే ఎక్కువ ఫండ్ యొక్క స్థూల కేటాయింపు ఉంటుంది"కెనరా రోబెకో బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ ఈక్విటీలు మరియు డెట్లకు ఎక్స్పోజర్ను శక్తివంతంగా మారుస్తుంది, ఇది ఆదాయ ఉత్పత్తితో దీర్ఘకాలిక మూలధన వృద్ధి లక్ష్యంగా చేసుకుంటుంది. సంభావ్య నష్టాలను తగ్గించుకుంటూ మార్కెట్ ర్యాలీలలో తమ భాగస్వామ్యాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తున్న పెట్టుబడిదారులకు ఇది అనుకూలంగా ఉంటుంది " అని కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ సీఈఓ రజనీష్ నరులా అన్నారు."కెనరా రోబెకో బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ అనేది ఆస్తి కేటాయింపు ఉత్పత్తి, ఈ ప్రొప్రైటరీ మోడల్ వివిధ మార్కెట్ పరిస్థితులలో అసెట్ అలోకేషన్ ఫార్ములాలను సెట్ చేయడానికి ట్రెయిలింగ్ బి/బి', 'ఈక్విటీ రిస్క్ ప్రీమియం' మరియు 'ఫార్వర్డ్ %ూ/జు%'లను ఉపయోగిస్తుంది " అని కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ శ్రీదత్త భండ్వాల్దార్ అన్నారు."కెనరా రోబెకో బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్ యొక్క డైనమిక్ అసెట్ కేటాయింపు వ్యూహం పెట్టుబడిదారులకు ఈక్విటీ %డ% డెట్ మధ్య డైనమిక్గా కేటాయించే అవకాశాన్ని అందిస్తుంది. ఈ కేటగిరీ ఫండ్ పెట్టుబడిదారులకు వారి నగదు ప్రవాహ అవసరాలను తీర్చగల పరిష్కారంగా కూడా అభివృద్ధి చెందుతోంది" అని కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ నేషనల్ హెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ మిస్టర్ గౌరవ్ గోయల్ అన్నారు.

## రికార్డు స్థాయిలో పెరిగినబంగారం ధరలు



పసిడి ప్రియులకు షాక్: రికార్డు స్థాయిలో పెరిగినబంగారం ధరలు. పసిడి కొనాలకునేవారికి షాకింగ్ న్యూస్.. హైదరాబాద్?లో బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. ఈ సంవత్సరంలోనే ఇంతగా ఎన్నడు బంగారం ధరలు లేవు. మంగళవారం (జూలై 16) 24 క్యారెట్ల10గ్రాముల బంగారం ధర రూ.75,570 చేరుకుని ఆల్ టైమ్ రికార్డు నమోదు చేసింది. గడిచిన నాలుగు నెలల్లో పసిడి ధరలు తగ్గుతూ పెరుగుతూ వస్తున్నాయి. 2024 ప్రారంభం నుంచి ఇప్పటివరకు గరిష్టంగా 75వేల కు చేరుకోగా కనిష్టంగా 72వేలగా నమోదు అయింది. ఈ ఏడాది మొదటి నాలుగు నెలలు 72 వేల వద్ద గోల్డ్ ధర స్థిరంగా ఉంది. ఏప్రిల్ లో బంగారం ధరలు రూ. 74వేల 340 ఉండగా.. మే లో 75వేల 160కి చేరింది. తాజాగా రూ.75వేల 570 కి చేరింది. ఇదే లెక్కన పోతే ఈ ఏడాది బంగారం ధర రూ. 78వేలకు చేరుకునే అవకాశం ఉందని మార్కెట్ చెబుతున్నాయి.

## అండర్ ఆర్మర్ బ్రాండ్ ప్రచారానికి నీరజ్ చోప్రా మాటలు స్ఫూర్తి



నీరజ్ చోప్రా నమ్మే ధైర్యం, పోరాటపటిమ, దృఢసంకల్పం, మొండి పట్టుదల అండర్ ఆర్మర్ ప్రచారానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. దేశానికి మరింత కీర్తి తీసుకువచ్చేందుకు లక్ష్యసాధనలో వెనక్కి తగ్గరాదనే ఈ ఒలింపిక్ విజేత, ప్రపంచ ఛాంపియన్ పట్టుదలతో కూడిన మనస్తత్వాన్ని 'మరింత పట్టుదలగా' అనే ఈ ప్రచారం లోతుగా తెలియజెప్తుంది. విస్మయపరిచే ఈ ప్రచారం కోసం గంటలకొద్దీ చోప్రా కఠినమైన శిక్షణ తరగతులను రోజుల కొద్దీ షూట్ చేస్తూ రూపొందించడం జరిగింది. 'సంసిద్ధత కంటే మించినది సంకల్పం' అని మాటలతో ఈ చిత్రం ఓపెన్ అవుతుంది. ఈ మాటలను చోప్రా వ్యక్తిగతంగా నమ్మడమే కాదు తన కఠోర శిక్షణలో ఎదురయ్యే అలసట, గాయాలు, విదేశాల్లో ఒంటరితనంతో చేసే పోరాటంలో వ్యక్తం చేస్తూ ఉంటారు. "మా బ్రాండ్ ముఖ్య విలువలైన ధైర్యం, పోరాటపటిమ, దృఢనిశ్చయానికి నిలువెత్తు రూపంగా, నేటి తరానికి ఐకాన్గా నిలుస్తున్న భారతదేశపు గొప్ప అథ్లెట్స్లో ఒకరైన నీరజ్తో దీర్ఘకాలిక అనుబంధం కొనసాగిస్తుండటం మాకు చాలా గర్వంగా ఉంది. ఈ ప్రచారం ద్వారా అథ్లెట్స్ అందరిలో స్ఫూర్తి నింపుతూ భారతదేశపు అత్యంత ఇష్టపడే అథ్లెటిక్ పర్ఫామెన్స్ బ్రాండ్గా నిలిచేందుకు మేము ప్రయత్నిస్తున్నాం" అన్నారు అండర్డాగ్ అథ్లెటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్, భారతదేశపు ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్, అండర్ ఆర్మర్ లైసెన్సీ తుషార్ గోకుల్దాస్."నా శిక్షణ, పోటీల సమయంలో నా ఆటతీరు మెరుగుపరిచే అధిక-పనితీరు అందించే సాధనాలే కాకుండా, భవిష్యత్ తరం భారతీయ అథ్లెట్లకు స్ఫూర్తినిచ్చేలా నా ప్రయాణాన్ని తెలియజెప్పడంలో అండర్ ఆర్మర్ నాకు అండగా నిలవడం చాలా గొప్ప విషయం. ఏకాగ్రతతో ఉండండి, కష్టపడి పనిచేయండి, మీ కలలు సాకారం చేసేందుకు కృషి చేయండని నేను బలంగా నమ్మే సందేశాన్ని ఈ ప్రచారం ప్రతిధ్వనింపజేస్తుంది కాబట్టి దీంతో నాకు చక్కని అనుబంధం ఉంది" అన్నారు నీరజ్ చోప్రా.

## టాటా మోటార్స్ 'ఆటోమోటివ్ స్కిల్ ల్యాబ్స్' లో 4000 మంది యువతకు సాధికారత



ముంబై : టాటా మోటార్స్, నవోదయ విద్యాలయ సమితి సహకారంతో ప్రతిభను పెంపొందించడం మరియు ఆటోమోటివ్ పరిశ్రమ కోసం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని సృష్టించడంపై తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ జవహర్ నవోదయ విద్యాలయాల్లో అంకితమైన 'ఆటోమోటివ్ స్కిల్ ల్యాబ్లను' ఏర్పాటు చేసింది. . ఈ రోజు వరకు, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్లలో ఎంపిక చేసిన జెఎన్విలలో 25 ల్యాబ్లు, అవసరమైన సాధనాలతో పూర్తిగా అమర్చబడ్డాయి. ఈ ప్రత్యేకమైన పరిశ్రమ-విద్యాపరమైన ఉమ్మడి చొరవ ఏటా దాదాపు 4000 మంది విద్యార్థులను ఆచరణాత్మకమైన ఆటోమోటివ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేస్తుంది, 30% మంది విద్యార్థులు బాలికలుగా నమోదు చేసుకున్నారు. 'నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020'లో రూపొందించిన వృత్తి విద్యా కోర్సులకు అనుగుణంగా, టాటా మోటార్స్ 'ఆటోమోటివ్ స్కిల్ ల్యాబ్స్' సెకండరీ మరియు సీనియర్ సెకండరీ విద్యార్థులకు (9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్నారు) అవసరమైన విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలను అందించడంపై దృష్టి సారిస్తుంది. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, విద్యార్థులు టాటా మోటార్స్ మరియు ఎన్విఎస్నుండి జాయింట్ సర్టిఫికేట్లను అందుకుంటారు. పోస్ట్-స్కూలింగ్, విద్యార్థులు టాటా మోటార్స్ తయారీ సౌకర్యాలలో పూర్తి స్టైఫండ్ మరియు ఉద్యోగ శిక్షణతో సహా మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో డిప్లొమాను ఎంచుకోవచ్చు. ప్రత్యామ్నాయంగా, టాటా మోటార్స్లో కొనసాగడానికి ఆసక్తి ఉన్నవారు ఇంజినీరింగ్లోబి-టెక్ఎంపిక చేసిన ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ల సహకారంతో 3.5-సంవత్సరాల ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్-ఐదేళ్ల తర్వాత శాశ్వత ఉపాధిని పొందవచ్చు., టాటా మోటార్స్ సిఎస్ఆర్ హెడ్ వినోద్ కులకర్ణి మాట్లాడుతూ, "మా ఆటోమోటివ్ స్కిల్ ల్యాబ్స్ అభివృద్ధి చెందుతున్న ఆటోమోటివ్కు సంబంధించిన ఉపాధి నైపుణ్యాలతో వెనుకబడిన వర్గాల యువతకు సాధికారత కల్పిస్తుంది. భారతదేశంలో రంగం. ఇది 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి మరియు ఉపాధి అవకాశాలను పొందేందుకు మార్గాలను సృష్టిస్తుంది. 'స్కిల్ ఇండియా మిషన్'కు సహకరిస్తూ, ఈ కార్యక్రమం విద్యార్థులలో వినూత్న ఆలోచన, వ్యవస్థాపక స్ఫూర్తి, విశ్లేషణాత్మక ఆలోచన మరియు క్లిష్టమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను కలిగిస్తుంది. విక్షిత్ భారత్ ఏ2047 ద్వారా ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క ప్రాముఖ్యతకు దోహదపడే భావి నాయకులను శక్తివంతం చేయాలనే మా నిబద్ధతను బాలికల నుండి వచ్చిన ప్రతిస్పందన బలోపేతం చేసింది. యువత జీవితాలను సుసంపన్నం చేయడానికి మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి నిబద్ధతను నొక్కిచెప్పారు.

## వ్యవసాయం, సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన మరియు గ్రామీణ గృహాలకు
# బడ్జెట్ కేటాయింపులకు ఛాన్స్: కేర్‌ఎడ్జ్ రేటింగ్స్

ముంబై : కేర్‌ఎడ్జ్ రేటింగ్ల ప్రకారం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సంక్షేమ పథకాలు మరియు వ్యవసాయానికి అధిక కేటాయింపుల ద్వారా వినియోగానికి మద్దతు ఇవ్వడంపై కేంద్ర బడ్జెట్ దృష్టి పెడుతుంది. ప్రభుత్వం తన మధ్యంతర బడ్జెట్లోని క్యాపెక్స్ లక్ష్యాన్ని నిలుపుకునే అవకాశం ఉన్నందున క్యాపెక్స్పై దృష్టి కొనసాగుతుందని ఇది ఆశిస్తోంది.ఎఫ్వై 25కి రూ. 11.1 ట్రిలియన్ల వద్ద క్యాపెక్స్ లక్ష్యాన్ని ప్రభుత్వం నిలుపుకోవాలని అంచనా వేస్తోంది. ఎఫ్వై24లో మొత్తం పబ్లిక్ క్యాపెక్స్ 15.1% పెరిగింది. ప్రభుత్వం రూ. 500 బిలియన్ల వివిధ మూలధన రసీదుల (డివెస్ట్మెంట్తో సహా) ఎఫ్వై25 లక్ష్యానికి కట్టుబడి ఉండవచ్చని విశ్వసిస్తోంది. అయితే, ఈ లక్ష్యాన్ని సాధించడం అనేది ప్రభుత్వం పెద్ద-టికెట్ల ఉపసంహరణలను చేపట్టడంపై ఆధారపడి ఉంటుంది.ఆదాయానికి సంబంధించి, కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ %ఖీ%25లో స్థూల పన్ను రాబడి 11% పెరుగుతుందని అంచనా వేసింది, ఇది ప్రత్యక్ష పన్ను వసూళ్లలో బలమైన వృద్ధికి దారితీసిన బడ్జెట్ వృద్ధి 10.6% కంటే ఎక్కువ. మధ్యంతర బడ్జెట్ (దిరూ. 1.25 ట్రిలియన్ల పన్నుయేతర ఆదాయంతో పాటు పన్ను రాబడి నుండి దిరూ. 150 బిలియన్లు) అంచనాలతో పోల్చినప్పుడు మొత్తం రాబడి సేకరణలో మొత్తం రూ. 1.4 ట్రిలియన్లు పెరుగుతుందని అంచనా వేస్తోంది. పర్యవసానంగా, కేర్‌ఎడ్జ్ రేటింగ్లు %ఖీ%25లో బడ్జెట్ తెలియాదే 0.96 కంటే స్వల్పంగా 1.04 వద్ద పన్ను తేలికను ఆశించాయి. కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ ఎకనామిస్ట్ రజనీ సిన్హా మాట్లాడుతూ, "గత రెండు సంవత్సరాల్లో, మొత్తం వ్యయంలో రెవెన్యూ వ్యయం వాటా మహమ్మారి ముందు సగటు సగటు ది88% నుండి తగ్గింది. ఎఫ్వై25 రాబడి వ్యయం 6.8% పెరుగుతుందని మేము ఆశిస్తున్నాము, ఇది బడ్జెట్ వృద్ధి 4.6% కంటే ఎక్కువగా ఉంటుంది, దీని ఫలితంగా మధ్యంతర బడ్జెట్ అంచనాతో పోలిస్తే ది రూ. 750 బిలియన్లు అధిక కేటాయింపులు జరుగుతాయి. ప్రభుత్వం వ్యవసాయం, సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన మరియు గ్రామీణ గృహాలకు అధిక కేటాయింపులు చేయాలని భావిస్తున్నారు.

## అప్ స్కిల్లింగ్ కోర్సులకు విద్యార్థినుల నుంచి ఎక్కువ డిమాండ్

భారతదేశంలోని ప్రముఖ ఎడ్-టెక్ ప్లాట్ఫారమ్ ఫిజిక్స్ వాలా , తన ఫిజిక్స్ వాలా స్కిల్స్ ద్వారా అందించే తన అప్స్కిల్లింగ్ కోర్సులలో విద్యార్థినిల చేరికలో గణనీయమైన వృద్ధిని చూసింది. విద్యార్థినిల భాగస్వామ్యం 2023లో 20% నుంచి 2024లో 35%కి పెరిగింది. కోర్సుల ద్వారా అందిస్తున్న విద్య నాణ్యతపై అవగాహన పెరగడం, వారి కెరీర్ అభివృద్ధిపై నైపుణ్యం పెంచే కోర్సులు సానుకూల ప్రభావం చూపడం ఈ వృద్ధికి కారణమని చెప్పవచ్చు.సగటున, ఫిజిక్స్ వాలా స్కిల్స్ కోర్సుకు 2,800 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకుంటుండగా, అందులో 980 మంది విద్యార్థినిలు ఉన్నారు. విద్యార్థినిలలో మొదటి ఐదు కోర్సులు డేటా అనలిటిక్స్, యుఐ/యుఎక్స్ డిజైన్, డెవలపింగ్ ఆపరేషన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, బీఎఫ్ఎస్ఐ మరియు ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ ఉన్నాయి. డేటా అనలిటిక్స్ అత్యంత ప్రజాదరణ పొందగా, 48% మంది విద్యార్థినిలు ఈ కోర్సును ఎంచుకున్నారు. తర్వాత డెవలపింగ్ ఆపరేషన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ 41%, మరియు బీఎఫ్ఎస్ఐ కోర్సు 36%ను ఎంచుకున్నారు. అలాగే 23-28 ఏళ్ల వయస్సు ఉన్న విద్యార్థినిలు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ఎంచుకుంటున్నారు. ఇది ముఖ్యంగా టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో వారి ఉపాధిని గణనీయంగా పెంచుతోంది. ఈ ప్రోత్సాహకరమైన ధోరణిపై ఫిజిక్స్ వాలా స్కిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్, ఆశిష్ శర్మ మాట్లాడుతూ, "ఉపాధికి సంబంధించి నైపుణ్యం మార్కెట్లో గణనీయమైన అంతరాలు ఉన్నాయి. హార్డ్ స్కిల్ మరియు సాఫ్ట్ స్కిల్ గ్యాప్ల నుంచి న్యూ-ఏజ్ టెక్ డిస్కనెక్ట్ల వరకు మరియు ప్రాక్టికల్ స్కిల్స్ అందించే డిగ్రీలపై సంప్రదాయ దృష్టి కోణం ఉంది. ఈ అంతరాలను తగ్గించే లక్ష్యంతో మేము ఫిజిక్స్ వాలా స్కిల్స్ను ప్రారంభించి, ప్రతి ఒక్కరికీ నైపుణ్యం పెంచే కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చి, అధునాతన, నైపుణ్యాల ఆధారిత కోర్సులను ఎంచుకునే విద్యార్థినిల పెరుగుదల విద్య ప్రజాస్వామ్యీకరణ పట్ల మా నిబద్ధతను హైలైట్ చేస్తుంది. నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి ప్రజాస్వామికీకరణ ప్రభావాన్ని చూసేందుకు మేము సంతోషిస్తున్నాము. వారి కెరీర్ అవకాశాలను మెరుగుపర్చడానికి మరింత మంది విద్యార్థినిలను శక్తివంతం చేస్తున్నాము" అని వివరించారు.గత ఏడాది ఫిజిక్స్ వాలా నైపుణ్యాలు విద్యార్థుల ఉపాధిని గణనీయంగా మెరుగుపరచగా, 12,000 కన్నా ఎక్కువ మంది అభ్యాసకులు తమ కెరీర్లను అభివృద్ధి చేసుకున్నారు. అలాగే 3,000 మంది కళాశాల విద్యార్థులు ప్లేస్మెంట్లను పొందారు మరియు 9,000 కన్నా ఎక్కువ మంది గ్రాడ్యుయేట్లు మరియు వర్కింగ్ ప్రొఫెషనల్లు వారి మొదటి ఉద్యోగాలను పొందారు లేదా వేతన పెంపును పొందారు. అదనంగా, ఉబర్, ఆరకిల్, అడోబే, ఫ్లిప్కార్ట్, పేటీఎం మరియు పలు బహుళజాతి బ్యాంకుల వంటి అగ్రశ్రేణి కంపెనీలు 180 మంది ఉద్యోగినిలను నియమించుకున్నారు.

## బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్‌ను అరికట్టడంపై సమగ్ర నివేదిక

న్యూఢిల్లీ : ప్రముఖ టెక్-పాలసీ థింక్ ట్యాంక్ అయిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్తో పాటు రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం కింద పనిచేస్తున్న సెక్యూరిటీ అండ్ సైంటిఫిక్ టెక్నికల్ రీసెర్చ్ అసోసియేషన్ (శాస్త్ర) "భారత్లో బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్ను అరికట్టడం" పేరుతో ఒక సమగ్ర నివేదికను విడుదల చేసింది: జాతీయ భద్రత అవసరం." ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖులు, ఐక్యరాజ్యసమితి, పరిశోధనా సంస్థలు మరియు సలహా బృందాలు పాల్గొన్న ఇటీవల జరిగిన రౌండ్టేబుల్ చర్చలో ఈ నివేదిక సమర్పించబడింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్, ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ డైరెక్టర్ మరియు సాస్త్ర మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ నిధీష్ భట్నాగర్ మాట్లాడుతూ, అక్రమ బెట్టింగ్ మరియు జూదం యొక్క క్లిష్టమైన స్వభావాన్ని నొక్కి చెప్పారు. "ఈ కార్యకలాపాలు కేవలం వినోదం మాత్రమే కాదుబీ మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్ మరియు వ్యవస్థీకృత నేరాలతో సహా అనేక అక్రమ కార్యకలాపాలకు ఇవి వాహకాలు. ప్రస్తుత న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఉపయోగించుకోవడం ద్వారా ఇటువంటి సంస్థలు జాతీయ భద్రతకు పెద్ద ముప్పును కలిగిస్తాయి. మా చట్టపరమైన ఫ్రేమ్వర్కును సవరించడం అటువంటి కార్యకలాపాలను అరికట్టడానికి తగిన చట్టాలతో సహా కేంద్రీకృత ప్రతిస్పందన మరియు అమలు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మా సిస్టమ్లను కాపాడుకోవడంలో కీలకం." అని అన్నారు.ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కనిష్క్ గౌర్, మాట్లాడుతూ, "చట్టవిరుద్ధమైన బెట్టింగ్ మరియు జూదం ప్లాట్ఫారమ్ల వల్ల కలిగే చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు మరియు వినియోగదారులకు హాని కలిగించే విషయంలో భారత ప్రభుత్వం యొక్క భాగాన సమిష్టి కృషి అవసరం. నివేదికలోని సిఫార్సులు జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. ఈ ప్లాట్ఫారమ్లచే అమలు చేయబడిన అభ్యాసాల నుండి ఉత్పన్నమయ్యే జాతీయ భద్రతా ప్రమాదాలను పరిష్కరించడానికి, ఇది శ్రద్ధతో కొనసాగుతుంది. భారతదేశంలో చట్టవిరుద్ధమైన బెట్టింగ్ మరియు జూద కార్యకలాపాలను అరికట్టడానికి ప్రయాణం అనేది ఒక బహుముఖ సవాలు, దీనికి వివిధ వాటాదారుల నుండి సమన్వయ మరియు నిరంతర కృషి అవసరం. ఈ కార్యకలాపాలు మన దేశం యొక్క ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయడమే కాకుండా జాతీయ భద్రత మరియు పౌరుల శ్రేయస్సుకు ముప్పు కలిగిస్తాయి కాబట్టి వాటాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నివేదికలో పేర్కొన్న సిఫార్సులు భారతదేశంలో అక్రమ బెట్టింగ్ మరియు జూదాన్ని ఎదుర్కోవడానికి సమగ్రమైన మరియు సమన్వయ విధానాన్ని రూపొందించడానికి రూపొందించబడ్డాయి. పటిష్టమైన నియంత్రణ ఫ్రేమ్వర్కు ఏర్పాటు చేయడం ద్వారా, అమలు విధానాలను మెరుగుపరచడం మరియు అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం ద్వారా, మేము ఈ కార్యకలాపాల ద్వారా ఎదురయ్యే బహుముఖ సవాళ్లను పరిష్కరించగలము.

## ఆడి ఇండియా నుంచి ఆడి క్యూ5 బోల్డ్ విడుదల



ముంబై : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి రాబోయే పండుగ సీజన్ కోసం ఆడి క్యూ5 బోల్డ్ ఎడిషన్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆడి క్యూ5 బోల్డ్ ఎడిషన్ సాటిలేని లగ్జరీ, ఆకట్టుకునే పనితీరు మరియు బోల్డ్ స్టైలింగ్ల యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని సూచిస్తుంది. ధర నిర్ణయించబడింది.రూ 72,30,000, ఆడి క్యూ 5 బోల్డ్ ఎడిషన్ ఆఫర్లో పరిమిత యూనిట్లను కలిగి ఉంది మరియు ఐదు అద్భుతమైన బాహ్య రంగుల ఎంపికలో అందుబాటులో ఉంది - గ్లేసియర్ వైట్, నవర్రా బ్లూ, మైథోస్ బ్లాక్, డిస్ట్రిక్ట్ గ్రీన్ మరియు మాన్హాటన్ గ్రే.ఆడి ఇండియా హెడ్ మిస్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, "ఈ రోజు కస్టమర్లు ప్రత్యేకతను కోరుకుంటున్నారు మరియు ఈ ప్రత్యేకమైన, బోల్డ్ ఎడిషన్తో, వారు అనుకూలీకరణ మరియు ఫీచర్ల యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని పొందుతారు. ఆడి క్యూ5 ఎల్లప్పుడూ మా బెస్ట్ సెల్లర్ మోడల్లలో ఒకటిగా ఉంది మరియు ఈ కొత్త బోల్డ్ ఎడిషన్ మరింత మంది కొనుగోలుదారులను మరియు బ్రాండ్ అభిమానులను మాత్రమే ఆకర్షిస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## 1,200+ నగరాలకు బీమా సదుపాయాలను విస్తరించిన పీబీ పార్ట్‌నర్స్

పాలసీబజార్ పీఓఎస్పీ విభాగం పీబీ పార్ట్నర్స్, గత 3 ఏళ్లుగా అంకితమైన ఆఫ్లైన్ సేవలతో ఏజెంట్ భాగస్వాములు మరియు వినియోగదారుల జీవితాలపై తన ప్రభావాన్ని ప్రతిబింబిస్తూ, 3వ వార్షికోత్సవాన్ని సగర్వంగా ఆచరించుకుంటోంది. పీబీ పార్ట్నర్స్ గత 3 ఏళ్లలో గణనీయ మైలురాళ్లను నెలకొల్పింది. తన 1.2 లక్షల మంది సర్టిఫైడ్ భాగస్వాములతో బలమైన నెట్వర్కు ఏర్పాటు చేసుకుని, 18,000ం పిన్ కోడ్లకు సేవలు అందిస్తూ, దేశవ్యాప్తంగా 1,200ం నగరాల్లో పని చేస్తోంది. పాలసీ జారీ నుంచి క్లెయిమ్ సెటిల్మెంట్ వరకు అంతరాయం లేని ఆఫ్లైన్ సేవల అందుబాటును ఈ నెట్వర్క్ నిర్ధారిస్తుంది. ముఖ్యంగా టైర్-2 మరియు టైర్-3 నగరాల్లో గణనీయమైన వ్యాపార వృద్ధిని పెంచుతూ, బీమా కవరేజీని విస్తరిస్తుంది. పీబీ పార్ట్నర్స్ 16 కన్నా ఎక్కువ నగరాల్లోని అత్యుత్తమ శ్రేణి ఎక్స్పీరియన్స్ సెంటర్ల నుంచి పనిచేస్తూ, డిజిటల్ పరిష్కారాలు అందుబాటులో లేని చిన్న నగరాలు, పట్టణాలలో (టైర్ 2 మరియు టైర్ 3) జనాభాకు సమగ్ర బీమా పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉంది. ఈ వ్యూహాత్మక విధానానికి 1400ం కన్నా ఎక్కువ రిలేషన్షిప్ మేనేజర్ల దృఢమైన సేల్స్ ఫోర్స్ మద్దతునిస్తుంది. వీరు మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో తగిన బీమా భద్రతా వలయాన్ని నిర్ధారించేందుకు ఏజెంట్ భాగస్వాములతో కలిసి పని చేస్తారు.పీబీ ఫిన్టెక్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బ్వీర్ సింగ్ మాట్లాడుతూ "పీబీ పార్ట్నర్స్ మెట్రోలను దాటి భారత్కు ఆఫ్లైన్ మోడ్ ద్వారా బీమా సేవలను అందించేందుకు నెలకొల్పాము. మేము చిన్న నగరాలు, (టైర్-3)లతో పాటు వెలుపలి నుంచి దాదాపు 50% వ్యాపారాన్ని చేస్తుండడంతో, ఇప్పుడు ఆ ప్రాంతాలలో బీమాను అందుబాటులోకి తీసుకువస్తున్నాము. మేము 6 మిలియన్లకు పైగా సంతోషకరమైన వినియోగదారులకు సేవలందిస్తూ, బీమాతో బలమైన భద్రతా వలయాన్ని నిర్మించాము. పీబీ పార్ట్నర్స్ పాలసీబజార్ డిజిటల్ ఉనికిని విజయవంతంగా భర్తీ చేస్తూ, దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడంలో మా ప్రయత్నాలు విశేషమైన పురోగతిని కూడా చూపించాయి. ఈ స్వల్ప వ్యవధిలో మేము సాధించిన వృద్ధి, ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత పట్ల పీబీ పార్ట్నర్స్ నిబద్ధతను ప్రదర్శిస్తుంది" అని వివరించారు.

## పంట బీమాకు క్షేమ విస్తృత శ్రేణి సాంకేతికత

హైదరాబాద్ : క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ తమ యాజమాన్య క్షేమ ప్లాట్ఫారమ్ కు నవీకరించబడిన వెర్షన్ ను అందిస్తోంది. తద్వారా ఈ ఖరీఫ్ సీజన్ కోసం తమ పంట బీమా ఉత్పత్తి అయిన 'సుకృతి'ని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేస్తుంది 'ప్రకృతి'తో పాటు. ఈ ఆధునీకరణలు మరింత సామర్థ్యాన్ని తీసుకురావటంతో పాటుగా తమ ఖరీఫ్ పంటను ప్రమాదాల నుండి రక్షించుకోవాలని చూస్తున్న భారతదేశంలోని కోట్లాది మంది రైతులకు సేవా డెలివరీని మెరుగుపరుస్తాయి. ఈ ఖరీఫ్ లో పంట భీమా ప్రీమియం ఎకరానికి రెండు ప్రమాదాల వరకు సరసమైన ప్రారంభ ధర రూ.499/-గా ఉంటుంది.రైతు తమ పంటకు బీమాను కేవలం కొద్ది నిమిషాల్లోనే కొనుగోలు చేసేందుకు ఈ యాప్ సహాయం చేస్తుంది. రైతు తమ పొలం స్థానం, పంట, ప్రమాదాలు మరియు విత్తే సమయంలను ఎంచుకోవడానికి సహాయం చేస్తుంది, ఇది వారి నిర్దిష్ట పొలానికి అనుకూలీకరించిన ధరను అందించడానికి ఉపయోగించబడుతుంది. క్షేమ యొక్క డైనమిక్ ప్రైసింగ్ అల్గారిథమ్ అనుకూలీకరించిన ధరను అందించడానికి ముందు సంబంధిత ప్రమాదాన్ని 127 వాతావరణ మండలాలతో సరి పోల్చి అందిస్తుంది. కొత్త యాప్ అప్డేట్లపై క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ మరియు టెక్నాలజీ అడ్వైజర్ రాజేష్నాని దాసరి మాట్లాడుతూ, "క్షేమ ఎల్లప్పుడూ రైతులకు ఉత్తమమైన పంట బీమా పరిష్కారాలను, అత్యంత సరసమైన ధరలో అందించటానికి ప్రయత్నిస్తుంది. తద్వారా తీవ్రమైన ప్రతికూల వాతావరణ సంఘటనల సమయంలో ఆదాయ నష్టాల నుండి రక్షించడానికి ప్రయత్నిస్తోంది.

REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
Repco Home Finance
ఖమ్మం బ్రాంచ్ : 1వ అంతస్తు, కె ఆర్ ప్లాజా, నెం. 4-2-658/3, ప్లాట్ నెం. 9. నెం. 118, మమతా హాస్పిటల్ రోడ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పైన, ఖమ్మం, తెలంగాణ - 507 002
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద ప్రదానం చేయబడిన అధికారాలను అమలు చేయడంలో కింద సంతకం చేసిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) నియమాల 9వ నిబంధనతో చదవండి. , 2002 రుణగ్రహీతను పిలుస్తూ 06-02-2024 తేదీన ఒక డిమాండ్ నోటీసు జారీ చేసింది: రుణగ్రహీత: శ్రీ రామారపు రమేష్, S/o. రామారపు రాజయ్య, ఇం.నం.35-3-1316,గోపాల్‌పూర్, కల్లుమండ్ల దగ్గర, హనుమకొండ, వరంగల్ ం 506170. ఇంకా ఇక్కడ: ఇం.నం.3-101, మాణిక్యపూర్, కరీంనగర్ తెలంగాణ 505497. అలాగే ఇక్కడ: టెరిటరీ మేనేజర్, ఎమ్‌క్యూర్ ఫార్మాసికల్ ఫార్మాసిటీ HQ, వరంగల్ - 507 001. సహ-రుణగ్రహీత: శ్రీమతి నగునూరి సుమలత, W/o. R రమేష్, ఇం.నం.35-3-1316, గోపాల్‌పూర్, కల్లుమండ్ల దగ్గర, హనుమకొండ., వరంగల్ - 506170. అలాగే వద్ద: ఇం.నం.3-101, మాణిక్యపూర్, కరీంనగర్ తెలంగాణ 505497. హామీదారు : శ్రీ బండి శ్రీకాంత్, S/o B. లింగయ్య, ఇం.నం.11-10-719/4/2, బృందావనం ఖమ్మం, 507 002. అలాగే ఇక్కడ: జూనియర్ యాడ్ ఆఫీసర్, తెలంగాణా పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఖమ్మం - 507 002. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని రుణ ఖాతా నంబర్ 2201890000519 ద్వారా తిరిగి చెల్లించాలని 06-02-2024 నుండి తదుపరి వడ్డీతో పాటు రూ.11,29,533/- మరియు పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఇతర ఖర్చులతో చెల్లించాలని నోటీసులో పేర్కొనడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన అధికారాలను ఉపయోగించి ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ప్రదానం చేయబడింది, ఈ జులై 11, 2024 నాడు పేర్కొన్న నియమాలలోని 8వ నిబంధనతో చదవబడింది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, K. R. ప్లాజా, నెం: 4-2-658/3, ప్లాట్ నెం. 9, Sy నెం: 118, మమతా హాస్పిటల్ రోడ్, ఇండియన్ ఓవర్సీస్ పైన, తెలంగాణ - 507 002 లోన్ ఖాతా నంబర్ 2201890000519 ద్వారా రూ.11,80,442/- మొత్తానికి 08.07-2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని అందిస్తున్నాము, దీని ప్రకారం, సురక్షిత రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షితమైన ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా సురక్షిత రుణదాత మీరు టెండర్ చేస్తారు.

ఆస్తి వివరణ: 222.22 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న స్థలం, Sy.నెం.9A1/A, 9A2/A, 9B2, 9B1 (గుర్రాలపాడు GP ప్రకారం) లోపల మరియు వెలుపల ప్లాట్ నెం.68ని చూడండి. 9/3, 9/4, 9/5, 9/6, 9/7, 9/8 (R.D.O ఖమ్మం జారీ చేసిన ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ ప్రకారం) ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, గుర్రాలపాడులో ఉంది. తూర్పు సరిహద్దు: ప్లాట్ నెం. 81, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 69లో కొంత భాగం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.

తేది : 11-07-2024
అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# రైతులకు మంత్రి తుమ్మల గుడ్‌న్యూస్

● ఎల్లుండి వారి ఖాతాల్లో నగదు జమ ● 18న రూ. 1 లక్ష వరకు రుణమాఫీ చేస్తామన్న మంత్రి ● 30 లక్షల మంది రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమని వెల్లడి ● గోల్డ్ లోన్ తీసుకున్న రైతులకు పాస్ బుక్ ఉంటే రుణమాఫీ చేస్తామన్న మంత్రి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతులకు శుభవార్త చెప్పారు. ఎల్లుండి రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేస్తామని తెలిపారు. ఈ నెల 18న రూ.1 లక్ష వరకు ఉన్న వారికి రుణమాఫీ చేస్తామన్నారు. రైతుల ఖాతాల్లో ఈ నెల 18న రూ.6 వేల కోట్లకు పైగా జమ చేస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా 30 లక్షల మంది రుణ మాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉన్నట్లే పాత పద్ధతిలో రుణమాఫీ చేయబోతున్నామన్నారు. గతం కంటే భిన్నంగా రుణమాఫీ చేయబోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పుడు రైతు వడ్డీలకే అది సరిపోయిందని విమర్శించారు. కుటుంబ నిర్ధారణ చేయాలంటే రేషన్ కార్డు డేటా అవసరమన్నారు. 60 లక్షల మంది ఖాతాదారుల్లో 6 లక్షల మందికి రేషన్ కార్డులు లేవని, రేషన్ కార్డులు లేని కుటుంబాల దగ్గరకు అధికారులు వెళ్లి నిర్ధారణ చేస్తారన్నారు. 39 లక్షల కుటుంబాలు ఇప్పటి వరకు పంట రుణాలను తీసుకున్నట్లు చెప్పారు.





## ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేయాలి

● పాలనలో కలెక్టర్లది కీలక బాధ్యత ● తెలంగాణ సంస్కృతిలో కలెక్టర్లు భాగస్వామ్యం కావాలి
● క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పర్యటించాలి ● పాలనపై ప్రజల్లో విశ్వాసం కలిగించాలి
● పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలి ● ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలి
● రుణమాఫికి రేషన్ కార్డ్ నిబంధనపై సీఎం రేవంత్ క్లారిటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రుణమాఫీకి రేషన్కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. పాస్బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ. 2 లక్షల రుణమాఫీ ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్కార్డు నిబంధన పెట్టామని చెప్పారు. పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్లతో ఇది రెండో సమావేశమని, ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని సీఎం గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి వారధులు సారథులు మీరేనని అన్నారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని, రాజకీయ ఒత్తిళ్లు, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామని తెలిపారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని సీఎం అన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను చివరి లబ్ధిదారుల వరకు చేరవేసే కీలక బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కలెక్టర్లు ఏ జిల్లాలో పని చేసినా అక్కడి జిల్లా ప్రజల మదిలో చెరగని ముద్ర వేయాలని, తాము పని చేసే ప్రాంత ప్రజలందరి అభిమానాన్ని అందుకునేలా పని చేయాలని సీఎం అన్నారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం టీచర్లకు ప్రమోషన్లతో పాటు బదిలీలు చేసిందని, కొన్నిచోట్ల టీచర్లు బదిలీపై వెళుతుంటే విద్యార్థులు సొంత కుటుంబసభ్యుడిలా స్పందించారు. వాళ్లకు అడ్డుపడి కన్నీళ్లు పెట్టుకున్న సంఘటనలు మీడియాలో చూసినట్లు సీఎం చెప్పారు. జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితీరు ఉండాలని అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు కలెక్టర్ను బదిలీ చేయకుండా అడ్డుకునేంత అనుబంధాన్ని సంపాదించుకోవాలని ఉదాహరణగా చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు తెలంగాణలో పని చేస్తున్నారని, విధి నిర్వహణలో భాగంగా ఇక్కడి భాష నేర్చుకుంటే సరిపోదని, భాషతో పాటు తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కలెక్టర్లకు సూచించారు. తెలంగాణను తమ సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలని, ఇక్కడి ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఒక శంకరన్, ఒక శ్రీధరన్లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా ఐఏఎస్లు పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని.. కేవలం ఏసీ గదులకే పరిమితమైతే ఎలాంటి సంతృప్తి ఉండదని అన్నారు. తాము చేపట్టే ప్రతి పని.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ఉండాలని సీఎం రేవంత్ వివరించారు.

జిల్లా కలెక్టర్లు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి పేద విద్యార్థిపై ప్రభుత్వం ప్రతి నెలా రూ. 85వేలు ఖర్చు పెడుతుందని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు పిల్లల భవిష్యత్తును నిర్దేశించే విద్యా వ్యవస్థను సమర్థంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. అందుకే ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజలతో మాట్లాడాలని, అక్కడికక్కడ పరిష్కారమయ్యే చిన్న చిన్న పనులను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్ కలెక్టర్లకు సూచించారు. గతంలో పది పెద్ద జిల్లాలుండేవి. అప్పుడు పది మంది కలెక్టర్లే ఈ రాష్ట్రాన్ని అద్భుతంగా నడిపించారు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు జిల్లాల పరిధి, జనాభా తగ్గిపోయింది. అప్పటితో పోలిస్తే కలెక్టర్ల అధికారాలు, బాధ్యతల్లో తేడా ఏమీ లేదు. అప్పుడు పది మంది చేసిన పనిని ఇప్పుడు 33 మంది కలెక్టర్లు కలిసికట్టుగా ఎందుకు చేయలేరు..? ఎవరికివారుగా మీ ఆలోచనలు, మీ పనితీరును సమర్థతను చాటుకోవాలి. ఇది ప్రజా ప్రభుత్వం. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో ప్రజలకు విశ్వాసం కల్పించే బాధ్యత మీదే... అని సీఎం కలెక్టర్లకు మార్గదర్శనం చేశారు. కలెక్టరేట్లలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో సమస్యలు పరిష్కారమైతే, హైదరాబాద్లో ప్రజాభవన్కు వచ్చే అర్జీల సంఖ్య తగ్గిపోతుందని, అదే మీ పనితీరుకు అద్దం పడుతుందని సీఎం అన్నారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనేది ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్ పునరుద్ఘాటించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహజ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులై వరికైనా ఈ పథకం వర్తించకపోతే.. తమ ఆధార్, రేషన్ కార్డు, లేదా గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ సర్వీసు నెంబర్లు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలు పని చేసేలా చూడాలని, అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటివరకు గృహజ్యోతికి 5.89 లక్షల మంది, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి 3.32 లక్షల మంది సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వివరించారు. పెండింగ్లో ఉన్న ధరణి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి మార్చి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇప్పటికే ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించిందని, కొత్తగా 1,15,308 దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అధికారులు తిరస్కరణకు కారణాన్నికూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని గడువు నిర్ణయించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం ప్రకటించారు.



## సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త జడ్జిలు

● నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి



డిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. వీరిద్దరి నియామకానికి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీరి నియామకంపై రాష్ట్రపతి తాజాగా వెలువరించిన ఉత్తర్వులతో సుప్రీంకోర్టులో మొత్తం జడ్జిల సంఖ్య 34కు పెరిగింది. జస్టిస్ ఎన్.కోటీశ్వర్సింగ్ మణిపూర్ నుంచి సుర్వోన్నత న్యాయస్థానం జడ్జిగా నియమితులైన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయన జమ్మూకశ్మీర్, లద్దాఖ్లలో చీఫ్ జస్టిస్గా ఉన్నారు. ప్రస్తుతం మద్రాస్ హైకోర్టు తాత్కాలిక హైకోర్టు చీఫ్ జస్టిస్గా కొనసాగుతున్న జస్టిస్ మహదేవన్ చెన్నైకి చెందినవారు. మద్రాస్ లా కాలేజీ పూర్వ విద్యార్థి. న్యాయవాదిగా ఆయన 9వేలకు పైగా కేసులకు హాజరయ్యారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున, కేంద్ర ప్రభుత్వం తరఫున మద్రాస్ హైకోర్టులో పలు కేసులు వాదించిన ఆయన.. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్గా పదోన్నతి పొందారు.

## 200 మందికి పైగా మాజీ ఎంపీలకు నోటీసులు


బంగ్లాలను ఖాళీ చేయాలన్న పార్లమెంటు హౌస్ కమిటీ



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ప్రస్తుతం ఓ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. 200 మందికిపైగా ఎంపీలకు నోటీసులు వెళ్లాయంటా. ఇందుకు సంబంధించి పలు జాతీయ వార్తా కథనాల్లో వెల్లడవుతుంది. ఇంతమందికి ఒకేసారి నోటీసులు వెళ్లడం ఇదే మొదటిసారి అంటూ అందులో పేర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎంపీలుగా ఎన్నికైన వారికి దేశ రాజధాని ఢిల్లీలో బంగ్లాలను కేటాయిస్తారు. గత పార్లమెంటు సభ్యులకు కూడా బంగ్లాలు కేటాయించారు. అయితే, ఇటీవలే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పలువురు ఓటమి చెందారు. ఆ ఓటమి చెందిన ఎంపీలు గతంలో వారికి కేటాయించిన బంగ్లాలను ఇంకా ఖాళీ చేయలేదంటా. ఈ క్రమంలో 200 మందికి పైగా మాజీ పార్లమెంటు సభ్యులకు పార్లమెంటు హౌస్ కమిటీ నోటీసులు జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. వెంటనే ఖాళీ చేయాలని వారికి సూచించినట్లు తెలుస్తోంది. కాగా, ఇటీవలే ఎన్నికైన ఎంపీలకు, పలువురు మంత్రులకు ఇప్పటివరకు కూడా బంగ్లాలను కేటాయించలేదంటూ కూడా ఆ వార్తల్లో పేర్కొంటున్నారు. వారు ఖాళీ చేయకపోవడంతోనే బంగ్లాలు లేక వారికి కేటాయించలేదని, ఈ నేపథ్యంలోనే వారిని వెంటనే ఖాళీ చేయాల్సిందిగా నోటీసులు జారీ చేశారంటూ ఆ వార్తా కథనాలు తెలియజేస్తున్నాయి. ఒకవేళ మీరు ఖాళీ చేయకపోతే సిబ్బంది వచ్చి బలవంతంగా ఖాళీ చేయాల్సి వస్తుంది అంటూ అందులో చెప్పారంటా.

## తెలంగాణ, ఏపీ తాగునీటి కోసం చెరి 9 టీఎంసీలు

● కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నీటివిడుదల ఉత్తర్వులు జారీ
● త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఆదేశాలు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం కేఆర్ఎంబీ నీటివిడుదల ఉత్తర్వులు జారీ చేసింది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు నీటి విడుదలకు ఉత్తర్వులు వెలువరించింది. శ్రీశైలం నుంచి పవర్హౌస్ ద్వారానే నీరు విడుదల చేయాలని కేఆర్ఎంబీ పేర్కొంది. రేపటి నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతి ఇవ్వనుంది. తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది. తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాలన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తులపై కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు వెలువరించింది. తాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ నుంచి ఐదు టీఎంసీల నీరు విడుదల చేయాలని ఏపీ గతంలో కోరింది. ఆ ప్రతిపాదన నేపథ్యంలో సోమవారం హైదరాబాద్లో బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయిపురే, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి అవసరాల కోసం సాగర్ నుంచి ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ గతంలో బోర్డును కోరింది. ఆ ప్రతిపాదనపై త్రిసభ్య కమిటీ సమావేశంలో చర్చించారు. అందుబాటులో ఉన్న జలాలు, ఎగువ నుంచి ప్రవాహం వచ్చే అవకాశం, తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఎగువ నుంచి ఇప్పటికి ప్రవాహాలు రాకపోయినా, కర్ణాటకలో ఆల్మట్టి, నారాయణపూర్లో ఉన్న నీటిమట్టం, వస్తున్న ప్రవాహాన్ని చూస్తే పరిస్థితి ఆశాజనకంగానే ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డట్లు తెలిసింది. సాగర్లో ప్రస్తుతం ఉన్న నిల్వలను పరిగణలోకి తీసుకొని తాగునీటి కోసం నీరు విడుదల చేయాలని నారాయణరెడ్డి కోరారు. తమకు కూడా హైదరాబాద్, సహా జిల్లాల్లో తాగునీటి అవసరాలు ఉన్నాయని, నీరు విడుదల చేయాలని తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్ కోరారు. రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న కృష్ణానదీ యాజమాన్య బోర్డు శ్రీశైలం, సాగర్లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణ, ఏపీకి కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు 5.414, ఏపీకి 4.500 టీఎంసీల నీరు కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్హౌస్ ద్వారానే నీరు విడుదల చేయాలని కేఆర్ఎంబీ పేర్కొంది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలి

● సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్‌కు చదివి వినిపించామని వెల్లడి
● పార్టీ ఫిరాయించేవారిపై వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉందన్న కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు, పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ నేతల బృందం ఫిర్యాదు చేసింది. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ తరఫున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని ఫిరాయింపులపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ దృష్టికి తీసుకొచ్చామని చెప్పారు. పార్టీ ఫిరాయింపులపై వచ్చిన ఫిర్యాదులపై 3 నెలల్లో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అసెంబ్లీ స్పీకర్ కు చదివి వినిపించానని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ న్యాయ్ పత్ర అంటూ మేనిఫెస్టో విడుదల చేసిందని ఫార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని అందులో స్పష్టంగా పేర్కొందని కేటీఆర్ తెలిపారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే ఆ పార్టీ కొట్లాడుతోందని కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ రూ. 50 కోట్లకు కొంటోందని సీఎం సిద్ధరామయ్య ఆరోపిస్తున్నారని చెప్పారు. గోవాలో పార్టీ అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చే సందర్భంగా వారితో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ మారబోమని ప్రమాణం చేయించారని గుర్తు చేశారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని స్పీకర్ ను కోరామని చెప్పారు.



## ఇలాంటి నిబంధనలు పెట్టకుండా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ నిబంధనలు పెట్టి రైతులను మాకు తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో మొట్టమొదటి సారిగా కిసాన్ సమ్మాన్ నిధి అమలు చేస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటలకు ఎంఎస్ పి రెట్టింపైంది. వరదలు, అకాల వర్షాలు, కీటకాలతో అనేక రకాలుగా పంట నష్టం జరుగుతున్నా భరిస్తూ రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులకు ఎటువంటి నిబంధనలు లేకుండా రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డదారులు తొక్కి అధికారంలోకి రావాలనుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 66 రకాల హామీలు, 420 రకాల పనుల గురించి అమలుకు నోచుకోని హామీలు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన బహిరంగ సభల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నాయకులు రైతు పాలసీ, యువ పాలసీ, విద్యార్థి పాలసీ, నిరుద్యోగ యువత పాలసీ పేరుతో డిక్లరేషన్లు ప్రకటించారు. రైతులకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అమలుకు కాంగ్రెస్ సర్కారు జారీ చేసిన నియమనిబంధనలే రైతుకు ఉరితాళ్లు. కాంగ్రెస్ సర్కారు నియమనిబంధనల పేరిట రైతులను మరోసారి వంచిస్తోంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగానే కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు మరోసారి మోసానికి గురవుతున్నారు. రైతు రుణ మాఫీకి తెల్లరేషన్ కార్డు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నడు. తెలంగాణలో ప్రజలు తెల్లరేషన్ కార్డులివ్వక పదేళ్లు అవుతోందని మీరే చెప్పారు. మరి రేషన్ కార్డు లేనివారి పరిస్థితి ఏంటి? రాష్ట్రంలో రైతు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న 69 లక్షల మందికి నిరాశే ఎదురైంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సింగరేణి కార్మికులకు రేషన్ కార్డులు ఉండవు. దీంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టి రేషన్ కార్డు లేనివారికి రైతు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోంది. డిసెంబర్ 9 సోనియమ్మ పుట్టిన రోజున రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీ కాంగ్రెస్ దేవత సాక్షిగా.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హిందూ దేవుళ్ల సాక్షిగా రైతులకు వాగ్దానం చేశారు. భద్రాచలం రాములవారు, యాదాద్రి లక్ష్మీనృసింహ స్వామి, జోగులాంబ అమ్మవార్ల మీద ప్రమాణం చేసి మరీ చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా రూ. 34 వేల కోట్లతో రుణమాఫీ ఒకేదఫాలో చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మాటతప్పి రైతులను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ఒకేదఫాలో రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం 567 రైతులను నమ్మించి గొంతు కోసింది

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలలు కాలయాపన చేసి రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీ విషయంలో రేవంత్ సర్కారు జారీ చేసిన జీవో నెంబర్ 567 రైతులను నమ్మించి గొంతు కోసే విధంగా ఉన్నదని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో జారీచేసిన మార్గదర్శకాల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన అవి మార్గదర్శకాలు కావని దుర్మార్గ దర్శకాలని మండిపడ్డారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు షరతుల పేరుతో రైతులను మోసం చేస్తే బిజెపి కిసాన్ మోర్చా ఉపేక్షించదని ఆయన స్పష్టం చేశారు. వరంగల్ డిక్లరేషన్ పేరిట మీరు రైతులకు ఇచ్చిన హామీలను తుక్కుగూడ బహిరంగ సభలో మీ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వాగ్దానాల నుండి పారిపోతున్నారా అనే శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు అనే శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు ప్రభుత్వం జారీచేసిన జీవో కు మంత్రులు మాట్లాడేదానికి పొంతన లేకుండా ఉందని ఆరోగ్య భద్రత కార్డు ప్రామాణికమని జీవో చెవుతుంటే కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్ కార్డు అని మంత్రులు మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

2018కి పూర్వం బకాయిలను పరిగణలోకి తీసుకోమని రీ షెడ్యూల్ రుణాలకు రుణమాఫీ వర్తించదని బంగారంతో తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేయమని ఇలా అనేక రకాల ఆంక్షలు విధిస్తూ లబ్ధిదారులను కుదించే కుట్రలు రేవంత్ సర్కారు చేస్తున్నదని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వని విషయం ఈ ప్రభుత్వానికి తెలియదా అని శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు? రుణమాఫీ జీవోను వెంటనే సమీక్షించి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీని చేయని పక్షంలో ఈ సర్కారు చేతిలో మోసపోయిన రైతులను సమీకరించి ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణకు కిసాన్ మోర్చా దిగుతుందని కొండపల్లి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

## మాటలు, మూటలు, ముఠాలతోనే కాంగ్రెస్ పాలన

● ప్రజాపాలన గాలికి.. కొత్త రేషన్ కార్డుల జారీ ఇంకెప్పుడు?
● కాంగ్రెస్ సర్కారు విద్యార్థి, యువజన, నిరుద్యోగుల విరోధి
● పేరుకుపోయిన ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు
● సర్టిఫికెట్లు ఇచ్చేందుకు యాజమాన్యాలు నో
● నత్తనడకన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం స్కాం విచారణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనను గాలికి వదిలేసి, కేవలం మాటలు, మూటలు, ముఠాలతోనే కాలం వెల్లదీస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులకు అనేక రకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం వెనుకడుగు వేస్తోందన్నారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎ స్ఎంఈ)లను ఏర్పాటు చేసుకున్నవారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న రూ. 3,300 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెల లు గడుస్తున్నా కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో దరఖ ాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్యారంటీ పథకాలను రేషన్ కార్డు ఉన్నవారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆ పథకా లను అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టులో స్కాం, సెక్రటేరియట్ నిర్మాణంలో అత్యధిక వ్యయానికి సంబంధించిన అంశాలపై విచారణ జరపడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్, ఉపకారవేతనాల బకాయిలు కొండలా పేరుకు పోయాయన్నారు. ముఖ్యమంత్రి నుంచి మొదలు సంబంధిత మంత్రుల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్ త్వరలోనే చెల్లిస్తామని మాటలు చెప్పారు. ఇంతవరకు బకాయిలు చెల్లించింది లేదు.

### విద్యాసంస్థలకు ప్రభుత్వం సుమారు రూ. 6500 కోట్ల బకాయిలు చెల్లించాలి

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు నిలిచిపోయాయి. సబ్సిడీ బకాయిలు చెల్లించాలి. రాష్ట్రంలో 15 వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం వివిధ రకాల సబ్సిడీ కింద సుమారు రూ.3,300 కోట్ల బకాయిపడింది. ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉండటంతో విద్యాసంస్థల మేనేజ్మెంట్లు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రుణాల మాఫీ పథకం అమలుకు కమిటీని నియమించినట్లు తెలిపింది. కాని, అమలులో మాత్రం ముందడుగు వేయలేదు. ప్రతి ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డే ప్రామాణికం.. వివిధ రకాల ఉపకార వేతనాలు అందాలన్నా రేషన్ కార్డే ముఖ్యం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా కూడా రేషన్ కార్డుల ఊసెత్తక పోవడంతో కార్డులు లేని వాళ్లు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారు. ఈ అంశాలపై భారతీయ జనతా పార్టీ ప్రజల్లోకి వెళ్లి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.



# రాజకీయాల్లో హత్యలుండవు ఆత్మహత్యలే ఉంటాయి : కెటిఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీని వాషింగ్ మెషీన్ పార్టీగా కాంగ్రెస్ అభివర్ణించిందని ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేస్తోందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ తీసుకుంటే మర్డర్ ఆఫ్ డెమొక్రసీ అంటున్నారని... ఇక్కడ మీరు చేస్తున్నది ఏమిటని అడిగితే సమాధానం లేదని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారకపోతే వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. విజిలెన్స్ దాడులతో బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడే భాయ్, చోటే భాయ్ లకు తేడా లేదని... ఢిల్లీలో బడే భాయ్ మోదీ రాజ్యాంగ సంస్థలను వాడుకుంటున్నట్టే... ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకుంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని అన్నారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తమకు సానుభూతి ఉందని... ఎందుకంటే రాజకీయంగా వారికి వారే ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వారిని ఎవరూ కాపాడలేరని ప్రజలు వారిని శిక్షించడం ఖాయమని అన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే ఉంటాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.

# నేను ఎక్కడా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదు

**● విద్యుత్ విచారణ కమిషన్ నుంచి తప్పుకున్న జస్టిస్ నర్సింహారెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం గ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాలకు సంబంధించి అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలపై విచారణ కోసం జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. విచారణ కమిషన్ చైర్మన్గా ఉన్న జస్టిస్ నరసింహారెడ్డి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కేసీఆర్ తన పిటిషన్లో ఆరోపించారు. అయితే కేసీఆర్ దాఖలు చేసిన పటిషన్పై సుప్రీం కోర్టు ఈరోజు (జూలై 16) విచారణ జరిపింది.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. విచారణ కమిషన్ చైర్మన్గా ఉన్న జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే విచారణ కమిషన్ చైర్మన్ను మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వం తరవు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని సుప్రీంకోర్ట్ ధర్మాసనం కోరింది. లంచ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు విచారణ కమిషన్ కొత్త చైర్మన్ పేరును తెలపాలని పేర్కొంది. అయితే ఈలోవు కీలక పరిణామం చోటుచేసుకుంది. విద్యుత్ ఒప్పందాల విచారణ నుంచి తప్పుకుంటున్నట్టుగా జస్టిస్ నర్సింహారెడ్డి సుప్రీం కోర్టుకు లేఖ పంపారు. దీంతో ఆయన స్థానంలో మరొకరిని నియమించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరగా.. అందుకు సుప్రీం కోర్టు అనుమతించింది.

ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే.. కమిషన్ తన విచారణను కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. అయితే సోమవారంలోవు విద్యుత్ ఒప్పందాల విచారణ కమిషన్కు కొత్త చైర్మన్ను నియమిస్తామని తెలంగాణ ప్రభుత్వం తరవున న్యాయవాదులు సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. దీంతో కేసీఆర్ పిటిషన్పై విచారణను ముగిస్తున్నట్టుగా సుప్రీం కోర్టు ధర్మాసనం తెలిపింది. అయితే సుప్రీం కోర్టుకు రాసిన లేఖలో జస్టిస్ నర్సింహారెడ్డి కీలక విషయాలను ప్రస్తావించారు. విచారణలో తాను ఎక్కడా పక్షపాత ధోరణి తో వ్యవహరించలేదని చెప్పారు. రోజు మార్చి రోజు కమిషన్ ప్రెస్ బ్రీఫింగ్ ఏర్పాటు చేసిందని మీడియా సమావేశం ఏర్పాటు చేయకుంటే పత్రికల్లో ఊహాజనిత సమాచారం రాస్తున్నారని చెప్పారు. కమిషన్ గురించి మీడియా ప్రతినిధులు వారికి నచ్చినట్టు రాస్తున్నారని అందుకే మీడియా సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. కమిషన్ విచారణ బహిరంగంగా జరగాలి కాబట్టి పబ్లిక్ నోటీస్ ఇచ్చామని చెప్పారు. ఒక రిటైర్డ్ జస్టిస్ హోదాలో ఉన్న నాకు ఎలాంటి పక్షపాతం లేదని చెప్పారు. ఒకవేళ పక్షపాత ధోరణినీ అంటగడితే.. న్యాయ వ్యవస్థపై నమ్మకం కోల్పోతుందని అన్నారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు తాను కమిషన్ నుండి తప్పుకుంటున్నానని చెప్పారు.

# ఆరోగ్యశ్రీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో ఆరోగ్యశ్రీపై ప్రజల్లో ఎన్నో అనుమానాలు నెలకొన్న సంగతి తెలిసిందే. దీనికి తోడు రేషన్ కార్డుతో లింకులు.. ఇలా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఒకింత తీపి కబురే చెప్పారు. మంగళవారం నాడు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన రేవంత్.. ఆరోగ్య శ్రీపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని సూచించారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్న అధికారులను సీఎం ఆదేశించారు.

# కేసీఆర్‌కు విశ్వసనీయత లేదు

**ఏమైనా చేయొచ్చని రేవంత్ భావిస్తున్నారు: ఈటల రాజేందర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అడ్డదారులు తొక్కి, ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని... ఇప్పుడు రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ఉండాలనే నిబంధన పెట్టారని విమర్శించారు. రైతు రుణమాఫీకి 6 పేజీల నిబంధనలు పెట్టారని మండిపడ్డారు. రుణమాఫీ నిబంధనలు రైతులకు ఉరితాడుగా మారాయని చెప్పారు. రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకుని 7 నెలలైనా ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ విశ్వసనీయత లేని నాయకుడని.. అందుకే ఆయనకు ప్రజలు బొంద పెట్టారని అన్నారు. కేసీఆర్ ను ఓడించాలని కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని చెప్పారు.

# నిరుద్యోగ సమస్యపై అఖిలపక్ష సమావేశం జరపండి

**● నిరుగ్యోగుల సమావేశం డిమాండ్ ● రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉద్యమిస్తున్న నిరుద్యోగుల సమస్యలు న్యాయమైన - సమంజకమైన వాటిని గుర్తించి పరిష్కరించడానికి అఖిలపక్ష సమావేశం జరిపి చర్చించాలని, న్యాయమైన వాటిని గుర్తించి పరిష్కరించాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు లేఖ రాశారు. నిరుధ్యోగుల ఉద్యమాలపై నిర్భందం సరికాదు. ఈరోజు నిరుద్యోగ జాక్ సమావేశం నీలం వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. నిరుద్యోగుల పై లాఠీ చార్జీ అణచివేత పై తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు వేముల రామకృష్ణ, గోరేగే మల్లేష్, మోదీ రాందేవ్, మధుసూదన్ రావు, శివకృష్ణ, వీరన్న, మణికంఠ, గోరేగే మల్లేష్ తదితరులు ప్రసంగించారు. నిరుద్యోగులు 4 డిమాండ్లు కోరుతున్నారు. న్యాయమైనవ కావా చర్చించాలని కోరారు. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు 1: 100 కోరుతున్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల అమలులో అన్యాయం జరిగింది. దీనిపై చర్చించాలి. గ్రూప్ వన్ లో 563 నుంచి 1600 కు పోస్టులను పెంచాలని, గ్రూప్ 2లో 780 నుంచి 2000 పోస్టులకు పెంచాలని, గ్రూప్ 3 పోస్టులను 1100 నుంచి 3,000 కు పెంచాలని కోరుతున్నాం. టీచర్ పోస్టులు 11వేల నుంచి 25 వేలకు పెంచాలి. డిఎస్సీ రెండు నెలల వాయిదా వేయాలి. పై డిమాండ్లతో ఉద్యమాలు చేస్తున్న వీటిని చర్చిద్దాం.గత 10 సంవత్సరాలుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. వీటిలో డైరెక్ట్ రికట్ మెంట్ కోట లెక్కించాలి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటిలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 ౹ా ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్- 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. 3) 25 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీలుగా ఉంటే 11 వేలకు నోటిఫికేషన్ వేశారు వాస్తవంగా 25 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పి ఆర్ రిపోర్ట్ లో ప్రభుత్వ నివేదికలు తెలువుతున్నాయి. 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయి. గత 10 సంవత్సరాల కాలం నుంచి దాదావు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారు. వీటిలోని టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. పార్లమెంటులో కూడా తెలంగాణలో 25 వేలకు పైగా ఖాళీలు ఉన్నట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి తెలిపారు, కాబట్టి వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. డీఎస్సీ రెండు నెలలు వాయిదా వెయ్యాలని కోరుతున్నారు ఎందుకంటే వరుసగా గ్రూప్ వన్ గ్రూప్ టు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పరీక్షలు రాశారు టెట్ రాశారు కావున రెండు నెలలు వాయిదా కోరుతున్నారు పై డిమాండ్లోని న్యాయ న్యాయాలను చర్చించడానికి అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు ముఖ్యమంత్రి మంత్రులు నిరుద్యోగుల నోరునొక్కే ప్రయత్నం చేయడం సరైనది కాదు అన్నారు.

# పసిపాపను చిదిమిన డాన్స్ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బోడుప్పల్ ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థినిపై డాన్స్ టీచర్ లైంగిక దాడిని ఖండించిన బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఖండించారు. సోమవారం బోడుప్పల్లో ఒక ప్రైవేటు అంతర్జాతీయ పాఠశాలలో డాన్స్ టీచర్ గా పని చేస్తున్న వ్యక్తి ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక దాడిని చేసింది ఈరోజు బిజెపి రాష్ట్రానికి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి పాఠశాలలో పర్యటించి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల రక్షణకై ఉండాల్సిన సిసి కెమెరాలు సెక్యూరిటీ గాని ఉండకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆడపిల్లల విషయంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు కూడా పాఠశాల యాజమాన్యం తీసుకోకపోవడంతో నే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇటువంటి సంఘటనలు ఇకపై జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరి చేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ల ద్వారా సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఇదివరకే గత ప్రభుత్వంలో బంజారాహిల్స్ లో ఇలాంటి సంఘటన జరిగిందని.. ఇకపై జరగకుండా ఈ ప్రభుత్వం అయినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి బాధ్యున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇకపై ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆ కమిటీ ద్వారా పిల్లలకు సంబంధించిన సమస్యలను వెంటనే స్కూలు యాజమాన్యాలకు చేరవేసేలా ఉండాలని పాఠశాలలో పిల్లలతో నేరుగా పనిచేసే స్పోర్ట్స్ మరియు డాన్స్ వంటి టీచర్లను ఎంపిక చేసే ముందు వారి వ్యక్తిగత వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, పిల్లలు డాన్స్ ఆటలు ఆడే ప్రదేశాలలో పాఠశాల యాజమాన్యం అబ్జర్వర్లను ప్రత్యేకంగా నియమించాలని అప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అన్నారు.

# దేవాదాయ శాఖ భూములు దారదత్తం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో దేవాదాశాఖ భూములను కారు చౌకగా ఇతరుల కట్టబెడుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు పేరా శేఖర్ రావు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పేరాల శేఖర్ రావు మాట్లాడుతూ హిందూ దేవలయాలు, హిందూ ఆధ్యాత్మికత విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ సర్కారు అక్రమ మార్గాల్లో వెళ్తోందన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపురం గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి సంబంధించి 1148 ఎకరాల భూమిని గత ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి వ్యాపార సంస్థలకు దారాధత్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఆలయానికి చెందిన భూములను దారాదత్తం చేస్తోంది. ప్రభుత్వానికి అస్మదీయులుగా ఉన్న వ్యాపారులకు అత్యంత విలువైన ఆలయ భూములను, అత్యంత చౌకధరకు కట్టబెట్టడం అన్యాయం.

దేవాదాయ, ధర్మాదాయ శాఖ వ్యవహారాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పాలసీలపై పునరాలోచించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కోట్ల రూపాయల విలువైన ఆలయ భూములను ఎకరానికి రూ. 10 లక్షల చొప్పున కట్టబెట్టింది. ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ భూములను ఇతర సంస్థలకు ఇవ్వాలనుకున్నవుడు ఓపెన్ యాక్షన్ ద్వారానే ఇవ్వాలనే నిబంధన ఉంది. ఆలయ భూముల అమ్మకంపై ఉత్తర్వుల ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు చెప్పింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యాపార సంస్థలకు దారాధత్తం చేస్తోంది. ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 75 ఎకరాలు, ఎస్.ఎస్ ఇకో కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు 10 ఎకరాల ఆలయ భూములను ప్రభుత్వం ఇచ్చింది. తెలంగాణలో ఆలయ భూములను వ్యాపార సంస్థలకు నిబంధనలను అతిక్రమించి దారాధత్తం చేయడం అన్యాయం. దేవాలయాల భూములను కారుచౌకగా ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు.ప్రభుత్వ తీరు ఇలానే కొనసాగితే.. భక్తులు దేవాలయాలకు ఆస్తులు ఇచ్చే పరిస్థితి ఉండదు. ఇప్పటికైనా భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్థిక డేటా సానుకూల ప్రపంచ ఆధారాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 2024 లోక్సభ ఎన్నికల తుది ఫలితాల తర్వాత జూన్ ప్రారంభంలో ఇది అస్థిరంగా ఉంది. 2014, 2019తో పోలిస్తే సీట్లు తగ్గినప్పటికీ, మిత్రపక్షాల మద్దతుతో బీజేపీ 272 సీట్లు సాధించి, ఎన్డీఏకు మొత్తం 292 సీట్లు వచ్చాయి. ఈ ఫలితం దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి సానుకూలంగా పరిగణించబడుతుంది, విధానాలు మరియు సంస్కరణల కోసం కొనసాగుతున్న ఆశావాదానికి ఆజ్యం పోస్తుంది మరియు భారతీయ ఈక్విటీలకు మధ్యస్థం నుండి దీర్ఘకాలిక సానుకూల దృక్పథానికి మద్దతు ఇస్తుంది. సాధారణ ఎన్నికల ఫలితాల తర్వాత మార్కెట్ బలమైన ర్యాలీని చూసింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో, బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక మరియు విక్షిత్ భారత్ 2047 లక్ష్యాలపై దృష్టి సారించి మూడవసారి అధికారంలోకి రావడానికి సిద్ధమవుతోంది. మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్టార్టప్ సపోర్ట్, పవర్ డిస్ట్రిబ్యూషన్, హైడ్రోపవర్ పాలసీ, డిజిటల్ ప్రైవసీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇనిషియేటివ్ల ప్రాధాన్యతలలో ఉన్నాయి. ఎఫ్ వై 2024 మార్చి త్రైమాసికంలో కార్పొరేట్ భారతదేశం యొక్క పనితీరు మొత్తం నికర లాభంలో సంవత్సరానికి రెండంకెల వృద్ధి మరియు ఆదాయంలో సింగిల్ డిజిట్ పెరుగుదలతో ఆశించిన స్థాయిలో ఉంది. ల్యాండింగ్ కాని కంపెనీలు అనుకూలమైన వస్తువుల ధరలు మరియు మెరుగైన వ్యయ నియంత్రణ ద్వారా ఆపరేటింగ్ మార్జిన్లలో మితమైన విస్తరణను నివేదించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై2025)లో కార్పొరేట్ వృద్ధి గరిష్టంగా ఉన్న వడ్డీ రేట్లు మరియు ప్రభుత్వ విధానాల కొనసాగింపును బట్టి ఆరోగ్యకరమైనదిగా అంచనా వేయబడింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో జాబితా చేయబడిన అన్ని స్టాక్ల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ క్లుప్తంగా మొదటిసారిగా 5 ట్రిలియన్లను అధిగమించి, అమెరికా, చైనా, జపాన్ హాంకాంగ్ తర్వాత భారతదేశం ఐదవ దేశంగా మారడంతో మార్కెట్ క్యాపిటలైజేషన్ దిశగా భారతదేశం సాధించిన విజయాలు ఒక ముఖ్యమైన మైలురాయిని చూస్తాయి. ఈ మైలురాయిని సాధించండి.

# బిఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సబితారెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని ఆమెకు గౌరవం ఇవ్వకపోతే అడగాలని. మర్యాద లోపం ఉంటే తప్పు పట్టాలని అన్నారు. మల్కాజ్గిరి ఈటల కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి ఈటల తెరలేపారని చెప్పారు. గాంధీభవన్లో జగ్గారెడ్డి ఈరోజు(మంగళవారం) మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రోటోకాల్ లేకుండా కొందరు బతహకలేకపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టెన్షన్ లేకుండా పని చేస్తున్నామని సెక్రటేరియట్ ఉద్యోగులు చెబుతున్నారని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డే దిక్కు లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చానని కాలర్ ఎగరేసి చెప్పగలరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాకే రేషన్ కార్డులు ఇస్తున్నాం. పార్టీలు మారడం కామన్. ఇది సీరియస్ మ్యాటర్ కాదు. పాలిటిక్స్లో రాజకీయ పార్టీలు అత్తగారిల్లు, తల్లి గారిల్లు లాగా అయిపోయాయి. ఎమ్మెల్యేలు పార్టీ మారడాన్ని ప్రజలు కూడా సీరియస్గా తీసుకోవడం లేదు. పార్టీ మార్పుపై మాట్లాడడం అవసరమే లేదు. కాంగ్రెస్ చరిత్రతో పోలిస్తే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ వయస్సు, అనుభవం చాల చిన్నది. పదేళ్ల అనుభవంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ అ,ఆ లు కూడా నేర్చుకోలేకపోయారు.

ప్రతిపక్షాలను గౌరవించేది కాంగ్రెస్ ప్రభుత్వమే. హరీశ్రావు, కేటీఆర్లకు మతిమరువు వచ్చినట్టుంది. వారు హాస్పిటల్కు వెళ్లి చెక్ చేయించుకోవాలి. నా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మాట్లాడితే కేటీఆర్, హరీష్ రావులను పిచ్చోళ్లుగా అర్థం చేసుకుంటారు. రేవంత్ ఎంపీగా ఉన్నప్పుడు ఎప్పుడైనా ప్రోటోకాల్ పాటించారా? రేవంత్ విషయంలో ప్రోటోకాల్ పాటించని బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్పై మాట్లాడే అర్హత లేదు. కోమటిరెడ్డి, సంపత్ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు కుట్ర చేసి అసెంబ్లీకి రానివ్వకుండా చేసినప్పుడు ప్రోటోకాల్ గుర్తుకురాలేదా? వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవాలని ఆ పార్టీ నేతలే మొక్కుతున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఓడిపోయిన ఎమ్మెల్యేతో హరీష్ రావు కొబ్బరికాయ కొట్టించాడు. సీఎం, మంత్రులను రోజూ చాలామందిని కలుస్తున్నారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# టియుడబ్ల్యూజే నూతన కమిటీకి సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టి యు డబ్ల్యూ జే నూతన అధ్యక్ష,కార్యదర్శులు, కోశాధికారి, జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు మేడ్చల్ జిల్లా యూనిట్ ఘనంగా సత్కరించారు.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం టీయూడబ్ల్యూజె యూనియన్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు.

**టియుడబ్ల్యూజే నూతన కమిటీకి సన్మానం**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపు మొహర్రం ఊరేగింపు



**● బీబీకా అలావా వద్ద మొదలై చాదర్‌ఘాట్ వద్ద ముగింపు ● మొహర్రం సందర్భంగా హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్ర 10 గంటల వరకు అమలు హైదరాబాద్: త్యాగానికి ప్రతీకగా జరువుకునే మొహర్రం ఊరేగింపునకు సర్వం సిద్ధమైంది. బుధవారం (జూలై 17) రోజున మొహర్రం సందర్భంగా పాతబస్తీలో బీబీ కా ఆలం ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో భాగంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్రెడ్డి తెలిపారు. ఈ ఊరేగింపు డబీర్పురా వద్ద ఉన్న బీబీకాఅలావా వద్ద మొదలై చాదర్ఘాట్లో ముగుస్తుంది. అయితే ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పలు ఆంక్షలు విధించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్ర 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు. సునర్గల్లి టీ జంక్షన్ వద్ద బీబీ కా అలావా వైపు వాహనాల ట్రాఫిక్ అనుమతించరు. ఆ ట్రాఫిక్ను డబీర్పురా దర్వాజా, గంగా నగర్ నాలా, యాకుత్పురా వైపు మళ్లించనున్నారు. షేక్ ఫైజ్ కమాన్ వైపు వాహనాలను అనుమతించరు. అవసరాన్ని బట్టి జబ్బార్ హోటల్ వద్ద డబీర్పురా దర్వాజా లేదా చంచల్గూడ వైపు వాహనాలను మళ్లిస్తారు. ఈతేబార్ చౌక్ నుంచి వచ్చే వాహనాల ట్రాఫిక్ బడా బజార్ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్ను పరిస్థితిని బట్టి.. ఎటెబార్ చౌక్ వద్ద కోట్లా అలీజా లేదా పురానా హవేలీ వైవు మళ్లించనున్నారు. ప్రధాన ఊరేగింపు యాకత్పురా గంగా నగర్ నాలాకు చేరుకున్నప్పుడు.. పురాణి హవేలీ నుంచి వచ్చే ట్రాఫిక్ను ఎటెబార్ చౌక్ వైవు అనుమతించరు.

ఆ ట్రాఫిక్ను పురానీ హవేలీ వద్ద చట్టా బజార్, డబీర్పురా లేదా ఎస్జే రోటరీ వైవు మళ్లించనున్నారు. ఊరేగింపు గంగా నగర్ నాలాకు చేరుకున్నప్పుడు.. మొఘల్పురా, వోల్టా హోటల్ నుంచి వచ్చే ట్రాఫిక్ను ఎటెబార్ చౌక్ వైవు అనుమతించరు. పరిస్థితిని బట్టి ట్రాఫిక్ను బీబీ బజార్ ఎక్స్ రోడ్స్ నుంచి ప్యారిస్ కేఫ్ లేదా తలాబ్ కట్ట వైవు మళ్లిస్తారు. ఊరేగింపు ఎటెబార్ చౌక్కు చేరుకున్నప్పుడు.. మిట్టి-కా-షేర్, మదీనా నుంచి వచ్చే ట్రాఫిక్ను ఎటెబార్ చౌక్ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్కు గుల్జార్ హౌస్ వద్ద మదీనా లేదా మిట్టి-కా-షేర్ వైవు మళ్లించనున్నారు. ఊరేగింపు కోట్లా అలీజాకు చేరుకున్నప్పుడు.. మొఘల్పురా వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే ట్రాఫిక్ను చౌక్ మైదాన్ ఖాన్ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్ను అవసరాన్ని బట్టి హఫీజ్ డంకా మసీదు వద్ద పారిస్ కేఫ్ లేదా బీబీ బజార్ వైవు మళ్లిస్తారు. ఊరేగింపు చార్మినార్ చేరుకున్నప్పుడు.. షక్కర్కోట్ నుంచి వచ్చే ట్రాఫిక్ను గుల్జార్ హౌస్ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్ను మిట్టి-కా-షేర్ జంక్షన్ వద్ద ఘూన్సీ బజార్ లేదా చెలాపురా వైవు మళ్లించనున్నారు. అయితే ఎటెబార్ చౌక్ వద్ద ట్రాఫిక్ కోట్లా అలీజా లేదా పురానీ హవేలీ వైవు మళ్లించబడుతుంది. ఊరేగింపు చార్మినార్ చేరుకున్నప్పుడు.. నయాపూల్ నుండి వచ్చే ట్రాఫిక్ను చార్మినార్ వైవు అనుమతించరు. మదీనా ఎక్స్ రోడ్ వద్ద సిటీ కాలేజీ వైవు మళ్లిస్తారు. ఊరేగింపు మీరాలం మండికి చేరుకోగానే చాదర్ఘాట్ రోటరీ, నూర్ఖాన్ బజార్, సాలార్జంగ్ మ్యూజియం, శివాజీ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలను పురాణి హవేలీ వైవు అనుమతించరు. ఈ ట్రాఫిక్ను సాలార్జంగ్ రోటరీ వద్ద నయాపూల్, శివాజీ బ్రిడ్జ్, నూర్ఖాన్ బజార్ వైవు మళ్లించనున్నారు. ఊరేగింపు అలవా సర్తొక్కు చేరుకున్నప్పుడు.. చాదర్ఘాట్ రోటరీ నుండి వచ్చే ట్రాఫిక్ను కాలీ ఖబర్ వైవు అనుమతించరు. చాదర్ఘాట్ రోటరీ వద్ద రంగా మహల్ లేదా కోఠి వైవు చాదర్ఘాట్ వంతెన మీదుగా మళ్లిస్తారు. గౌలిగూడ లేదా అఫ్జల్గంజ్ నుంచి వచ్చే ట్రాఫిక్ను సాలార్ జంగ్/శివాజీ బ్రిడ్జ్ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్ను గౌలిగూడ వైవు సాలార్ జంగ్/శివాజీ బ్రిడ్జ్ ప్రవేశద్వారం వద్ద అఫ్జల్ గంజ్, గౌలిగూడ వైవుల వైవు మళ్లించనున్నారు. ఊరేగింపు అల్వా సర్తాక్కు చేరుకున్నప్పుడు ట్రాఫిక్ను ఎస్జే రోటరీ వైవు అనుమతించరు. ఆ ట్రాఫిక్ను నయాపూల్ వద్ద మదీనా వైవు మళ్లించనున్నారు. ఏపీఎస్ఆర్టీసీ, టీజీఎస్ఆర్టీసీ జిల్లా బస్సులను బుధవారం ఉదయం 10.00 నుంచి రాత్ర 9.00 గంటల వరకు ఎంజీబీఎస్లో ప్రవేశం, నిష్క్రమణ కోసం రంగ్ మహల్, అఫ్జల్గంజ్ వైవుల వైవు మళ్లించనున్నారు.

అలాగే సికింద్రాబాద్ ప్రాంతంలో కూడా బుధవారం సాయంత్రం ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. సికింద్రాబాద్ ప్రాంతంలో సాయంత్రం 4.00 గంటల నుండి రాత్ర 8.30 గంటల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించబడతాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ట్యాంక్బండ్ నుంచి కర్బలా మైదాన్ వైవు వెళ్లే వాహనాల ట్రాఫిక్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద కవాడిగూడ, బైబిల్ హౌస్, ఆర్పీ రోడ్ వైవు మళ్లించనున్నారు. ఆర్పీ రోడ్ నుంచి కర్బలా మైదాన్ వైవు వెళ్లే వాహనాల ట్రాఫిక్ను బైబిల్ హౌస్ (ద్వారా) కవాడిగూడ ఎక్స్ రోడ్స్ సమీపంలోని ట్రాఫిక్ ఐలాండ్ వద్ద మళ్లించనున్నారు.ఇది డీబీఆర్ మిల్స్ టీ జంక్షన్ వద్ద ట్యాంక్బండ్ రోడ్డులో కలుస్తుంది. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఐలాండ్, రాణిగంజ్ మధ్య ఉన్న మహాత్మా గాంధీ రోడ్డు రాణిగంజ్ వైవు వన్ వేగా ఉంటుంది. ట్రాఫిక్ను రాణిగంజ్ జంక్షన్ వద్ద మినిస్టర్స్ రోడ్ (కిమ్స్ హాస్పిటల్) వైవు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు.

# ఒకే రోజు రెండు పండుగలు

## మత సామరస్యానికి నిదర్శనంగా తొలి ఏకాదశి.. మొహర్రం..



భారతదేశం ఆధ్యాత్మికతకు నెలవు. వింతలు, రహస్యాలను దాచుకున్న అనేక దేవాలయాలు ఉన్నాయి. సనాతన ధర్మ విశిష్టతను తెలుపుతూ.. కొండ కోనల్లో ఉన్న అనేక ఆలయాల్లో కొన్ని స్వయంభూ ఆలయాలు కాగా మరికొన్ని మానవ నిర్మితాలు. వీటికి సంబంధించిన రహస్యాలు ఇంకా చాలా పరిశోధనలు చేయవలసి ఉందని చెబుతాయి. ఈ రహస్యాలలో దేశంలోని అత్యంత ధనిక దేవాలయాలు చాలా ఉన్నాయి. అందులో ప్రధానంగా చెప్పుకోవలసింది కేరళలోని తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఒకటి కాగా ఒడిస్సాలోని పూరీ జగన్నాధ స్వామి ఆలయం ఒకటి. ఈ ఆలయాలలో రహస్య ద్వారం తెరిస్తే అందులో ఉన్న భారీ నిధి బయటపడుతుందని.. ఈ సంపద లెక్క పెట్టలేనంత ఉంటుందని ఇంతకాలం కథలు కథలు వినిపించినా... ఆమధ్య అనంత పద్మనాభ స్వామి ఆలయం నిధుల లెక్క తేల్చారు. తాజాగా పూరీ జగన్నాధ ఆలయ నేల మాళిగలలోని గదుల తలుపులూ తీసి అనంత సంపదలు లెక్కించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సూర్య ప్రత్యేక కథనం .....

## ముస్లింలకు మొహర్రం పర్వదినం కాదా..?

### సంతాప దినంగా ఎందుకు భావిస్తారు..? మొహర్రం వేడుకల వేళ ముస్లింలు ఏం చేస్తారు..

మొహర్రం పండుగ సందర్భంగా పీర్ల(పంజా)ను ప్రతిష్టించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పది రోజుల తర్వాత పీర్లను ఊరేగించి వేడుకలను ముగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మొహర్రం పండుగ ఎప్పుడొచ్చింది.. ఈ పండుగ ప్రత్యేకతలేంటి అనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం 2024 జూలై 17వ తేదీన మొహర్రం. ఈ పవిత్రమైన రోజున పీర్ల(పంజా)కు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అల్లాహ్ ను ఆరాధించే సమయంలో బెల్లంతో తయారు చేసిన నైవేద్యాలను సమర్పిస్తారు. 'మొహర్రం' అంటే పండుగ రోజు కాదు. ఈ పర్వదినాన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాన్నే 'మొహరం'గా పేర్కొంటారు. ప్రాచీన కాలంలో అరబ్బులు(అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ను వాడేవారు.

వాస్తవానికి మొహర్రం అంటే పండుగ కాదు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొహర్రం నుంచి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. అయితే ఈ నెలలో పదో రోజును అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఈరోజున అమరవీరులను స్మరించుకునే దినోత్సవంగా భావిస్తారు. అయితే ప్రాచీన కాలంలో అషూరా రోజున మొహర్రం మాసంలో పదో రోజున అనేక సంప్రదాయాలను అనుసరించి వేడుకలు నిర్వహించేవారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మొహర్రం నెలను తొలి మాసంగా పరిగణిస్తారు. చంద్రుడి దర్శనం తర్వాత ఈ పండుగ తేదీలను నిర్ణయిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు మొహర్రం వేడుకలను జరుపుకుంటారు. పదో రోజు ఆషురా దినంగా పాటిస్తారు. అంతకుముందు రోజు ఉపవాస దీక్షను ఆచరిస్తారు.

తెలుగు, ఇంగ్లీష్ క్యాలెండర్లకు భిన్నంగా ఇస్లామిక్ క్యాలెండర్ ఉంటుంది. తెలుగు, ఇంగ్లీష్ మాదిరిగానే 12 నెలలు ఉండే ఇస్లామిక్ క్యాలెండర్లో కేవలం 354 రోజులు మాత్రమే ఉంటాయి. ఈ మాసంలో ఎక్కువ మతపరమైన కార్యక్రమాలను నిర్వహించరు. కొన్ని దేశాల్లో ఈ మొహర్రం రోజున సెలవు ప్రకటిస్తారు. మొహర్రం వేడుకలను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. మొహర్రం 10 రోజున యౌమ్-ఎ-ఆషురా అంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు.

రంజాన్ తర్వాత ముస్లింలు పెద్దఎత్తున జరుపుకునే పండుగల్లో మొహర్రం ఒకటి. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా(పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూలై మాసంలో 17వ తేదీన బుధవారం రోజున మొహరం వేడుకలను జరుపుకోనున్నారు.

హజరత్ ఇమామ్ హుసేన్ త్యాగానికి గుర్తుగా పంజా(ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. చరిత్రను పరిశీలిస్తే.. మహ్మద్ ప్రవక్త మరణం అనంతరం హజరత్ అబూబకర్ సిద్ధీఖ్, హజరత్ అలీ, హజరత్ ఉమర్ సైతం అద్భుతమైన పరిపాలన అందించారు. అయితే వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి అందరినీ హింసించేవారు. అనంతరం యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని క్రూరమైన పాలన సాగించాడు. ఆ సమయంలో హజరత్ హుసేన్ తన రాక్షసత్వాన్ని ఎదిరించి ప్రజల తరపున పోరాటం చేశాడు. శాంతికోసం హుసేన్ చేసిన ప్రతిపాదనలను యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు.

### యుద్ధంలో వీరమరణం

మొహర్రం నెలలో, ప్రవక్త మొహమ్మద్ మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కర్బలా యుద్ధంలో వీరమరణం పొందాడు. యుద్ధంలో మహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు దాదాపు 72 మంది వరకు అమరులవుతారు. అప్పుడు హజరత్ హుసేన్ ఆ తెగకు శాపం పెడతారు. వారికి ఎప్పటికీ మోక్షం ఇవ్వకండని అల్లాహ్ను వేడుకుంటూ ప్రాణాలు వదిలేస్తాడు. యుద్ధం ముగిసిన తర్వాత యాజిద్ తెగకు చెందిన వారు పశ్చాత్తాపం చెంది.. అల్లాహ్ మేం తప్పు చేశాం.. దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని హింసించి హతమార్చామని.. తమని క్షమించమని గుండెల మీద బాదుకుంటూ.. హల్బిద.. హల్బిద అని రక్తాలు చిందిస్తూ... రాత్రి సమయంలో భగ భగ మండే నిప్పులపై కాలికి కనీసం చెప్పులు కూడా లేకుండా కేవలం పాదాలతో నడుస్తారు. అప్పటినుంచి ఈ సంప్రదాయం ప్రారంభమైంది. హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అతని 72 మంది సహచరులు అమరులైనందుకు వారి స్మృతికి చిహ్నంగా ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు సంతాపం ప్రకటిస్తారు.

### మొహర్రం ఎందుకు జరుపుకుంటారు..

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, ముహుర్రం నెల జూలై 8 నుండి ప్రారంభమైంది. అయితే అషూరా జరుపుకునే తేదీ జూలై 17. బక్రీద్ తర్వాత 20 రోజుల తర్వాత మొహర్రం జరుపుకుంటారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, మొహర్రం నెల 10వ రోజున, ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, 1400 సంవత్సరాల క్రితం, మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అతని 72 మంది సహచరులు ఇరాక్లోని కర్బలాలో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందారు. ఇమామ్ హుస్సేన్, అతని సహచరుల బలిదానం జ్ఞాపకార్థం మొహర్రం జరుపుకుంటారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, కర్బలా యుద్ధంలో వీరమరణం పొందిన ఇమామ్ హుస్సేన్ ప్రవక్త మహమ్మద్ మనవడు. యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ అతని కుటుంబంలోని చిన్న పిల్లలు సైతం ఆకలి, దాహం కారణంగా అమరులయ్యారు.

అందుకే మొహర్రం రోజున ఆకలితో ఉన్నవారికి భోజనం పెడతారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ మానవాళిని రక్షించాడు. అందుకే మొహర్రం మానవతను కాపాడి నెలగా పరిగణిస్తారు. ఇమామ్ హుస్సేన్ బలిదానం త్యాగం జ్ఞాపకార్థం మొహర్రం జరుపుకుంటారు. ఇమామ్ హుస్సేన్ బలిదానం జ్ఞాపకార్థం ఈ రోజున ఊరేగింపులు నిర్వహిస్తారు. అందుకే ఈ నెల పర్వదినం కాదు. మొహర్రం సమయంలో ముస్లిం మతం ప్రజలు అన్ని రకాల ఆడంబరాలకు దూరంగా ఉంటారు. ఇమామ్ హుస్సేన్ బలిదానం చేసినందుకు దుఃఖంతో సంతాపాన్ని పాటిస్తారు. ఊరేగింపులు నిర్వహిస్తారు.





## దేవశయని ఏకాదశి

హిందూ మతంలో దేవశయని ఏకాదశి తిథికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఏకాదశి తిథి ప్రతి నెల రెండుసార్లు వస్తుంది. ప్రతి ఏకాదశికి దాని సొంత ప్రాముఖ్యత ఉంది. ఈ నేపథ్యంలో ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రకు చేరుకుంటాడు. దీంతో ఈ రోజు నుండి చాతుర్మాసం ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని పోషించే శ్రీమహావిష్ణువుతోపాటు లక్ష్మీదేవిని పూజించి ఏకాదశి వ్రతం చేస్తారు. ఈ సంవత్సరంర జులై 17వ తేదీ తొలి ఏకాదశి పండుగ జరుపుకోబోతున్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య లౌకిక దేశమైన భారత్ లోని ప్రజలు కుల మతాలకు అతీతంగా తొలి ఏకాదశి.. మొహర్రం పండుగలు జరుపుకుంటున్న వేళ.. ..హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ శుక్ల పక్ష ఏకాదశి తేదీ 16 జూలై 2024 రాత్రి 8:33 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో ఈ ఏకాదశి తేదీ జూలై 17వ తేదీ రాత్రి 9:02 గంటలకు ముగుస్తుంది. కనుక తొలి ఏకాదశి ఉపవాసం జూలై 17, 2024 బుధవారం రోజున చేయాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో దేవశయని ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. జులై 17వ తేదీ జరుపుకుంటారు. దీన్నే తొలి ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏకాదశి నుండి విష్ణువు 4 నెలల పాటు యోగ నిద్రలోకి వెళతాడని, సృష్టి భారం శివుని భుజాలపై పడుతుందని నమ్ముతారు. ఈ సంవత్సరం, దేవశయని ఏకాదశి రోజున జరిగే అద్భుతమైన పవిత్రమైన యాదృచ్ఛికం కారణంగా భక్తులు విష్ణువు ప్రత్యేక అనుగ్రహాన్ని పొందుతారు. విశ్వాసాల ప్రకారం తొలి ఏకాదశి రోజున ఉపవాసం పాటించడం ద్వారా వ్యక్తి అన్ని కోరికలు నెరవేరుతాయి. దేవశయని ఏకాదశి శుభ సమయం, పూజా విధానం, మంత్రం, నైవేద్యం, పరిహారాలు, ఉపవాస సమయం గురించి తెలుసుకుందాం-


### తొలి ఏకాదశి ఎందుకు ప్రత్యేకం?

ఉదయ తిథి ఆధారంగా దేవశయని ఏకాదశి వ్రతం జూలై 17వ తేదీ బుధవారం నాడు ఆచరిస్తారు. జూలై 17న బ్రహ్మ ముహూర్తం నుంచి దేవశయని ఏకాదశి ఆరాధన చేయవచ్చు. ఈ రోజున ఉదయం నుండి సర్వార్థ సిద్ధి యోగం ఏర్పడింది. ఈ సమయంలో ఏ పని చేసిన విజయవంతమవుతుంది. దేవశయని ఏకాదశి రోజున సర్వార్థ సిద్ధి యోగం, అమృత సిద్ధి యోగం, శుభ యోగం, శుక్ల యోగం ఏర్పడతాయి. ఈ యోగాలన్నీ పూజలు, శుభకార్యాలకు నిర్వహించేందుకు మంచివిగా భావిస్తారు. ఉపవాసం రోజున అనూరాధ నక్షత్రం, పారణ రోజున జ్యేష్ఠ నక్షత్రం కూడా ఉన్నాయి.

### దేవశయని ఏకాదశి పూజా విధానం

బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం ఆచరించాలి. పూజ గదిని శుభ్రం చేసుకోవాలి. శ్రీ హరి విష్ణువు జలాభిషేకం చేయండి. అనంతరం పంచామృతంతో పాటు గంగా జలంతో స్వామికి అభిషేకం చేయాలి. ఇప్పుడు పసుపు చందనం, పసుపు పుష్పాలను స్వామికి సమర్పించండి. దేవుడి ముందు నెయ్యి దీపం వెలిగించాలి.

ఏకాదశి ఉపవాసం ఆచరించడం అత్యంత పవిత్రం. తర్వాత దేవశయని ఏకాదశి కథ చదువుకోవాలి. "ఓం నమో భగవతే వాసుదేవాయ నమః" అనే మంత్రాన్ని జపించండి. విష్ణు సమేత లక్ష్మీదేవికి హారతి ఇచ్చి నైవేద్యం సమర్పించాలి. తులసి లేకుండా విష్ణుమూర్తికి నైవేద్యం సమర్పించకూడదు. అయితే ఏకాదశి రోజు తులసి ఆకులు మాత్రం పొరపాటున కూడ కోయకూడదు. నైవేద్యంగా బెల్లం, పప్పు, ఎండు ద్రాక్ష, అరటి వంటివి సమర్పించవచ్చు. దేవశయని ఏకాదశి రోజున శ్రీ విష్ణ చాలీసా పఠించడం, అరటి చెట్టును పూజించడం ద్వారా శుభ ఫలితాలు కలుగుతాయి. ఈ ఉపవాసం పాటించిన వ్యక్తి మరణం అనంతరం మోక్షం పొందుతాడు. పాపాల నుంచి విముక్తి లభిస్తుంది.




### తొలి ఏకాదశి రోజు చేయాల్సిన పనులు

తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామునే లేచి ఇంటిని శుభ్రం చేసుకుని తలస్నానం చేసి పసుపు రంగు దుస్తులు ధరించాలి.
పూజా మందిరాన్ని అలంకరించి శ్రీమహా విష్ణువును, లక్ష్మీదేవిని పూజించాలి.
విష్ణుసహస్రనామ పారాయణం చేయాలి.
ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండి.. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. ఆ రోజున చేసే ఉపవాసం చాలా విశిష్టమైనదిగా పరిగణించబడుతుంది.
శ్రీ హరికి నైవేద్యంలో తులసి ఆకులను తప్పనిసరిగా చేర్చాలి.
పేదలకు ధనం, ధాన్యాలు, వస్త్రాలు దానం చేయాలి. అలాగే ఈ రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు.

**తొలి ఏకాదశి నాడు చేయకూడని పనులు:**

ఏకాదశి రోజున తామసిక ఆహారాన్ని తినవద్దు. అంటే మద్య, మాంసాలకు దూరంగా ఉండాలి.
ఆ రోజున అన్నం తినకూడదు.
స్త్రీలను, పెద్దలను అవమానించకూడదు.
బ్రహ్మచర్యం పాటించాలి.
మొక్కనుంచి తులసి ఆకులను తెంపకూడదు.
ఉపవాసం ఉన్న వ్యక్తి.. ఇతరుల పట్ల చెడు ఆలోచనలు చేయకూడదు.
గోళ్లు, వెంట్రుకలు కత్తిరించకూడదు.





# ఈగోలను పక్కనపెట్టి దేశం కోసం ఆడాల్సి ఉంటుంది

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. వరల్డ్ లెజెండ్స్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్(డబ్ల్యూసీఎల్) 2024 టోర్నీ అనంతరం.. ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ ఆల్టైమ్ ఎలెవెన్ను ప్రకటించాడు. క్రికెట్ ప్రపంచంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్ల పేర్లను వెల్లడించాడు. అయితే ఈ జట్టులో భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీకి యువరాజ్ సింగ్ చోటివ్వలేదు. ప్రపంచంలోనే మూడు ఐసీసీ టైటిళ్లు గెలిచిన ఏకైక కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. అలాంటి దిగ్గజ కెప్టెన్కు యువరాజ్ సింగ్ తన జట్టులో చోటివ్వకపోవడం అభిమానులను విస్మయపరిచింది. డబ్ల్యూసీఎల్ 2024 ఫైనల్లో పాకిస్థాన్ ఛాంపియన్స్ను యువరాజ్ సింగ్ సారథ్యంలోని ఇండియా ఛాంపియన్స్ ఓడించింది. ఈ విజయానంతరం ఈ టోర్నీ అధికారిక బ్రాడ్కాస్టర్.. ఆల్టైమ్ ఎలెవన్ను ప్రకటించాలని కోరింది. ఈ జట్టులో భారత్ నుంచి సచిన్ టెండూల్కర్తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఎంపిక చేసిన యువరాజ్ సింగ్ .. ధోనీ పేరును విస్మరించాడు. అయితే ఉద్దేశపూర్వకంగానే ధోనీని యువరాజ్ సింగ్ తప్పించినట్లు అర్థమవుతోంది. ఈ జట్టులో వికెట్ కీపర్గా ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్క్రిస్టును ఎంచుకున్నాడు.


## గంగూలీ ఆశలు ఆవిరి..

ఢిల్లీ క్యాపిటల్స్కు కోచ్గా బాధ్యతలు అందుకోవాలనుకుంటున్న సౌరవ్ గంగూలీ ఆశలు నెరవేరేలా కనిపించట్లేదు. కోచ్గా గంగూలీని నియమించాలని ఢిల్లీ ఫ్రాంచైజీ భావించట్లేదని తెలుస్తోంది. దూకుడైన నిర్ణయాలతో జట్టును పరుగులు పెట్టించే కోచ్ కోసం ఫ్రాంచైజీ వెతుకుతోందని సమాచారం. అంతేగాక దాదాను పక్కనపెట్టడానికి మరో కారణం ఉందని ఫ్రాంచైజీ వర్గాలు పేర్కొన్నాయి. దిగ్గజ ప్లేయర్ రికీ పాంటింగ్పై ఢిల్లీ క్యాపిటల్స్ వేటు వేసిన విషయం తెలిసిందే. ప్రధాన కోచ్ బాధ్యతల నుంచి తప్పించింది. ఏడేళ్లుగా కోచ్ పదవిలో కొనసాగుతున్న పాంటింగ్ జట్టుకు టైటిల్ అందించలేకపోయాడు. గత మూడు సీజన్లలో ఢిల్లీని ప్లేఆఫ్స్కు కూడా చేర్చలేకపోయాడు. దీంతో పాంటింగ్తో ఉన్న కాంట్రాక్ట్కు ఫ్రాంచైజీ ముగింపు పలికింది. 2018లో పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరుకున్నాడు. ఆదిలో తన మార్క్ను చూపించాడు. 2019 నుంచి వరుసగా మూడు సీజన్లలో జట్టును ప్లేఆఫ్స్కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. 2020లో ఢిల్లీని ఫైనల్కు కూడా చేర్చాడు. కానీ టైటిల్ పోరులో తడబడి ఢిల్లీ ట్రోఫీని కోల్పోయింది. ఆ తర్వాత జట్టు వరుసగా పేలవ ప్రదర్శన చేస్తోంది. అయితే పాంటింగ్ తప్పిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించకముందే ఆ జట్టు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ సౌరవ్ గంగూలీ మీడియాకు తెలిపాడు. అంతేగాక కోచ్ బాధ్యతలను తాను అందుకోవడానికి ఆసక్తిగా ఉన్నానని గంగూలీ పేర్కొన్నాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీతో చెబుతానని, కోచ్గా ఎంపికైన తర్వాత జట్టు ప్రదర్శన ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నాడు. కాగా, గంగూలీని కోచ్గా ఎంపిక చేయడానికి ఫ్రాంచైజీ ఆసక్తితో లేదు. ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ క్రికెటర్గా గంగూలీ ఇప్పటికే ప్రధాన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఫ్రాంచైజీతో ఎన్నో పనులు కొనసాగిస్తున్నాడు. అయితే జట్టును దూకుడుగా సిద్ధం చేసే గౌతమ్ గంభీర్ వంటి కోచ్ కోసం ఫ్రాంచైజీ అన్వేషిస్తోంది. అతను మెంటార్గా సక్సెస్ అయ్యాడు. అంతర్జాతీయ, దేశవాళీ ప్లేయర్లను ట్రాక్ చేస్తూ ఉంటాడు.

# టీమిండియాకు బిగ్ షాక్

## శ్రీలంక పర్యటనకు హార్దిక్ పాండ్యా దూరం!

శ్రీలంక పర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా వ్యక్తిగత కారణాలతో శ్రీలంకతో వన్డే సిరీస్కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి హార్దిక్ పాండ్యా తెలియజేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. బీసీసీఐ కూడా హార్దిక్ పాండ్యాకు అనుమతిచ్చినట్లు తెలుస్తోంది. గాయంతో వన్డే ప్రపంచకప్ 2023 మధ్యలోనే జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. అప్పటి నుంచి మళ్లీ వన్డే ఫార్మాట్ ఆడలేదు. వన్డే సిరీస్కు దూరమైన శ్రీలంకతో టీ20 సిరీస్కు హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉం టాడని ఓ జాతీయ ఛా నె ల్ పేర్కొం ది. మరోవైపు ఈ పర్య టనకు విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మ కూడా దూరంగా ఉండే అవకాశం ఉంది. దాంతో భారత జట్టును కేఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే టీమిం డియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అతను ఈ పర్యటనకు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో ఉండాలని కోరు తున్నట్లు వార్తలు వస్తు న్నాయి. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రాలను ఈ పర్యటనకు ఎంపిక చేయాలని బీసీసీఐని కోరినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎక్కువగా సమయం లేక పోవడం.. సన్నాహకానికి కావాల్సిన వన్డే సిరీస్లు కూడా షెడ్యూల్ చేయక పోవడంతో ఈ పర్యటన నుంచే ప్రిపరేషన్స్ మొద



లుపెట్టాలని గంభీర్ భావిస్తు న్నట్లు తెలుస్తోంది. గంభీర్ మంగళవారం భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్తో సమావేశమవుతాడని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. ఈ పర్యటనలో భారత్ 3 వన్డేలు, 3 టీ20లు ఆతిథ్య శ్రీలంకతో ఆడనుంది. ఈ రెండు ఫార్మాట్లకు సంబంధించిన జట్లను బీసీసీఐ మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది.



## టెస్ట్‌లోకి రింకూ సింగ్?

చివరి నిమిషంలో టీ20 ప్రపంచకప్ 2024 జట్టులో చోటు కోల్పోయిన టీమిండియా యువ సంచలనం రింకూ సింగ్.. అతి త్వరలోనే సంప్రదాయ క్రికెట్లోకి అడుగుపెట్టనున్నాడు. ఎక్స్ట్రా బౌలర్ ఆప్షన్ కోసం రింకూ సింగ్ను టీ20 ప్రపంచకప్ 2024 నుంచి తప్పించిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ ముందు 20 మ్యాచ్లు ఆడిన రింకూ సింగ్ 15 ఇన్నింగ్స్లో 83.2 సగటుతో 416 పరుగులు చేశాడు. ప్రపంచకప్ జట్టులో చోటు కోల్పోయినా.. రిజర్వ్ ప్లేయర్గా టీమిండియాతోనే కొనసాగాడు. బీసీసీఐ ప్రకటించిన క్యాష్ ప్రైజ్ను కూడా అందుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 సందర్భంగా రింకూ సింగ్ బ్యాటింగ్ను దగ్గరగా చూసిన టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రింకూ సింగ్కు టెస్ట్ ఫార్మాట్ ఆడగలిగే నైపుణ్యం ఉందని చెప్పాడు. అతి త్వరలోనే అతను టెస్ట్ ఫార్మాట్లోకి అరంగేట్రం చేస్తాడని జోస్యం చెప్పాడు. గత రెండు సీజన్లలో అద్భుత బ్యాటింగ్తో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యాటర్ రింకూ సింగ్. ఇప్పటి వరకు అతను రెండు వన్డేలు, 20 టీ20 మ్యాచ్లే ఆడాడు. అయినా అతన్ని రెగ్యులర్ ఆటగాడిగా పిలవలేకపోతున్నాం. పొట్టి క్రికెట్లో అతను అద్భుతమైన ఫినిషర్. అంతేకాకుండా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 54.70 సగటుతో పరుగులు చేశాడు. నెట్స్లో రింకూ సింగ్ బ్యాటింగ్ను చూసినప్పుడు అతనిలో ఓ టెస్ట్ క్రికెటర్ ఉన్నాడనిపించింది. టీ20 క్రికెట్లో అతను అద్భుతమైన ఫినిషర్గా గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ అతని ఫస్ట్ క్లాస్ టెస్ట్ కెరీర్ను పరిశీలిస్తే సగటు 50గా ఉంది. అతను ఎప్పుడూ చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. టెస్ట్ ఫార్మాట్లో రింకూ సింగ్కు అవకాశం ఇస్తే గొప్ప క్రికెటర్ అవుతాడు.'అని విక్రమ్ రాథోడ్ చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయంతో బ్యాటింగ్ కోచ్గా విక్రమ్ రాథోడ్ పదవి కాలం ముగిసింది. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో సపోర్ట్ స్టాఫ్ సైతం టీమిండియాకు వీడ్కోలు పలికారు. కొత్త కోచ్గా గౌతమ్ గంభీర్ను ఎంపిక చేయగా.. సపోర్ట్ స్టాఫ్ వివరాలను ఇంకా ప్రకటించలేదు. గంభీర్కు అనుకూలంగా ఉండే వ్యక్తులను ఎంచుకోవచ్చు. ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే శ్రీలంక పర్యటనతో టీమిండియా సపోర్ట్ స్టాఫ్ ఎవరా? అనేది తెలియనుంది. దేశవాళీ క్రికెట్లో ఉత్తర ప్రదేశ్(యూపీ) తరఫున బరిలోకి దిగే రింకూ సింగ్ 47 మ్యాచ్లో 54.70 సగటుతో 3173 పరుగులు చేశాడు. ఈ ఏడాది భారత్ ఏ తరఫున .. ఇంగ్లండ్ లయన్స్తో ఆడాడు. కానీ ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు.

# వారెవ్వా.. అర్జెంటీనా

- ప్రైజ్‌మనీ • అర్జెంటీనాకు: రూ. 133 కోట్లు
- కొలంబియాకు: రూ.58 కోట్లు
- 16వ సారి కోపా కప్ కైవసం
- మార్టినెజ్ లేటు గోల్
- ఫైనల్లో 1-0తో కొలంబియాపై విజయం



లాటెరో మార్టినెజ్ లేటు గోల్తో.. కోపా అమెరికా కప్లో డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా చరిత్ర సృష్టించింది. రికార్డు స్థాయిలో 16వ సారి టైటిల్ను సొంతం చేసుకొంది. సోమవారం జరిగిన ఫైనల్లో అర్జెంటీనా 1-0తో కొలంబియాను... మయామి గార్డెన్స్ (యూఎస్): లాటెరో మార్టినెజ్ లేటు గోల్తో.. కోపా అమెరికా కప్లో డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా చరిత్ర సృష్టించింది. రికార్డు స్థాయిలో 16వ సారి టైటిల్ను సొంతం చేసుకొంది. సోమవారం జరిగిన ఫైనల్లో అర్జెంటీనా 1-0తో కొలంబియాను ఓడించింది. నిర్ణీత సమయంలో ఇరుజట్లు గోల్ సాధించక పోవడంతో.. మ్యాచ్ ఫలితం అదనపు సమయానికి దారి తీసింది. ఈ క్రమంలో సబ్స్టిట్యూట్గా వచ్చిన మార్టినెజ్.. 112వ నిమిషంలో జియోవని లో సెల్సో అందించిన చక్కని పాస్ను నేరుగా గోల్లోకి కొట్టి అర్జెంటీనాను గెలిపించాడు. దీంతో వరుసగా రెండోసారి మెస్సీ సేన టైటిల్ను ముద్దాడింది. 15 సార్లు కోపా విజేతగా నిలిచిన ఉరుగ్వేను అర్జెంటీనా అధిగమించింది. మ్యాచ్ బ్రేక్ సమయంలో కొలంబియా పాప్ స్టార్ షకీరా తన ఆటపాటలతో అభిమానులను ఉర్రూత లూగించింది. కాగా, అర్జెంటీనా విజయంతో స్వదేశంలో అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. **బోరుమన్న మెస్సీ :** అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ కాలి గాయంతో మధ్యలోనే మ్యాచ్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. 64వ నిమిషంలో వేగంగా పరిగెత్తుకొంటూ వెళ్లిన మెస్సీ కూలబడిపోయాడు. నడవలేకపోవడంతో ప్రాథమిక చికిత్స చేసి బయటకు తీసుకెళ్లారు. అయితే, అతడి కుడి కాలి చీలమండ వాచినట్టు స్పష్టంగా కనిపించింది. కీలక మ్యాచ్లో ఇలా దూరమవడంపై మెస్సీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. బెంచ్పై ఉన్న అతడు కన్నీళ్లు పెట్టుకొంటున్న వీడియో నెట్లో వైరల్గా మారింది. **లియోనెల్ చరిత్ర :** కెరీర్లో అత్యధికంగా 45 టైటిళ్లు సాధించిన ఏకైక ఆటగాడిగా 37 ఏళ్ల లియోనెల్ మెస్సీ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో బ్రెజిల్ దిగ్గజం డానీ ఆల్వ్స్ అత్యధికంగా 44 టైటిళ్ల రికార్డును అధిగమించాడు. 2005లో అండర్-20 వరల్డ్కప్తో లియోనెల్ ప్రస్థానం ఆరంభమైంది. 2022 ఫిఫా వరల్డ్కప్ సహా గత మూడేళ్లలో జట్టుకు 4 టైటిళ్లు అందించాడు. 2021లో మెస్సీ హయాంలో కోపా కప్ నెగ్గిన అర్జెంటీనా.. మళ్లీ టైటిల్నిలబెట్టుకొంది. క్లబ్ కెరీర్లో అత్యధికంగా 39 టైటిళ్లను మెస్సీ సాధించాడు. భారీ సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చిన ఫ్యాన్స్ గందరగోళం సృష్టించడంతో మ్యాచ్ గంటా 22 నిమిషాలు ఆలస్యంగా మొదలైంది. కొలంబియా అభిమానులు ఎక్కువగా స్టేడియంలోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు గేట్లు దూకి స్టేడియంలోకి చొరబడే ప్రయత్నం చేశారు. సెక్యూరిటీ సిబ్బంది అతి కష్టమ్మీద పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో

## ఆహ్లాదంగా 15వ మాన్సూన్

# రెగట్టా 2024

హైదరాబాద్... అండర్-16 ఆప్టిమిస్ట్ క్లాస్లో తమిళనాడుకు చెందిన శ్రేయా కవష్ణ ఒక విజయం మరియు రెండవ విజయంతో ఆధిపత్యం చెలాయిం చింది. తెలంగాణా గోవర్ధన్ పల్లారాకు చెందిన స్థానిక కుర్రాడు ఒక విజయం మరియు రెండవదానితో ఆమెను అనుసరించాడు మరియు వారు ఒక్కొక్కరు 3 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. శ్రేయ మరియు గోవర్ధన్ రెండు లైట్ విండ్ రేస్లలో నెక్ టు నెక్గా ప్రయాణించారు. శ్రేయ ఎట్టకేలకు తేలికపాటి గాలుల జిన్క్స్ను బద్దలు కొట్టింది మరియు తాను అన్ని వాతావరణాలలో మాస్టర్ అని నిరూపించుకుంది. టాప్ సీడ్గా ఉన్న దీక్షిత ఓవరాల్గా మూడో స్థానంతో పాటు 11వ స్థానానికి పడిపోయింది. టిఎస్సి మైసూర్ నుండి ఇప్పుడు తెలంగాణకు చెందిన ఒకప్పటి నావికుడు బొంగూర్ బన్ని



మొత్తం 3. ఐఎల్సిఏ4 అండర్ 18 క్లాస్లో మధ్యప్రదేశ్కు చెందిన సోమ్యా సింగ్ మొత్తం మూడు రేసు లను గెలుచుకుని టాప్ ఫామ్లో ఉంది, ఆ తర్వాత ఒరిస్సాకు చెందిన అలియా సబ్రీన్. ఏది ఏమైనప్పటికీ, వారి మధ్య అంతరం సోమ్యకు తదుపరి 9 రేసుల గురించి కొంచెం ఆం దో ళ న కలిగించింది. ఐఎల్సిఏ 4 బాయ్స్లో ఏస్ ఏకలవ్య బాథమ్ రోజును గెలుపొందారు, ఆ తర్వాతటిఎస్సి మైసూర్కు చెందిన కవష్ణ దివాకర్ ఒక విజయం సాధించారు.



అండర్-18 ఇంటర్నేషనల్ 420 మిక్స్డ్ క్లాస్లో, మధ్యప్రదేశ్కు చెందిన దివ్యాన్షి మిశ్రా మరియు అనిరాజ్ తనుజా కామేశ్వర్ మరియు వైష్ణవి వీరవంశం నేతృత్వంలోని స్థానిక సిబ్బందిని ఓడించి లీడర్బోర్డ్లో అగ్రస్థానంలో నిలిచారు. అండర్ 18 - 29 స్కిఫ్లో ఐఎన్ఎస్ మండోవి ఎన్బిఎస్సి గోవాకు చెందిన మల్లేష్ గాధం మరియు సిబ్బంది కార్తీక్ కొరోళ్ల రెండు సెకన్లు మరియు ఒక విజయంతో పోటీకి తక్కువ స్థలాన్ని ఇచ్చి అగ్రస్థానంలో నిలిచారు. మేము ఈ మాన్సూన్ రెగట్టాలో 6 విమానాలు ప్రయాణించాము, ఇది సాధారణ 3 ఫ్లీట్ల నుండి పెద్ద జంప్, మధ్యప్రదేశ్కు చెందిన శుభమ్ యాదవ్పై శ్రేయ కవష్ణ తన నిరసనను గెలుచుకుంది, తద్వారా అండర్ 16 లో తన అగ్రస్థానాన్ని నిలుపుకుంది. ఇంటర్నేషనల్ రేస్ ఆఫీసర్ శ్రీకాంత్ చతుర్వేది ఆధ్వర్యంలోని సంస్థ పదం నుండి గడియారపు పని. తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు



సుహేమ్ షేక్ అన్నారు.

**1వ రోజు చివరిలో పాయింట్ల సంఖ్య :** అండర్ 16 ఆప్టిమిస్ట్ క్లాస్, శ్రేయ కవష్ణ (ఆర్ఎంవైసి) తమిళనాడు 3, గోవర్ధన్ పల్లార (టిఎస్ఏ) తెలంగాణ 3, బొంగుర్ బన్నీ టిఎస్సి కర్ణాటక 10

**అండర్ 18 - 29 స్కిఫ్ డబుల్స్...** మల్లేష్ గాధం కార్తీక్ కొర్రోళ్ల ఎన్బిఎస్సి గోవా 5, నిఖిల్ మాండవ్కర్ సత్యం ఝా ఎన్బిఎస్సి గోవా 7. అజయ్ యాదవ్ ఆదిరాజ్ యాదవ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 7. అండర్ 18 అంతర్జాతీయ 420 మిక్స్డ్ డబుల్స్,

దివ్యాన్షి మిశ్రా అనిరాజ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 5, వైష్ణవి వీరవంశం శ్రవణ్ కత్రావత్ 8, తనుజా కామేశ్వర్ గణేష్ పీర్కట్ల 8

**అండర్ 18 ఐఎల్సిఏ 4 సింగిల్ హ్యాండర్ బాలికలు**

సోమ్య సింగ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 3. అలియా సబ్రీన్ ఓయా ఒరిస్సా 6, మహి వర్మ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 11, అండర్ 18 ఐఎల్సిఏ 4 సింగిల్ హ్యాండర్ బాలురు. ఏకలవ్య బాతం ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 10, కవష్ణ దివాకర్ టిఎస్సి మైసూర్ 10, అజయ్ గజ్జి ఎన్బిఎస్సీ గోవా 14.

## కోహ్లి అన్న.. థ్యాంక్స్ :నీరజ్ చోప్రా

పారిస్ ఒలింపిక్స్లో బరిలోకి దిగుతున్న భారత క్రీడాకారులకు మద్దతు ఇవ్వాలని అభిమానులకు పిలుపునిచ్చిన స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లికి ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా ధన్యవాదాలు తెలిపాడు. మరో పది రోజుల్లో పారిస్ ఒలింపిక్స్-2024 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. జులై 26 నుంచి మొదలయ్యే ఈ విశ్వక్రీడలు ఆగస్టు 11 వరకు కొనసాగుతాయి. అయితే ఈ అతి పెద్ద క్రీడా ఈవెంట్లో బరిలోకి దిగుతున్న భారత క్రీడాకారుల గురించి విరాట్ కోహ్లి స్పెషల్ వీడియో చేశాడు. పతకాలు సాధించాలని శుభాకాంక్షలు చెబుతూ వీడియో విడుదల చేశాడు. "ఒకప్పుడు భారత్ను ఏనుగులు, పాములు ఆడించేవారిగా ప్రపంచం భావించింది. కానీ ఇప్పుడు అంతా మారింది.




అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, గ్లోబల్ టెక్ హబ్గా భారత్ అవతరించింది. క్రికెట్, బాలీవుడ్, స్టార్టప్ యునికార్న్తో ఆర్థిక రంగంలో దూసుకెళ్తోంది. ఇక భారత్ ఏదైనా సాధించాల్సి ఉందంటే.. అది ఒలింపిక్స్లో మరిన్ని పతకాలే. ఈసారి గతంలో కంటే ఎక్కువ పతకాలు భారత అథ్లెట్లు సాధించాలి. మన సోదర సోదరీమణులు పారిస్కు బయల్దేరారు. మెడల్స్ కోసం ఆకలితో పయనమయ్యారు. సగర్వంగా ప్రపంచవేదికపై మువన్నెల జెండాను ఎగరవేయాలని సంకల్పంతో పతకాలు అందుకోవడానికి సిద్ధమైన వాళ్ల ముఖాలను గుర్తుంచుకుందాం.

జైహింద్, గుడ్ లక్ ఇండియా" అని విరాట్ కోహ్లి వీడియోలో పేర్కొన్నాడు. దీనికి జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా రిప్లై ఇచ్చాడు. ఒలింపిక్ అథ్లెట్లకు మద్దతు ఇవ్వాలని తన అభిమానులకు పిలుపునివ్వడంపై బదులిచ్చాడు. విరాట్ కోహ్లికి ధన్యవాదాలు తెలిపాడు. కోహ్లికి థ్యాంక్స్ చెబుతూ ప్రపంచ వేదికగా త్రివర్ణ పతకాన్ని ఎగురవేస్తామని సింబాలిక్గా పోస్ట్ చేశాడు. టోక్యో ఒలింపిక్స్లో స్వర్ణాన్ని గెలిచి చరిత్ర సృష్టించిన చోప్రా ఈసారి కూడా పసిడిపై గురిపెట్టాడు. అథ్లెటిక్స్లో బంగారు పతకం సాధించిన తొలి భారత ప్లేయర్గా నీరజ్ చోప్రా నిలిచిన విషయం తెలిసిందే.

## సచిన్ కాదు.. కార్ల్ హూపర్ గొప్ప బ్యాటర్

వెస్టిండీస్ మాజీ ఆల్రౌండర్ కార్ల్ హూపర్పై ఆ దేశ మాజీ క్రికెటర్, దిగ్గజ బ్యాటర్ బ్రియాన్ లారా ప్రశంసల జల్లు కురిపించాడు. తాను చూసిన అత్యుత్తమ బ్యాటర్లలో కార్ల్ హూపర్ ఒకరని కొనియాడాడు.సచిన్ టెండూల్కర్తో పాటు తన కంటే కూడా కార్ల్ హూపర్ గొప్ప బ్యాటర్ అని లారా అభిప్రాయపడ్డాడు. అసాధారణ రికార్డులు నెలకొల్పడంతో తనతో పాటు సచిన్ టెండూల్కర్ను గొప్ప బ్యాటర్గా అందరూ భావిస్తుంటారని, కానీ తమ కంటే కార్ల్ హూపర్ గొప్ప ఆటగాడని చెప్పుకొచ్చాడు. సహజసిద్ధమైన నైపుణ్యం పరంగా కార్ల్ హూపర్ కాలి గోటికి కూడా తాము పనికిరామన్నాడు. 'నేను చూసిన అత్యుత్తమ ఆటగాళ్లలో కార్ల్ హూపర్ ఒకరు. సచిన్ టెండూల్కర్తో పాటు నేను కూడా కార్ల్కు ఉన్న నైపుణ్యానికి దరిదాపుల్లో లేము. కెరీర్ ఆరంభం నుంచి కెప్టెన్ అయ్యేవరకు అతని గణంకాలు చాలా భిన్నంగా ఉన్నాయి. కెప్టెన్గా దాదాపు 50 సగటుతో విజయాలు సాధించాడు. కానీ అతను తన సామర్థ్యాలను ఆటగాడిగా కాకుండా కెప్టెన్గా మాత్రమే ఉపయోగించుకోవడం బాధాకరమైన విషయం'అని లారా చెప్పుకొచ్చాడు. దిగ్గజ బ్యాటర్ వీవీ రిచర్డ్స్ కూడా హూపర్పై ప్రత్యేక అభిమానం చూపించేవాడని లారా గుర్తు చేసుకున్నాడు. వివ్ రిచర్డ్స్ ఎప్పుడూ ఒక వ్యక్తి ఎదుగుదలను చూసి అసూయపడలేదని, అతని గొప్పదనం ఎప్పటికీ తగ్గదన్నాడు. ఇతరులు తనకంటే బాగా ఆడకూడదని ఎప్పుడూ కోరుకోలేదని చెప్పుకొచ్చాడు. వివ్ రిచర్డ్స్ తన కంటే కార్ల్ హూపర్ను ఎక్కువగా



ఇష్టపడేవాడని తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్లో సచిన్ టెండూల్కర్ కనీవినీ ఎరుగని రికార్డులు నమోదు చేశాడు.టెస్టుల్లో 15,921, వన్డేల్లో 18,426 పరుగులతో ఆల్ టైమ్ టాప్ స్కోరర్గా కొనసాగుతున్నాడు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
బుధవారం
17 జూలై 2024
10
సూర్య సినిమా

## డార్లింగ్ కాన్సెప్ట్ అదిరిపోయింది పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది: నాని

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. నెక్స్ట్ మంత్ సరిపోదా శనివారం ప్రమోషన్స్ స్టార్ట్ అవుతాయి. దర్శి వలన కొంచెం ముందుగానే స్టార్ట్ అయినయ్. ఈ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా వుంది. డార్లింగ్ టీజర్ ట్రైలర్ చాలా ఎంటర్



టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ ఎమోషన్ లవ్ యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్‌తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. నిరంజన్ గారు, చైతన్య గారి హనుమాన్ అంత సక్సెస్ డార్లింగ్ కావాలని కోరుకుంటున్నాను. వివేక్ మ్యూజిక్ అంటే నాకు చాలా ఇష్టం. తనకి ఓ కల్ట్ ఫాలోయింగ్ వుంది, డార్లింగ్ తో మరో బ్లాక్ బస్టర్ అందుకుంటాడు. డైరెక్టర్ అశ్విన్ గారి ఆల్ ది వెరీ బెస్ట్, ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. నభా 'డార్లింగ్' తో న్యూ చాప్టర్ స్టార్ట్ చేస్తున్నారు. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు.

## రోటి కపడా రొమాన్స్ టీమ్‌ను చూస్తుంటే ఈ నగరానికి ఏమైంది గుర్తొస్తుంది




'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని గలీజ్ సాంగ్ ఆవిష్కరణ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌కు మంచి టేస్ట్ వుంది. లవ్‌స్టోరీస్ మీద మంచి జడ్డిమెంట్ వుంది. ప్రతి సినిమాను ఎంతో పాషన్‌తో నిర్మిస్తాడు. ఈ సినిమా టీమ్‌ను, హీరోలను చూస్తుంటే నాకు ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి. హీరోలు, హీరోయిన్స్ చక్కగా వున్నారు. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి పేరు తీసుకరావాలి. ఈ సినిమాను థియేటర్‌లో అందరూ చూడాలి. నిర్మాతలకు మంచి వసూళ్లు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, మేఘలేఖ, తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్స్ తో 'మాక్స్' టీజర్



కన్నడ స్టార్ హీరో, అభినయ చక్రవర్తి బాద్‌షా కిచ్చా సుదీప్ నటించిన 'మాక్స్' టీజర్‌ను జూలై 16నాడు విడుదల చేశారు. యాక్షన్ జానర్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఈ మాక్స్ టీజర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మాక్స్ పాన్-ఇండియన్ సినిమాగా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మాక్స్ మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కిచ్చా సుదీప్ చాలా కాలం తరువాత మళ్లీ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. టీజర్‌లో అతని డెమి-గాడ్ లుక్ అభిమానులకు ఐ ఫీస్ట్‌లా ఉంది. మాస్, యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకునేలా సినిమాను తీయబోతోన్నారని టీజర్ చూస్తేనే తెలుస్తోంది. విజయ్ కార్తికేయ దర్శకత్వంలో రాబోతోన్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, సంయుక్త హెూర్నాడ్, ప్రమోద్ శెట్టి తదతరులు నటించారు. అజనీష్ లోక్‌నాథ్ చిత్రానికి సంగీతం అందించారు. వి క్రియేషన్స్ బ్యానర్‌పై కలైపులి ఎస్ థాను, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్‌పై కిచ్చా సుదీప్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

## 'సర్దార్ 2' పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో సూర్య



హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ క్యారెక్టర్ లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కార్తీ, ఎస్ జె సూర్యలని స్క్రీన్‌పై చూడటానికి ఫ్యాన్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కనుంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సర్దార్2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. %ూూా% పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## బచ్చలమల్లి ఫోక్ మెలోడీ

యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చలమల్లి' మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా సెప్టెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫస్ట్‌లుక్, అల్లరి నరేష్ బర్త్ డే



స్పెషల్ గ్లింప్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచాయి. మేకర్స్ ఇప్పుడు మ్యూజిక్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో రిలీజ్ అయ్యింది. సీతారామం ఫేమ్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్ ఫోక్, ఫంక్ బ్లెండ్ చేస్తూ పాటను స్కోర్ చేసారు. ఈ మెలోడీని సింధూరి విశాల్‌తో కలిసి హను-మాన్ కంపోజర్ గౌరా హరి మెస్మరైజింగ్ పాడారు. అల్లరి నరేష్, అమృత అయ్యర్‌ల అద్భుతమైన బాండింగ్‌ని లిరిసిస్ట్ శ్రీమణి చాలా ఆకర్షణీయంగా అందించారు. లీడ్ పెయిర్ ఒకరినొకరు ఎంతగా ప్రేమిస్తున్నారో ఈ పదాలు వివరిస్తాయి. నరేష్ తన భార్యకు ఏదో ఒక స్పెషల్ ప్రెజెంట్ చేయలాని కోరుకుంటుండగా, ఆమె తన జీవితాంతం అతనితో గడపాలని కోరుకుంటుంది. విజువల్స్ కంపోజిషన్ బ్యూటీఫుల్‌గా ఉన్నాయి. అల్లరినరేష్, అమృత అయ్యర్ అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఇది ఖచ్చితంగా మీ ప్లేలిస్టు లో న్యూ ఫేవరేట్. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు.

## 'డబుల్ ఇస్మార్ట్' సెకెండ్ సింగిల్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ సెన్సేషనల్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అదేవిధంగా, ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకెండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ, మరో మాస్-ఆపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు, సినిమా సెకెండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యులర్ గా వున్నాయి, హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీ పార్టీ నంబర్‌కి వైబ్ ని యాడ్ చేస్తోంది, మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్‌తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. ఇన్స్ట్రుమెంట్స్ హై ఎనర్జీని ఇస్తున్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్స్ట్ లెవల్ లో వుంది. అతని డ్యాన్స్ కన్నుల పండువగా వుంది. హుక్ స్టెప్ ఇన్స్టంట్ గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్‌ని యాడ్ చేశారు, లైవ్లీ సెట్స్‌లో షూట్ చేశారు. దేశీ పార్టీస్ ట్రెండ్‌లో ఈ పాట ప్రతి ఒక్కరికీ ప్రైమ్ చాయిస్ అవుతుంది.



## చక్కనైన చీరకట్టుతో నివేదా



తెలుగు సినిమాలలో గృహిణి పాత్రలలో ఒకప్పటి స్టార్ హీరోయిన్స్ అందరూ నటించి మెప్పించారు. ముఖ్యంగా మధ్య తరగతి గృహిణి పాత్రలు అంటే రమ్యకృష్ణ, సౌందర్య లాంటి హీరోయిన్స్ వెంటనే గుర్తుకొస్తారు. ఆ పాత్రలకి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఈ స్టార్ హీరోయిన్స్ వన్నె తెచ్చారు. ఒకప్పుడు మన తెలుగు సినిమా కథలు కూడా మధ్యతరగతి కుటుంబాల నేపథ్యంలో ఉండేవి. వాటికి తగ్గట్లుగానే ఆ పాత్రలకి ప్రాణం పోసే హీరోయిన్స్ ని దర్శకులు ఎంపిక చేసుకునేవారు. వీరి తర్వాత లయ గృహిణి పాత్రలలో నటించి మెప్పించి. ఆమె తర్వాత మధ్యతరగతి కుటుంబాల నేపథ్యంలో మన దర్శకులు సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. అందుకు తగ్గట్లుగానే హీరోయిన్స్ ఎవరు కూడా అలాంటి పాత్రలలో కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి నిర్మాతగా సురేష్ ప్రొడక్షన్స్ లో 35 అనే మూవీని నిర్మించారు. ఈ చిత్రంలో మలయాళీ ముద్దుగుమ్మ నివేదా థామస్ అచ్చమైన తెలుగింటి మధ్యతరగతి గృహిణి క్యారెక్టర్ లో నటించింది. ఇప్పటికే ఈ మూవీ టీజర్ ప్రేక్షకుల ముందుకొచ్చి అందరికి కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో నివేదా థామస్ ఇద్దరు పిల్లల తల్లిగా నటించింది. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు పడే ఇబ్బందులు, కుటుంబ బంధాలు, బాధ్యతలని ఈ సినిమాలో చక్కగా చూపించినట్లు కనిపిస్తోంది.

## సైమా2024 నామినేషన్స్ అనౌన్స్ మెంట్

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ సైమా తన 12వ ఎడిషన్‌తో సౌత్ ఇండియన్ సినిమాలోని బెస్ట్‌ని సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధమౌతోంది. సైమా లెండర్ ఇయర్ లో విడుదలైన చిత్రాల నుంచి నామినేషన్లను అనౌన్స్ చేసింది. సైమా 2024 ఈవెంట్ 2024 సెప్టెంబర్ 14 ,15 తేదీల్లో దుబాయ్‌లో జరగనుంది. సైమా చైర్‌పర్సన్ బృందా ప్రసాద్ అడుసుమిల్లి 2023లో విడుదలైన చిత్రాలకు సైమా నామినేషన్‌లను అనౌన్స్ చేశారు. నామినేషన్ల గురించి బృందా




ప్రసాద్ మాట్లాడుతూ "గత రెండు సంవత్సరాలుగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ లాంగ్వేజ్ బారియర్ ని అధిగమించి జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించారు. సైమా2024 స్ట్రాంగ్ కంటెడర్స్ లిస్టు ని కలిగి ఉంటుంది' దసరా (తెలుగు), జైలర్ (తమిళం), కాటేరా (కన్నడ), 2018 (మలయాళం) మోస్ట్ పాపులరిటీ కేటగిరీలలో సైమా నామినేషన్‌లలో ముందున్నాయి. తెలుగులో నాని, కీర్తి సురేశ్ జంటగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'దసరా' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, నాని, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'హాయ్ నాన్న' 10 నామినేషన్లతో క్లోజ్‌గా ఉంది. తమిళంలో రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జైలర్' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, ఉదయనిధి స్టాలిన్, కీర్తి సురేష్ జంటగా నటించిన 'మామన్నన్' 9 నామినేషన్‌లతో దగ్గరగా వుంది.

## స్ట్రీమింగ్‌కి రెడీ అవుతున్న 'మనోరథంగల్'

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, మలయాళ చిత్రసీమలో కొత్త శకానికి నాంది పలికే సరికొత్త వెబ్ సిరీస్ 'మనోరథంగల్'ను ప్రారంభించారు. ఎమ్.టి. అని ముద్దుగా పిలుచుకునే సాహితీ దిగ్గజం మాదత్ తెక్కెపాట్టు వాసుదేవన్ నాయర్ 90వ పుట్టిన రోజుని పురస్కరించుకుని రూపొందించిన ఈ అద్భుతమైన చిత్రం ఆగస్టు 15న ప్రీమియర్‌గా ప్రదర్శించ బడుతుంది. 'మనోరతం గళ్' వాసుదేవన్ నాయర్ రచించిన తొమ్మిది కథల సంకలనమే ఈ వెబ్ సిరీస్. ఈ తొమ్మిది కథలకూ ఓ కనెక్షన్ ఉంటుంది. 9 మంది సూపర్ స్టార్‌లు, 8 మంది లెజెండరీ దర్శకులతో ఈ వెబ్ సిరీస్ జీ5లో రాబోతోంది. తొమ్మిది కథలకు ఎనిమిది మంది టాప్ డైరెక్టర్లు దర్శకత్వం వహించారు. ఇక మమ్ముట్టి, మోహన్ లాల్, ఫహద్ ఫాసిల్, జరీనా, బిజు మీనన్, కైలాష్, ఇంద్రన్స్, నేదుముడి వేణు, ఎంజీ పనికర్, సురభి లక్ష్మి, ఇంద్రజిత్, అపర్ణ బాలమురళి, శాంతికృష్ణ, జాయ్ మాథ్యూ, పార్వతి తిరువోతు, హరీష్ ఉత్తమన్, మధు, ఆసిఫ్ అలీ వంటి వారు ఈ తొమ్మిది కథల్లో నటించారు.



## జూలై 19న పేక మేడలు



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వ్యవహరించి హీరోగా చేసిన సినిమా 'ఎవరికీ చెప్పొద్దు' థియేటర్ మరియు ఓటిటి లో మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే ప్రొడక్షన్ హౌస్ నుంచి రెండవ సినిమాగా పేక మేడలు రాబోతోంది. ఈ సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్ కిషన్. గతంలో 'నా పేరు శివ', 'అంధగారం', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ కి మంచి స్పందన లభించింది. కామెడీ తో పాటు మధ్యతరగతి ఫ్యామిలీ ఎమోషన్స్ ని చాలా బాగా చూపించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ ని బేస్ చేసుకున్న సినిమా ఇది. ఇంతకుముందు వినూత్న రీతిలో క్యూఆర్ స్కాన్ తో, బంతితో హీరో చేసిన ప్రమోషన్స్ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఇక ఇప్పుడు అదే తరహాలో ప్రమోషన్ చేస్తూ పెయిడ్ ప్రీమియర్స్ టికెట్ రేట్ 50 రూపాయలకే పెట్టి వైజాగ్, విజయవాడ మరియు హైదరాబాద్ లో పలు ప్రదేశాల్లో ప్రత్యేక షోలు వేస్తున్నారు. కొత్తగా చేస్తున్న ఈ ప్రమోషన్స్ చూసి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్స్ ముందుకు వచ్చి సినిమాని విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ నెల 19న పేక మెడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ : సినిమా ట్రైలర్ కి చాలా మంచి స్పందన లభిస్తుంది. ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే గారు చాలా సపోర్ట్ చేశారు. సినిమాల్లో నటించిన నటీనటులందరూ బాగా సహకరించారు. ప్రేక్షకులు కూడా మేము ఏ ప్రమోషన్స్ చేస్తున్నా ఆదరిస్తూ సపోర్ట్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.